www.manatelangana.news
Mana Telangana

మన తెలంగాణ

హైదరాబాద్ | సంపుటి 6 | సంచిక: 234 | మంగళవారం | 13 ఫిబ్రవరి, 2018
...అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
పేజీలు: 12 + టాబ్లాయిడ్ | వెల రూ. 5.00



ఆర్మీ X ఆర్ఎస్ఎస్!

దేశం కోసం సిద్ధం కావడానికి సైన్యానికి ఆరేడు నెలలు కావాలా, మా వాళ్లకయితే మూడు రోజులు చాలు : మోహన్ భగవత్

సైన్యాన్ని అగౌరవపర్చడం తగదు : రాహుల్ గాంధీ

భగవత్ ఉద్దేశం అది కాదు : ఆర్ఎస్ఎస్

11లో

శానిటరీ ఇరకాటం!

దేశంలో 43 శాతం మంది మహిళలు ప్యాడ్స్ వాడడం లేదు

36 శాతం మంది కొనడానికి ఇరకాట పడుతున్నారు. తాజా సర్వేలో వెల్లడి


11లో



సిరిఎం చంద్రబాబు

11 మంది ముఖ్యమంత్రులపై క్రిమినల్ కేసులు

- ఎపి సిఎం దేశంలోని ముఖ్యమంత్రుల్లోకెల్లా అత్యంత సంపన్నుడు
- రెండవస్థానంలో అరుణాచల్ ప్రదేశ్ ప్రేమ్ ఖండూ (రూ.129 కోట్లు)
- రూ.27 లక్షలతో ఆఖరి స్థానంలో మాణిక్ సర్కార్ (త్రిపుర)
- స్వీయ ప్రమాణ అఫిడవిట్ల ఆధారంగా ఎడిఆర్ విశ్లేషణ



న్యూఢిల్లీ: దేశంలో దాదాపు 35 శాతం ముఖ్యమంత్రులపై క్రిమినల్ కేసులున్నాయని, వారిలో 81 శాతం మంది కోటీశ్వరులేనని సోమవారం విడుదలైన 'ది అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్' (ఎడిఆర్) నివేదిక పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఉన్న రాష్ట్రాల అసెంబ్లీలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ప్రస్తుత ముఖ్యమంత్రుల స్వీయ ప్రమాణ అఫిడవిట్లను ఎడిఆర్, నేషనల్ తరువాయి 6లో

కంది కొనుగోడు



శని, ఆదివారాల్లో కొనుగోలు కేంద్రాలు మూతబడటంతో సోమవారం నల్లగొండ మార్కెట్ యార్డుకు భారీగా చేరుకున్న కందులు



పాకిస్థాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

రక్షణమంత్రి నిర్మలా సీతారామన్ హెచ్చరిక

శ్రీనగర్: ఉగ్రదాడుల్లో పాక్ ప్రమేయం తరచూ బయటపడుతూనే ఉందని, పాక్ తన తప్పిదాలకు మూల్యం చెల్లించుకోక తప్పదని రక్షణ శాఖమంత్రి నిర్మలా సీతారామన్ హెచ్చరించారు. పాక్ ప్రేరేపిత ఉగ్ర దాడులపై ఎన్ఐఎ దర్యాప్తు జరుపుతుందని, ఆ సాక్ష్యాలను పాక్‌కు అందిస్తామని చెప్పారు. పాక్‌కు సాక్ష్యాలను అందించడం తరువాయి 6లో

నిందలు వేస్తే దాడులు తప్పవు : పాక్ 10

విమాన ఇంజిన్ల తయారీ కేంద్రం

టాటా గ్రూపు, జిఇ ఏవియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శివారు ఆదిభట్లలో ఏర్పాటు

భూమిపూజ చేసిన మంత్రి కెటి రామారావు



మన తెలంగాణ / హైదరాబాద్ : టాటా గ్రూపు, జిఇ ఏవియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదిభట్లలో ఏర్పాటు చేస్తున్న ఏరో ఇంజిన్ల తయారీ కేంద్రానికి మంత్రి కెటిఆర్ సోమవారం నాడు భూమి పూజ చేశారు. టిఎస్ఐఐసి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డితో పాటు, టాటా సన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ ప్రెసిడెంట్ బాన్మాలీ అగర్వాల, జిఇ సౌత్ ఏసియా ప్రెసిడెంట్ అండ్ సిఇఒ విశాల్ వాన్చూ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిఇ ఏవియేషన్, టాటా గ్రూప్ ఆధ్వర్యంలో హెచ్ఐసిసిలో జరిగిన సమావేశానికి మంత్రులు కెటిఆర్, మహేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతికతలు, తయారీ విధానాలను ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రం అందిస్తున్నందుకు జిఇ, టాటా సంస్థలను కెటిఆర్ అభినందించారు. ఏరో ఇంజిన్ల తయారీలో టాటా అగ్రస్థానంలో ఉందని, టాటాకు జిఇ కూడా తోడవడంతో సామర్థ్యం మరింత పెరిగిందన్నారు. ఏరో ఇంజిన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు తెలంగాణ వేదిక కావడం గర్వకారణంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో విమాన విడి భాగాల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని చెప్పారు. ఇంత పెద్ద పరిశ్రమను హైదరాబాద్‌లో నెలకొల్పుతున్నందుకు టాటా, జిఇ కంపెనీలకు తరువాయి 6లో

సమగ్ర నేర సర్వే వద్దు



- హైకోర్టు ఆదేశం
- ఉత్తర్వుల అమలు నిలిపివేశామని తెలియజేసిన రాష్ట్రం

మన తెలంగాణ/ హైదరాబాద్ : సకల నేరస్థుల సమగ్ర సర్వేపై హైకోర్టులో రాష్ట్ర పోలీసులకు ఎదురు దెబ్బ తగిలింది. ఈ సర్వేను సవాలు చేస్తూ ఇటీవల దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ఇరువురి తరఫున వాదనలు విని నేరస్థుల సమగ్ర సర్వేపై అడ్వకేట్ జనరల్ ప్రకాష్‌రెడ్డిని వివరణ కోరింది. ఇకనుంచి ఈ సర్వే చేయబోమని హైకోర్టుకు ఆయన మెమో ద్వారా స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు సర్వే ద్వారా సేకరించిన వివరాలపై ఎలాంటి నిర్ణయం తీసుకున్నారో చెప్పాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. సేకరించిన డేటాపై ఇంకా ఎలాంటి తరువాయి 6లో

దద్దరిల్లిన ఎఒబి!

సీలేరు ప్రాంతంలో ఉభయ రాష్ట్రాల పోలీసులు, మావోయిస్టుల మధ్య హోరాహోరీ కాల్పులు

ప్లీనరీ సమాచారం తెలిసి కూంబింగ్

ఎదురెదురు కావడంతో తుపాకుల మోత

తప్పించుకున్న ఆర్‌కె?

54 కిట్ బ్యాగులు, ల్యాండ్‌మైన్స్, తుపాకులు స్వాధీనం



మన తెలంగాణ/ హైదరాబాద్: ఆంధ్ర–ఒడిశా సరిహద్దులో మరోసారి తుపాకుల మోత మోగింది. జోడుంబా, సీలేరు ప్రాంతంలో రెండు రాష్ట్రాల పోలీసులు, మావోయిస్టులు పరస్పరం బుల్లెట్ల వర్షం కురిపించుకున్నారు. మావోయిస్టులు పెద్ద ఎత్తున సమావేశమయ్యారనే సమాచారం అందుకున్న ఇరు రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా విస్తృత కూంబింగ్ ప్రారంభించారు. జోడుంబా, సీలేరు కటాఫ్ ప్రాంతంలో ఎదురుపడ్డ రెండు వర్గాలు పరస్పర ఎదురు కాల్పులకు దిగాయి. కొన్ని గంటల పాటు జరిగిన ఈ ఎదురు కాల్పుల్లో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. అయితే అక్కడి నుంచి మావోయిస్టులు తృటిలో తప్పించుకున్నట్లు సమాచారం. సుమారు 70 మందికిపైగా మావోయిస్టులు ఈ కాల్పుల్లో పాల్గొన్నట్లు తెలిసింది. తప్పించుకున్న వారిలో మావోయిస్టు పార్టీ కీలకనేత ఆర్‌కె కూడా ఉన్నట్లు పోలీసుల అనుమానిస్తున్నారు. ఘటనా స్థలం నుంచి 54 మావోయిస్టుల కిట్ బ్యాగులను స్వాధీన పరుచుకున్నట్లు పోలీసులు వర్గాలు తెలిపాయి. ల్యాండ్‌మైన్స్, తుపాకులు, ఇతర సామాగ్రి కూడా లభ్యమయ్యాయన్నారు. తప్పించుకున్న మావోయిస్టుల కోసం ముమ్మరంగా గాలింపులు జరుపుతున్నామని, అదనపు బలగాలను తరువాయి 6లో

కుంచెపోటు



నేడు మహాశివరాత్రి



ముస్తాబయిన సిరిసిల్ల జిల్లా వేములవాడలోని రాజరాజేశ్వర దేవాలయం

భూగర్భజల అదృశ్యం

నిరంతర విద్యుత్ వల్ల భూగర్భంలో నీటిమట్టం వేగంగా పడిపోతున్నదని ఇఆర్‌సి ఎదుట రైతుసంఘాల అభిప్రాయం

మన తెలంగాణ/ హైదరాబాద్: వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇవ్వడం వల్ల భూగర్భ జలాలు వేగంగా పడిపోతాయని విద్యుత్ నియంత్రణ కమిషన్ (టిఎస్ ఇఆర్‌సి) ముందు రైతు సంఘాలు వాపోయాయి. ఇఆర్‌సి సోమవారం ఫ్యాప్సీభవన్‌లో నిర్వహించిన బహిరంగ విచారణకు కిసాన్ ఖేత్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఎం. కోదండరెడ్డి హాజరై మాట్లాడుతూ సాగునీటి వసతి లేనందువల్ల బోర్లపై ఆధారపడి సేద్యం చేస్తున్నందున 24 గంటల విద్యుత్ తరువాయి 6లో

వడగళ్లు



నిజామాబాద్ జిల్లా నందిపేట మండలంలోని పలు గ్రామాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ రాళ్ల వర్షం కురిసింది

బంధువుల కోసం అసైన్డ్ భూముల ఆర్డినెన్స్



మన తెలంగాణ/ హైదరాబాద్: సిఎం తన సమీప బంధువులు తీసుకున్న అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ కోసమే చట్ట సవరణకు సంబంధించి ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఎ. రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ మీడియా హాల్‌లో సోమవారం ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో బడ్జెట్ సమావేశాలు జరగనున్నా పట్టించుకోకుండా ఉభయ సభలను ప్రొరోగ్ చేసి హడావుడిగా ఆర్డినెన్స్ తీసుకువస్తుండడం వెనుక మతలబు ఉన్నదన్నారు. సిఎం కెసిఆర్ తన సమీప బంధువు జూపల్లి రామేశ్వర్ రావు, ఆయన బంధువులు శంషాబాద్, మహేశ్వరం మండలాల్లోని ముచ్చింతల, నాగారం, నాగిరెడ్డిపల్లి తదితర పది గ్రామాలలో 4 వేల నుంచి 5 వేల ఎకరాల భూ ములను సేకరించారని తెలిపారు.ఈ భూములలో 1500 నుంచి 2 వేల ఎకరాల దాకా అసైన్డ్ భూములు ఉన్నాయని ఆరోపించారు. సమగ్ర భూ సర్వేలో తేలిన అసైన్డ్ భూముల వివరాలు, వాటి ఆక్రమణదారుల సమగ్ర వివరాలను ప్రభుత్వ వెబ్ సైట్లో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మహేశ్వరం,శంషాబాద్ మండలాల్లో మై హోం ఆధీనంలో ఉన్న పది గ్రామాల భూముల వివరాలను తాను బయటపెడతానని, వాటిపై ప్రత్యేక విచారణాధికారిని నియమిస్తే ఈ విషయాన్ని నిరూపించడానికి తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు.

గడువులోగా నిధులు ఖర్చు

ఎస్‌సి అభివృద్ధి నిధుల ఖర్చుకు ప్రణాళికలు

నిధులు మురిగిపోకుండా పనులు వేగవంతం

అధికారులకు మంత్రి జగదీష్ రెడ్డి ఆదేశం



మన తెలంగాణ / హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఎస్‌సి ప్రత్యేక అభివృద్ధి నిదులు పూర్తి స్థాయిలో ఖర్చు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఎస్‌సి అభివృద్ధి శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. మొత్తం 197 సంక్షేమ పథకాలతో పాటు 219 ఉప సంక్షేమ పథకాలతో దళితుల అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలు ఇప్పుడిప్పుడే సత్ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. ఎస్‌సి ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టం అమలు తీరుపై సంబంధిత అధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎస్‌సిల అభివృద్ధికి ప్రభుత్వం తెచ్చిన చట్టం ఇపుడు దేశానికే రోల్ మోడల్‌గా మారిందన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్‌లో దళితుల అభివృద్ధికి 16.32 శాతం (రూ.14,375 కోట్లు) కేటాయించిందని అందులో ఇప్పటివరకు రూ.6.689 కోట్లు ఖర్చు పెట్టినట్లు వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోనే ఎస్‌సి స్టడీ సర్కిల్ ఉండేదని, ఇపుడు ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఏర్పాటయ్యాయన్నారు. వీటిలో చదువుకున్న 100 మందికి పైగా విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. నిర్ణీత గడువులోగానే నిధుల్ని పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని అధికారులను ఆదేశించారు. కులాలవారీగా సమాజం విడిపోయిందని, ఇలాంటి తరుణంలో మంచి సమాజాన్ని నిర్మించాలన్న సంకల్పంతో కెసిఆర్ కళ్యాణలక్ష్మి , కెసిఆర్ కిట్, పెన్షన్లు తదితరాలను అందిస్తున్నారన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు కెజి టు పిజి విద్యలో భాగంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారని, రాష్ట్ర వ్యాప్తంగా 104 ఎస్‌సి గురుకులాలు, 30 మహిళా గురుకుల కళాశాలలను ఏర్పాటు చేశారని, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలను పెంచారని గుర్తుచేశారు. 50% నిధులు కూడా ఖర్చు కాలేదన్న ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఇప్పటివరకు అన్ని శాఖల ఖర్చులతో సమానంగా ఎస్సి అభివృద్ధి నిదులు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఆర్థిక సంవత్సరం చివరి రెండునెలల్లో ప్రభుత్వానికి రెవెన్యూ వసూళ్లు ఎక్కువగా ఉంటాయని అదేతీరులో నిధుల విడుదల కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణా రావు, ఎస్‌సి అభివృద్ధి శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రసాద్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు కిషన్, గురుకుల పాఠశాలల కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, వ్యవసాయ శాఖ కమిషనర్ జగన్ మోహన్, ఎస్‌సి అభివృద్ధి శాఖ డైరెక్టర్ కరుణాకర్, జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్, ఇతర అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుర్కొలేకే దిగజారుడు ఆరోపణలు

హత్యా రాజకీయాలు చేస్తోంది కాంగ్రెస్ నేతలేనని, నల్లగొండ జిల్లాలో బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్య విషయంలో ప్రస్తుతం విచారణ జరుగుతోందని మంత్రి జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ హత్యపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు సహేతుకం కావని, తమ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేకనే ఆ పార్టీ నేతలు దిగజారుడు వ్యాఖ్యానాలు చేస్తున్నారన్నారు. ఈ హత్య ఘటనపై కాంగ్రెస్ నేతలు వాడిన భాష వారి సంస్కారాన్ని తెలియజేస్తోందన్నారు.

బురద జల్లే రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్‌ను 2019 ఎన్నికల్లో ప్రజలే ఎన్‌కౌంటర్ చేస్తారని మంత్రి హెచ్చరించారు. ఎస్‌సి అభివృద్ధి కార్యక్రమాలపై మీడియా సమావేశం నిర్వహించిన సందర్భంగా బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్య అంశాన్ని పాత్రికేయులు ప్రస్తావించగా మంత్రి పై విధంగా బదులిచ్చారు. నల్లగొండ జిల్లాలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవదని, చిత్తుగా ఓడించి మోరీలో వేస్తారన్నారు. ఈ హత్యపై కాల్ రికార్డ్స్ బయట పెట్టింది ఎవరో ప్రజలకు తెలుసని, రాజకీయ హత్యలు ఇప్పుడే కొత్తగా జరుగుతున్నట్లు కొందరు మాట్లాడుతున్నారని, జిల్లా చరిత్రను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నరేళ్లలోనే రాజకీయ హత్యలు జరిగినట్లు కాంగ్రెస్ నేతలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. శ్రీనివాస్ హత్య జరిగిన తర్వాత భార్య మొదట ఇచ్చిన ఫిర్యాదును పోలీసులు పరిశీలిస్తున్నారన్నారు.

శాఖలను పట్టించుకోని కెటిఆర్

మన తెలంగాణ/ హైదరాబాద్: విదేశాలతో పేరుతో మంత్రి కెటిఆర్ తన శాఖలను పట్టించుకోకుండా గాలి మోటర్లలో తిరుగుతూ గాలిలో తేలిపోతున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మ ణ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెట్టడంలో విఫలమైందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సోమవారం తెలంగాణ ధూమ్‌ధామ్‌కు సంబంధిం చిన వాల్‌పోస్టర్‌ను లక్ష్మ ణ్ ఆవిష్కరించారు. ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో తెలంగాణ ధూమ్‌ధామ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

ఓటర్ల జాబితా గడువును పొడిగించండి

● **పిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్**



మన తెలంగాణ / హైదరాబాద్: ఓటర్ల సవరణ కోసం ఎన్నికల సంఘం ప్రకటించిన 14వ తేదీ గడువు సరిపోదని, దానిని మరో మూడు వారాల పాటు గడువు పొడిగించాలని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో టిపిసిసి ఎన్నికల కమిటీ సమావేశం చైర్మన్ మర్రి శశిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉత్తమ్‌తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ కుంటియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి శశిధర్ రెడ్డిమాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 5 నుంచి 10వ తేదీ వరకు తమ కమిటీ గ్రామీణ జిల్లాలలో పర్యటించామని, అశాస్త్రీయంగా అనేక మంది ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించారని ఆయన వివరించారు. ఈ నెల 4వ తేదీన, 11వ తేదీన స్పెషల్‌క్యాంపెయిన్ కోసం గ్రామాలలో సవరణ క్యాంపులు పెడతామని ఎన్నికల సంఘం ప్రకటించిందని , చాలా చోట్ల క్యాంపులలో బూత్ లెవల్ అధికారులు రాలేదన్నారు. అలాగే నియోజకవర్గ స్థాయిలో ఉండే ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి కూడా అందుబాటులో లేరని, ఇక ప్రజలు ఓటర్ల నమోదులోను, తొలగింపులలోను ఎవరికి ఫిర్యాదు చేస్తారని, వారికి ఫోన్‌లో చేసినా కూడా ఎవరు స్పందించడం లేదని ఆయన వివరించారు.ఈ సమావేశంలో సభ్యులు టిపిసిసి అధికార ప్రతినిధులు జి.నిరంజన్, కమలాకర్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ రెడ్డి,టి.రాజేశ్వర్, టి.నరేందర్, పి.రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆ జాబితా కాంగ్రెస్‌ది కాదు : కాంగ్రెస్ పార్టీ శాసనసభ నియోజకవర్గాల అభ్యర్థులని సోషల్‌మీడియాలో వస్తున్న పేర్లతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని టిపిసిసి అధ్యక్షులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆ జాబితాను నమ్మొద్దని, దానికి అధికారికత లేదని ఒక ప్రకటనలో తెలిపారు.అధిష్టానం ఎలాంటి జాబితాను విడుదల చేయలేదని, కార్యకర్తలు గందరగోళానికి గురికావొద్దన్నారు.

ఉపాధి బకాయిలకు నిధులు లేవా? : లక్షన్నర కోట్ల రూపాయల బడ్జెట్ ఉన్న ధనిక రాష్ట్రంలో ఉపాధి హామీ కూలీలకు బకాయిలు చెల్లించడానికి నాలుగు నెలలుగా నిధులు లేవా అని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. నారాయణ గూడ లోని ఐఎన్‌టియుసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నాడు ఉపాధి హామీ చట్టంపైన ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ ఆర్.సి కుంటియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లడుతూ నాలుగు నెలలుగా ఉపాధి కూలీలు చేసిన పనులకు నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు.కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయలు విడుదల చేసి వారి నుంచి కమీషన్లు తీసుకుంటున్నారని పేద వారికి కడుపునింపే ఉపాధి హామీ పనులను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమావేశంలో సంజీవరెడ్డి, జనక్ ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

వాతావరణంలో మార్పుల సమతుల్యం ఆవశ్యకం

మన తెలంగాణ/హైదరాబాద్ : వాతావరణంలో నిత్యం చోటుచేసుకున్న మార్పులను సమతుల్యం చేయాల్సిన తక్షణ అవసరం ముందుకొచ్చిందని పలువురు శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో చోటుచేసుకున్న వాతావరణ మార్పులకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధంగా ముం దుకు సాగాలని సూచించారు. ఇందుకు ప్రత్యేక చొరవ అవసరమనివ్యాఖ్యానించారు. 'వాతావరణంలో మార్పులు – పరిశోధన' అనే అంశంపై వాతావరణ పరిశోధన, పరిరక్షణ, శిక్షణ సంస్థ (ఈపీటిఆర్ఐ) సంస్థతో పాటు పూణే, అమెరికా దేశానికి చెందిన పలు వాతావరణ సంస్థలు, నాబార్డు సంయుక్త సహకారంతో రెండు రోజుల సదస్సు నగరంలో సోమవారం ప్రారంభమైంది. రాష్ట్ర పర్యావరణ. అటవీశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ రజత్‌కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వాతావరణంలో మార్పులను సమతుల్యం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటోందని, హరితహారంతో పాటు మిషన్ కాకతీయ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని వివరించారు. రాష్ట్రంలో అడవుల శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని తెలిపారు. ఈపిటిఆర్ఐ డైరెక్టర్ కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణంలో జరుగుతున్న మార్పుల్ని వివరిస్తూ, ప్రతీ రాష్ట్రం దీన్ని అన్వయించుకుని తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

అర్హతల సడలింపు

మన తెలంగాణ / హైదరాబాద్ : వైద్య ఆరోగ్య శాఖలో ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2 పోస్టుల భర్తీ కోసం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే ఓటీ పరీక్షల అర్హత కు గతంలో విడుదల నోటిఫి కేషన్ లో స్వల్ప సవరణలు చేసింది. ఒకేషనల్ కోర్సులతో పాటు పన్నెండు కోర్సుల్లో ఉత్తీ ర్ణులైన అభ్యర్థుల ను కూడా ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు అర్హులుగా పరిగణిస్తూ ప్రస్తుతం వెసులుబాటు కల్పించింది.

రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు వల్లే రైతుల్లో నిరాశ

మన తెలంగాణ/హైదరాబాద్: రైతుల్లో నిరాశ నిస్పృహలు నెలకొనడానికి రాష్ట్ర ప్రభుత్వాల పనితీరే కారణమని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి రామ్‌కృపాల్ యాదవ్ అన్నారు. వ్యవసాయంతో పాటు గ్రామీణాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కావాల్సినన్ని నిధులను మంజూరు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కావాల్సిన నిధులను కేటాయిస్తున్నామని, కాని వాటిని సమయానికి ఖర్చు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మ ణ్‌తో కలిసి రామ్‌కృపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బిజెపి పాత్ర కూడా ఉన్నదని, అందుకే ఇక్కడి ప్రజానీకం, ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అడుగుతున్న వాటి కంటే అధికంగానే కేంద్రం నిధులను కేటాయిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉంటుందన్నారు. గ్రామీణాభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. గ్రామీణ అవాస్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 33వేలకోట్లు, సడక్‌యోజన్‌కు రూ.19వేల కోట్లను కోట్లను కేటాయించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి అధికారాన్ని అందిస్తోందని, 14వ ఆర్థిక సంఘంలో రాష్ట్రాల వాటాను 32 శాతం నుంచి 42 శాతానికి పెంచిందని ఆయన గుర్తు చేశారు. 2019 వరకు దేశ వ్యాప్తంగా కోటి గృహాలను నిర్మించాలని లక్ష్యం గా పెట్టుకున్నామన్నారు. భవిష్యత్తులో విద్యుత్ సరఫరా కాని గ్రామాలు కనిపించకుడదనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. మహాత్మా గాంధీ, పండిట్ దిన్‌దయాల్ కన్న కలలను సాకారం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడి కృషి చేస్తున్నారన్నారు.

నయీం బాధితులకు న్యాయమేది?

● **వారిని ఆదుకోవడంలో సర్కార్ విఫలం**

● **సిబిఐచే విచారణకు వక్తలు డిమాండ్**

● **ప్రభుత్వం భయపడే నయీంకు ఎన్‌కౌంటర్**



మన తెలంగాణ/హైదరాబాద్: గ్యాంగ్‌స్టర్ నయీం కేసును సిబిఐతో విచారణ జరిపించాలని, నయీంతో లబ్ధిపొందిన రాజకీయ నేతలు, పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నయీం కేసులో సమగ్ర వివరాలు, ఆస్తులు, నగదు స్వాధీనంపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. తమకు ముంపు పొంచివున్నదని గుర్తించిన తర్వాతనే ప్రభుత్వం నయీంను ఎన్‌కౌంటర్ చేసిందని, ఈ కేసులో పెద్దలు, పోలీసు ఉన్నతాధికారుల పేర్లు బయటకురాకుండా ఉండేందుకు సిట్ పేరుతో కేసును కాలయాపన చేసి పక్కన పడేశారని ఆరోపించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నాడు వామపక్షాలు, పౌర హక్కుల సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ''గ్యాంగ్‌స్టర్ నయీం బాధితులకు న్యాయం చేయాలి'' అనే అంశంపై సదస్సు జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో డాక్టర్ కె.నారాయణ(సిపిఐ), జస్టిస్ చంద్రకుమార్(రైతు సంఘాల జెఎసి), డి.జి.నర్సింహారావు (సిపిఐ(ఎం), కె.గోవర్ధన్ (సిపిఐ(ఎంఎల్)ఎన్‌డి),నవచంద్ర(టిపిఎఫ్), చలపతి(న్యూడెమొక్రసీ), జానకిరాములు(ఆర్‌ఎస్‌పి), రాజేష్(లిబరేషన్),ప్రభాకర్‌రెడ్డి (తెలంగాణ జెఎసి), సామాజిక కార్యకర్త సజయ,నయీం బాధితుల పరిరక్షణ జెఎసి అధ్యక్షులు జగదీష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. నయీం బాధితులను ఆదుకోవడంలో టిఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికైనా వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నయీం కబ్జా చేసిన, భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అప్పగించాలన్నారు. ఈ నెల 27న వరంగల్, మార్చి 7న మహబూబ్‌నగర్, 18న భువనగిరిలో బాధితులతో ముఖాముఖి నిర్వహించి, కబ్జా చేసిన భూములను పరిశీలించిన తర్వాత భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని సదస్సు చేసిన తీర్మానాన్ని చాడ వెంకట్‌రెడ్డి వెల్లడించారు.

నయీం బతికే ఉంటే అమిత్‌షా జైలుకే : గ్యాంగ్‌స్టర్ నయీమ్ బతికి ఉంటే ఇప్పుడు బిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్‌షా జైలులో ఉండేవాడని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ జోక్యంతోనే నయీం ఎన్‌కౌంటర్ జరిగిందన్నారు. చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సిట్ విచారణ వల్ల ఒక బాధితునికి కూడా న్యాయం జరగలేదన్నారు.

నాపై మూడు సార్లు రెక్కీ : నయీం గ్యాంగ్ తనపై మూడు సార్లు రెక్కీ నిర్వహించిందని విరసం నాయకులు వరవరరావు వెల్లడించారు.అనంతరం కె.గోవర్ధన్ మాట్లాడుతూ ఎంఎల్‌ఏ పైళ్ల శేఖర్‌రెడ్డిని రాజీనామా చేయాలని, ఆ స్థానంలో తాను పోటీచేస్తానని నయీం ఒత్తిడి తీసుకొచ్చారని, మంత్రి ఈటల డ్రైవర్‌ను కిడ్నాప్ చేశారన్నారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ నయీం స్వాధీనం చేసుకున్న భూములను బాధితులను అప్పగించాలని,అవసరమైతే చట్ట సవరణ చేయాలన్నారు.

సిట్ వాళ్ళే కేసు నడవదన్నారు : బాధితురాలు

భూమి కోసం నా భర్తను నయీం హత్యచేసి, ఆత్మహత్యగా చిత్రీకరించిందని బాధితురాలు వజ్రేశ్వరి గుప్తా ఏడుస్తూ వివరించారు. తన భూమిని బలవంతంగా రాయించుకున్నారని, దీనిని సిట్ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని,కేసునడవదంటూ వెనక్కి పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు.



15న నగరానికి ఇరాన్ దేశాధ్యక్షుడు రాక

మన తెలంగాణ/ హైదరాబాద్: ఇరాన్ దేశాధ్యక్షులు డాక్టర్ హస్సన్ రౌహని ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌కు రానున్నారు. అదే రోజు సాయంత్రం నగరంలో ముస్లిం మేధావులు, మత పెద్దలు, నాయకులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తారు. అలాగే ఫిబ్రవరి 16వ తేదీన చారిత్రాత్మక మక్కా మసీదులో ప్రార్థనలో పాల్గొన్న అనంతరం ముస్లింలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. డాక్టర్ హస్సన్ హైదరాబాద్‌కు రావడం ఇది రెండవసారి,కాగా ఇరాన్ దేశాధ్యక్షుడైన తరువాత ఇదే మొదటిసారి. డాక్టర్ రౌహని ఉన్నత విద్యావంతుడు. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని గ్లాస్‌గో యూనివర్సిటీ నుండి కాన్‌స్టిట్యూషనల్ లాలో డాక్టరేట్ చేశారు. ఆయనకు న్యాయ, చట్టపరమైన అంశాలలో సాధికారత ఉన్నది. వందకు పైగా పుస్తకాలు, వివిధ శాస్త్రీయ పత్రాలకు ఆయన వ్యాసాలు రాశారు. తన హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఇరాన్ అధ్యక్షుడు నగరంలోని పలు చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తారు. వాటిలో గోల్కొండ, ఖుతుబ్‌షాహీ టూంబ్స్ వంటివి ఉన్నాయి. హైదరాబాద్, ఇరాన్‌కు మధ్య చారిత్రాత్మక సంబంధాలు ఉన్నాయి. అనేకమంది ఇరానీలు నగరంలో అనేక సంవత్సరాలుగా జీవిస్తున్నారు. హైదరాబాద్ నగర ఆర్కిటెక్ట్ మొమిన్ ఇరాన్ వాసే.

మార్కెట్‌కు పోటెత్తిన పండ్లు!



విక్రయదారులతో కిటకిటలాడుతున్న గడ్డి అన్నారం

మహాశివరాత్రి సందర్భంగా ఆకాశాన్నంటిన ధరలు

మన తెలంగాణ/ఎల్బీనగర్: గత రెండు రోజుల నుంచి గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ క్రయ విక్రయదారులతో కిటకిటలాడుతున్నది. తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా దేశ, విదేశాలకు చెందిన వివిధ రకాల పండ్లు మార్కెట్‌కు చేరుకున్నాయి. వీటితోపాటు కొంత కాలం నుంచి మార్కెట్‌లోని కోల్డ్ స్టోరేజీలలో నిల్వఉన్నవాటిని కూడా అమ్మకాలను బయటకు తీశారు. ద్రాక్ష, పుచ్చ పండ్లు, తర్బుజాలతో మార్కెట్ కళకళలాడుతుంది. మార్కెట్ హోల్ సెల్ వ్యాపారం జోరందుకుంది. ఇక్కడ పండ్లు ఖరీదు చేసిన వ్యాపారస్తులు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంతోపాటు, శివారు ప్రాంతాల్లో అమ్మకాలు చేపట్టారు. శివారు ప్రాంతాల్లో ప్రధాన రహదారులకు ఇరువైపులా పండ్ల అమ్మకాలు జోరందుకున్నాయి. మహా శివరాత్రి పర్వదినం రోజున ప్రజలు ఎక్కువ శాతం ఉపవాసాలతో గడుపుతారు. రోజంతా ఉపవాసం ఉన్న భక్తులు రాత్రి సమయాల్లో పండ్లను అల్పాహారంగా స్వీకరిస్తారు. మరుసటి రోజు పూజల అనంతరం ప్రజలు ముందుగా కర్జురాను తీసుకుని ఉపవాస దీక్షను ముగిస్తారు. దాంతో అన్ని వర్గాల ప్రజలు మహా శివరాత్రికి వారి శక్తి మేరకు పండ్లను ఖరీదు చేస్తు ఉంటారు.

ఆకాశానంటిన పండ్ల ధరలు : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్ని రకాల పండ్ల ధరలు మండిపోతున్నాయి. మాములు రోజుల్లో రూ. 40కి డజన్ లభించే అరటి పండ్లు ఏకంగా 50 నుంచి 60 రూపాయలకు విక్రయిస్తున్నారు. ఇక ఆపిల్ ధరలు మరింత పెరిగి పోయాయి. గత రెండు రోజుల క్రితం రూ. 25కి ఒక్కటి నాణ్యమైన ఆపిల్ సోమవారం రోజున రూ. 40కి అమ్మకాలు నిర్వహిస్తున్నారు. మాములు ఆపిల్స్ మాత్రం ఒక్కోటికి రూ. 20,25 వరకు లభిస్తున్నాయి. ఇక బ్లాక్ అంగూరలు మండి పోతున్నాయి. అవి కూడా నాణ్యమైనవి కేజి ధర 150 వరకు ఉన్నాయి. మాములు నల్ల దాక్ష రూ. 120 కేజీ లభిస్తున్నాయి. ఇక మామూలు ద్రాక్ష సీడ్‌లెస్ అయితే కేజీ ధర తక్కువలో తక్కువగా రూ. 80కి అమ్ముతున్నారు. ఇక ఎక్కడ పడితే అక్కడ విరివిరిగా లభించే పుచ్చకాయ ధరలు పెరిగాయి. నిన్నటి వరకు రూ. 25కు లభించే ఒక కాయ సోమవారం రోజు 50 నుంచి 60కి చేరింది. కర్బుజా స్మార్ట్ కేజీ ధర రూ. 150కి చేరుకుంది. మాములు కర్బుజా కేజి రూ. 80 లభిస్తుంది. ఇతర దేశాలకు చెందిన గ్రీన్ ఆపిల్, పియర్స్, కివి, డ్రాగన్ ఫ్రూట్, చెర్రీస్, స్ట్రాబెరి, అవక్యాడో వంటి పండ్ల ధరలు కూడా పెరిగాయి. అయితే ఈ పండ్లను కేవలం ధనవంతులే ఖరీదు చేస్తున్నారు. తాయిలాండ్ నుంచి వచ్చిన స్వీట్ చింతకాలు కూడా భారీ అమ్మకాలు జరుగుతున్నాయి. పెరిగిన ధరలకు సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయినా పండ్లను మాత్రం ఖరీదు చేస్తున్నారు. పండ్ల ధరలు మంగళవారం మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.



ఎమ్ఆర్‌పి ప్రకారమే ఎరువుల అమ్మకం

మన తెలంగాణ/హైదరాబాద్ : రిటైల్ డీలర్లు ఎమ్ఆర్‌పి ధర ప్రకారమే ఎరువులను విక్రయించేలా చూడాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి సి.పార్థసారధి జిల్లా కలెక్టర్లకు లేఖ రాశారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి డిఏపి, కాంప్లెక్స్ ఎరువుల ధరలను కంపెనీలు పెంచిన విషయం తెలిసిందే. అయితే పాత స్టాక్‌ను కూడా పెంచిన ధరకు అమ్ముతున్నారని దీనిపై దృష్టిసారించి రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఎవరైన డీలర్లు పాత స్టాక్‌ను కొత్త ఎమ్ఆర్‌పి ధరకు అమ్మితే వారి లైసెన్స్‌ను రద్దు చేయాలన్నారు. వరి నాట్లు పడ్డాయని, వీటికి ఫిబ్రవరిలో ఎరువుల అవసరం ఉంటుందని, ప్రస్తుతం మార్కెట్‌లో పాత స్టాక్ అందుబాటులో ఉన్నందున దాని ప్రకారమే విక్రయాలు ఉండేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఈ మేరకు విక్రయ కేంద్రాల ముందు కొత్త, పాత స్టాక్‌లకు సంబంధించి ధరల ప్రదర్శించడంతో పాటు పిఓఎస్‌ల ద్వారా విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

బినామీల కార్యాలయాల్లో ఎసిబి సోదాలు



మన తెలంగాణ/హైదరాబాద్ : ఆదాయానికి మించి ఆస్తులు కూడ బెట్టిన కేసులో పరారీలో ఉన్న హెచ్ఎండిఎ ప్లానింగ్ డైరెక్టర్ పురుషోత్తం రెడ్డి బినామీలపై ఎసిబి అధికారులు వరుస దాడులు నిర్వహిస్తునే ఉన్నారు. పురుషోత్తంరెడ్డికి చెందిన ఇద్దరు బినామీలు నిశాంత్‌రెడ్డి, యాదవ రెడ్డిలను ఇప్పటికే అరెస్టు చేసిన ఎసిబి అధికారులు వారి ఆస్తులు, కార్యాలయాలపై సోమవారం సోదాలు నిర్వహించారు. ఫిర్జాదిగూడలో యాదవరెడ్డికి చెందిన హరిహర రియల్ ఎస్టేట్ కార్యాల యంలో ఎసిబి ఇన్‌స్పెక్టర్‌లు నాగచారి, గంగాధర్‌లు సోదాలు నిర్వ హించి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. పురుషోత్తంరెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా నిర్వహించేవాడని ఎసిబికి చిక్కిన పత్రాలను బట్టి తెలుస్తుంది. ప్రస్తుతం పురుషోత్తంరెడ్డి పరారీలో ఉన్నారు.

యాంకర్ సోదరుడితో ఎఎస్‌పి సునీతారెడ్డి తొలి వివాహం



మన తెలంగాణ/హైదరాబాద్: వివాహేతర సంబంధం కేసులో ఇటీవలే సస్పెన్షన్‌కు గురైన అదనపు ఎస్‌పి సునీతారెడ్డి కేసులో మరో ట్విస్ట్ వెలుగు చూసింది. అందరు ఊహించుకున్నట్లు సురేందర్ రెడ్డి ఆమె మొదటి భర్త కాదని అంతకు ముందే సునితారెడ్డికి ప్రముఖ తెలుగు యాంకర్ సోదరుడు లెనిన్‌తో వివాహం చేసుకుందని తేలింది. పెళ్లయిన రెండేళ్లకు లెనిన్‌ను వదిలేసి, అతనిపై వరకట్నం కేసును పెట్టారని, ఆ తర్వాత సురేందర్‌రెడ్డిని రెండో వివాహం చేసుకున్నారని తేలిం ది. సునిత మొదటి పెళ్లి ఫోటోలు ఇప్పుడు కేసు విచారణలో కీలకంగా మారాయి. కల్వకుర్తి ఇన్‌స్పెక్టర్ మల్లిఖార్జున్‌రెడ్డితో సునితారెడ్డి వివాహేతర సంబంధం కలిగి ఉండగా ఆమె భర్త సురేందర్ రెడ్డి గత నెలలో పట్టుకోవడం, కెపిహెచ్‌బి పోలీసులు మల్లిఖార్జున్‌రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే.

గీతం డీమ్డ్ యూనివర్సిటీలో కొనసాగుతున్న ప్రవేశాల ప్రక్రియ



మన తెలంగాణ/హైదరాబాద్ : గీతం డీమ్డ్ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ ఫైనాన్స్‌లో 2018–19 ఆర్థిక సంవత్సరానికి బిఎస్‌సి, ఎంఎస్‌సి కోర్సులలో ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జిఎ రామారావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలతో నిర్మించిన ఆధునాతన భవనంలో బోధన ఉంటుందని, కనీసతా అర్హత ఇంటర్, డిగ్రీలలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాల్సి ఉండాలన్నారు.

బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన పురుషోత్తమ్‌రెడ్డి

మన తెలంగాణ/ హైదరాబాద్ : తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హెచ్ఎండీఏ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ పురుషోత్తమ్‌రెడ్డి తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఆయన దాఖలు చేసిన రిట్‌ను హైకోర్టు బుధవారం విచారణ జరపనుంది. తాను పోలీసుల విచారణకు సహకరిస్తారనని, బెయిల్ మంజూరు చేయాలని రిట్‌లో హైకోర్టును కోరారు. ఇదిలా ఉండగా పురుషోత్తమ్‌రెడ్డి అల్లుడు, బావమరిది వేరువేరుగా తమను ఏసీబీ అధికారులు బెదిరింపులు, వేధింపులకు గురిచేస్తున్నారని దాఖలు చేసిన వ్యాజ్యాలపై సోమవారం విచారణ జరిగింది. బెదిరింపులు, వేధింపులు, సాధింపులు లేకుండా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన రూలింగ్ మేరకు తమను దర్యాప్తు జరిపేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ పురుషోత్తంరెడ్డి అల్లుడు జి. నిపుణ్ రెడ్డి దాఖలు చేసిన రిట్‌ను ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి ఏవీ శేషసాయి విచారణ జరిపారు. చట్ట వ్యతిరేకంగా ఇష్టానుసారంగా ఏసీబీ పోలీసులు వ్యవహిస్తున్నారని నిపుణ్‌రెడ్డి లాయర్ వాదించారు. పిటిషనర్ సోదరుడు నిశాంత్‌రెడ్డిని అర్ధ రాత్రి పోలీసులు అరెస్ట్ చేయడం అందుకు ఉదాహరణ అన్నారు. పురుషోత్తమ్‌రెడ్డి సంపాదననకూ, ఆయన కుమార్తెను పెళ్లి చేసుకున్న పిటిషనర్ నిపుణ్‌రెడ్డికీ సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మూడు దశాబ్దాలుగా వ్యాపారాలు చేస్తున్నారని, రెండేళ్ల క్రితం పురుషోత్తమ్‌రెడ్డి కుమార్తెను వివాహం చేసుకున్నారని, రాత్రికి రాత్రే నిపుణ్‌రెడ్డికి డబ్బు వచ్చేయ లేదన్నారు. పురుషోత్తమ్‌రెడ్డి ఎక్కడున్నారో చెప్పాలని పోలీసులు వేధిస్తున్నారని న్యాయవాది వాదించారు. పిటిషనర్ ఆరోపణలపై కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీని న్యాయమూర్తి ఆదేశించారు. విచారణ 19కి వాయిదా పడింది. పురుషోత్తంరెడ్డి బావ మరిది శ్రీనివాస్ రెడ్డి కూడా తనను ఏసీబీ పోలీసులు వేధిస్తున్నారంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. పురుషోత్తంరెడ్డి అక్రమ సంపాదన అంతా శ్రీనివాస్‌రెడ్డి ద్వారానే లావాదేవీలు జరిగాయని ఏసీబీ లాయర్ వాదించారు. ఈ కేసు తదుపరి విచారణ బుధవారానికి వాయిదా పడింది.

అగ్రి బిజినెస్‌కు ప్రోత్సాహం

- **రైతు ఉత్పత్తులు నేరుగా మార్కెట్ చేసుకునే వెసులుబాటు**
- **ఆర్‌కెవివై–రఫ్తార్ అమలు మార్గదర్శకాలను రాష్ట్రాలకు పంపిన కేంద్రం**

మన తెలంగాణ/హైదరాబాద్ : వ్యవసాయ అనుబంధ పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి సారించాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. అలాగే పంట కోత అనంతరం అవసరమయ్యే వసతుల కల్పన వంటి తదితరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరింది. దేశంలో ప్రస్తుతం 85 శాతం భూములు చిన్న,సన్నకారు రైతులే సాగు చేస్తున్నారని, ఇప్పటి వరకు ఉత్పత్తి స్థాయి మించలేదని పేర్కొంది. ఇందుకు రైతు ఉత్పత్తిదారులను సంస్థల ఏర్పాటు ద్వారా వారిని సమీకరించాల్సిన అవశ్యకత ఉందని తెలిపింది. ఈ మేరకు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ఆర్‌కెవివై రఫ్తార్ (వ్యవసాయం, అనుబంధ రంగాల పునరుత్తేజానికి లాభసాటి విధానాలు) అమలు మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ శాఖకు పంపింది. గత ఏడాది వ్యవసాయాన్ని లాభాదాయకం చేసేలా ఆర్‌కెవివై పథకంలో పలు మార్పులకు కేంద్రం ఆమోదం తెలిపింది. తాజాగా దీని అమలు మార్గదర్శకాలను సూచిస్తూ రాష్ట్రాలకు పంపింది. ఈ పథకాన్ని రూ.15,722 కోట్ల బడ్జెట్‌తో జిల్లా, రాష్ట్ర ప్రణాళికల ఆధారంగా మూడేళ్ల పాటు అమలుచేస్తారు. ఇందులో ప్రధానంగా రైతులు ఉత్పత్తి చేసిన వాటిని నేరుగా మార్కెట్ చేసుకునే విధంగా ప్రత్యక్ష అనుసంధానం కల్పించాలని ప్రస్తావించారు. రైతులు ఉత్పత్తి చేసిన పండ్లు, కూరగాయలు సరైన సరఫరా విధానం లేకపోవడంతో 18 నుంచి 40 శాతం నష్టపోవాల్సి వస్తుందని, తద్వారా ఇటు ఉత్పత్తిదారుడికి, వినియోగదారుడికి నష్టంగా మారుతుందని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ క్రమంలో అమూల్ పాల విక్రయాల్లో గొలుసు ఆధారిత సరఫరాతో సమన్వయ ప్రయోజనాలు దక్కాయని ఆ దిశగా రాష్ట్రాలు కూడా పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. డెయిరీ, మత్స్య, పశుసంవర్థక శాఖలు వ్యవసాయానికి అనుబంధంగా ఖచ్చితం చేసి, 2024 నాటికి రైతు ఆదాయం రెట్టింపు అయ్యేలా పథకం అమలు ఉండాలన్నారు. మార్గదర్శకాల ప్రకారం ఆర్‌కెవివై రఫ్తార్ పథకానికి నిధులను కేంద్రం, రాష్ట్రాలు 60:40 నిష్పత్తిలో సమకూర్చాల్సి ఉంటుంది. ఈశాన్య రాష్ట్రాలు, హిమాలయ ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల్లో మాత్రం నిధులు 90:10 నిష్పత్తిలో అందుతాయి. పంటల సాగు, సన్న, చిన్నకారు రైతులు, యువత సంఖ్య ఆధారంగా నిధుల కేటాయిం పులు ఉంటాయని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. వార్షిక వ్యయంలో 50% నిధులను వ్యవసాయ మౌలిక వసతులు, ఆస్తుల కల్పనకు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే 30% నిధులను వాల్యూ అడిషన్ (విలువ ఆధారిత) అనుసంధానిత ఉత్పత్తి ప్రాజెక్టులకు, 20% నిధులను స్థానిక అవసరాలకు అనుగుణంగా ఫ్లెక్సీ నిధులుగా వెచ్చించనున్నట్లు పేర్కొన్నారు. రైతు ఉత్పత్తి సంస్థల ద్వారా అర్బన్ ప్రాంతాల్లో కూరగాయల సాగును ప్రోత్సాహించనున్నారు. రాష్ట్ర స్థాయి కమిటీ ఈ పథకం అమలును పర్యవేక్షించనుంది. అలాగే నిధుల విడుదలకు కూడా రాష్ట్రస్థాయిలో ఒక కమిటీ పనిచేయనుంది. దీనికి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఛైర్మన్‌గా పనిచేస్తారు.

యథేచ్ఛగా హవాలా దందా

- **నగల దుకాణం చాటున కొనసాగుతున్న వ్యవహారం**
- **రూ.1.40 కోట్లు స్వాధీనం..ఆరుగురి అరెస్టు**



మన తెలంగాణ/హైదరాబాద్ : నగల దుకాణం చాటున నడుస్తున్న హవాలా దందా గుట్టును హైదరాబాద్ పోలీసులు రట్టు చేశారు. ఈ వ్యవహారంలో రూ.1.40 కోట్లు స్వాధీనం చేసుకోవడంతో పాటు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను నగర పోలీసు కమిషనర్ వి.వి.శ్రీనివాస్‌రావు సోమవారం మీడియాకు వివరిస్తూ, గుజరాత్‌కు చెందిన జయేష్ పటేల్ 2009లో హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడ్డారని, ఆబిడ్స్‌లోని చిరాగ్ ఆలీ ప్రాంతంలో మహాలక్ష్మి జువెలర్స్ మాల్ షాప్‌ను నిర్వహిస్తూ తన తోటి వ్యాపారులైన వానారాజ్ భమరిసిన్ చౌహాన్, పటేల్ ప్రదీప్‌కుమార్, గణేష్ సత్యనారాయణ, విగ్నేశ్వర్, అరుణ్‌కుమార్‌లతో కలిసి హవాలా దందాను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాలతో పాటు, విదేశాల నుంచి కూడా హవాలా దందా నిర్వహిస్తూ హవాలా డబ్బు బదిలీ వ్యాపారంలో 0.6 నుంచి 0.8 శాతం వరకు కమీషన్లు తీసుకుంటున్నట్లు వెల్లడైందని తెలిపారు. మూడేళ్ళ క్రితమే జయేష్‌కుమార్ హవాలా దందా నడిపిస్తూ పట్టుబడ్డారని, ఈ కేసును ఆదాయపు పన్ను శాఖ అధికారులు దర్యాప్తు చేస్తూ ఉన్నారని తెలిపారు. అప్పటి నుంచీ హవాలా దందాను కొనసాగిస్తూనే ఉన్నారని, ఇటీవల సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు అతనిపై నిఘా పెట్టారని వివరించారు. ఈ ముఠా సోమవారం హోం డాయాక్టివా (ఎపి 09 సిఎం 1406) వాహనంలో రూ.65 లక్షల హవాలా డబ్బును బంజారాహిల్స్‌కు తరలిస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడంతో పాటు వెంటనే ఆబిడ్స్‌లోని నగల దుకాణంపై దాడి చేసి మరో రూ. 75 లక్షల హవాలా డబ్బును స్వాధీనం చేసుకున్నారని వివరించారు. ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. టాస్క్‌ఫోర్స్ డిసిపి పి. రాధాకిషన్, నార్త్‌జోన్ ఇన్‌స్పెక్టర్ కె.నాగశ్వర్‌రావు, ఎస్ఐలు కెవెస్ రవి, బి.శ్రావణ్‌కుమార్, పి.చంద్రశేఖర్‌రెడ్డి, కె.శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.




చౌకగా ప్రాణాంతక వ్యాధులకు చికిత్స

సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహకారం : జోగు రామన్న

మన తెలంగాణ / హైదరాబాద్ : తక్కువ ఖర్చుతో ప్రాణాంతక వ్యాధులకు చికిత్స అందించేందుకు వివిధ పరిశోధనలు జరుగుతున్నాయని, అందుకు పది సంస్థలకు పరిశోధనల బాధ్యతలను అప్పగించినట్లు అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి జోగు రామన్న తెలిపారు. అత్యంత ఖరీదుగా మారిన వైద్య పరీక్షలను ప్రజలకు చౌకగా అందించేందుకు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల తరఫున కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. క్యాన్సర్, కిడ్నీ, మైగ్రెన్, తలసేమియా వంటి ప్రాణాంతక వ్యాధులకు తక్కువ ఖర్చుతో చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ వ్యాధులపై పరిశోధన చేసే బాధ్యతలను ప్రతిష్టాత్మక సంస్థలకు అప్పగించామని, రూ. 50 లక్షలు కూడా మంజూరు చేశామని తెలిపారు. వర్షపునీటిని భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా నల్లగొండ జిల్లాలో ఫ్లోరిన్ సమస్య తగ్గుముఖం పట్టేలా చేశామని ఈ సమావేశంలో పాల్గొన్న శాస్త్ర వేత్తలు వ్యాఖ్యానించారు. గతేడాది డిసెంబర్‌లో అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ సైన్స్ కార్యక్రమంలో తెలంగాణకు చెందిన ఇద్దరు బాల శాస్త్రవేత్తలు మహేందర్ రెడ్డి, అరీటా అయ్యన్ అద్భుతమైన ప్రతిభ కనబర్చి జాతీయ బృందానికి ఎంపికయ్యారని, అందుకు ఆ ఇద్దరు బాలలను అభినందిస్తున్నట్లు జోగు రామన్న తెలిపారు. అటవీశాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్, మెంబర్ సెక్రటరీ జి. కృష్ణవేణి, పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు బంద్

- **వరుస సెలవుల ప్రభావం, ఆందోళన చెందుతున్న కంది రైతులు**
- **నగదు చెల్లింపుల్లోనూ తీవ్ర జాప్యం**



మన తెలంగాణ/హైదరాబాద్ : వరుసగా వస్తున్న సెలవులు కంది రైతులకు మరింత కష్టాలను తెచ్చిపెడుతున్నాయి. సెలవు రోజుల్లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు మూసివేస్తుండటంతో రైతులు దిగాలుగా వెనుతిరుగతున్నారు. అత్యవసరంగా డబ్బు అవసరమైన వారు ప్రైవేట్ ట్రేడర్స్‌కు తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. ఈ నెల 10వ తేదీన రెండో శనివారం సందర్భంగా కొన్నిచోట్ల కొనుగోళ్లు జరపలేదు. ఈ తరువాత ఆదివారం కూడా రాష్ట్రవ్యాప్తంగా కందుల కొనుగోళ్లు నిలిచిపోయాయి. ఇప్పుడు మళ్లీ మహాశివరాత్రి రావడంతో వ్యవసాయ మార్కెట్‌లలో వరుసగా మూడు రోజుల పాటు కొనుగోళ్లు బంద్ పెడుతున్నారు. ఇప్పటికే మార్కెట్‌కు పంట తెచ్చిన రైతులకు టోకెన్‌లు ఇచ్చి మళ్లీ రావాలని పంపుతుండటంతో ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు మార్కెట్‌లు కందులతో నిండిపోతున్నాయి. ఇదిలా ఉండగా కొనుగోళ్లు జరిపిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయడంతో అధికార యంత్రాంగం విఫలమౌతోంది. మార్క్‌ఫెడ్ ఇప్పటి వరకు 6.82 లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేసింది. వీటి విలువ రూ. 372 కోట్లుగా ఉంది. ఇందులో ఇప్పటి వరకు రైతుల ఖాతాకు చేరింది కేవలం రూ. 47.92 కోట్లు మాత్రమే. ఇంకా రూ. 324 కోట్లు బాకి పడింది.

రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోళ్లు..రూ.600 కోట్ల రుణానికి ఉత్తర్వులు : కేంద్ర ప్రభుత్వం 75,300 మెట్రిక్ టన్నుల వరకే కొనుగోళ్లకు పరిమితి ఇచ్చింది. అయితే ఇప్పటికే కొనుగోళ్లు 1.60 లక్షల టన్నులకు చేరుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అదనపు కొనుగోళ్ల పరిమితి పెంపునకు కేంద్రం విముఖత చూపడంతో రాష్ట్ర ప్రభుత్వమే రంగంలోకి దిగింది. ప్రభుత్వం గ్యారంటీగా మార్క్‌ఫెడ్, హాకాలు రుణం తీసుకునేందుకు అనుమతించింది. ఈ మేరకు వ్యవసాయ, మార్కెటింగ్ ముఖ్యకార్యదర్శి సి.పార్థసారధి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మార్క్‌ఫెడ్ రూ. 300కోట్లు, హాకా రూ.300కోట్లు జాతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారంటీకి ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలి

మన తెలంగాణ/హైదరాబాద్ : సంక్షేమ పథకాల ఫలాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అందాలని, దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ సహాయమంత్రి రాంకృపాల్‌యాదవ్ అన్నారు. కేంద్ర పథకాలు అమలవుతున్న తీరును రాజేంద్రనగర్‌లోని టి–సిఫార్డ్ హోటల్‌లో సోమవారం ఆయన సమీక్షించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో గ్రామీణాభివృద్ధి శాఖ కార్యక్రమాలు అమలవుతున్న తీరు సంతృప్తికరంగా ఉందన్నారు. హరితహారంలో నాటిన మొక్కల మనుగడ రేటు 70శాతం వరకు ఉండడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి జూపల్లి మాట్లాడుతూ కేంద్రం నుంచి రాష్ట్రానికి మరింత సహకారం అందించాలని కోరారు. ఉపాధిహామీ పనులను పెద్దయెత్తున చేస్తున్నామని, ఎనిమిది కోట్ల పనిదినాలను పూర్తిచేశామన్నారు. ఈ లక్ష్యాన్ని 16 కోట్ల పనిదినాలకు పెంచాలని కోరారు. రాష్ట్రానికి రూ. 750 కోట్ల మెటీరియల్ కాంపొనెంట్ మొత్తాన్ని చెల్లించాల్సి ఉందని, వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో నివేదికలో దొర్లిన పొరపాటు వల్ల రాష్ట్రానికి ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద రావాల్సిన 1230 కి.మీటర్ల రహదారులు ఇప్పటికీ మంజూరు కాలేదని, కేంద్ర బృం దాలు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు కూడా ఇచ్చాయని రాష్ట్ర మంత్రి గుర్తుచేశారు. మూడు విడతల్లో రాష్ట్రానికి కేవలం 16 రూర్బన్ క్లస్టర్లను మంజూరు చేశారని; కనీసం జిల్లాకు ఒకటైనా ఇవ్వాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

"మనం నాగరికులమని చెప్పుకున్నప్పుడు ఉన్నతవిద్య, మన ప్రధాన కర్తవ్యాలలో ఒకటిగా ఉండాలి.
– సర్వేపల్లి రాధాకృష్ణ"

అవధుల్లేని అహంకారం

సంపాదకీయం

సుశిక్షితులు, త్యాగశీలురైన భారత సైన్యానికి ఆర్‌ఎస్‌ఎస్ నిక్కర్‌వాలాలు ప్రత్యామ్నాయమా? రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) అధినేత మోహన్ భగవత్ మాటలు వింటుంటే అవి అవధుల్లేని అహంకారాన్ని ప్రతిబింబించేవిగా, భారత సైన్యాన్ని అవమానించేవిగా ఉన్నాయి. ఆర్‌ఎస్‌ఎస్ 'మూడు రోజుల్లో సైనిక సిబ్బందిని తయారు చేస్తుంది, అదే ఆర్మీకైతే 6–7 మాసాలు పడుతుంది. ఇది మా సమర్థత. దేశానికి అటువంటి పరిస్థితి ఎదురైతే, అలా చేయటానికి రాజ్యాంగం అనుమతిస్తే యుద్ధరంగంలో దిగటానికి స్వయంసేవక్‌లు సిద్ధంగా ఉంటారు'–ఇవీ బీహార్‌లో భగవత్ ప్రేలాపనలు. భగవత్ ఏమి చెప్పదలుచుకున్నారు? యుద్ధరంగంలో పాల్గొనేందుకు తమ లాఠీవాలాలను అనుమతించే విధంగా రాజ్యాంగాన్ని సవరించాలని కోరుతున్నారా? హిందూ మతోన్మాదాన్ని అసలు సిసలు జాతీయవాదంగా ప్రచారం చేసుకుంటూ ఊరేగే ఆర్‌ఎస్‌ఎస్ తమది ''సామాజిక, సాంస్కృతిక సంస్థ'' అంటూ ప్రజల కళ్లు గప్పుతోంది. అది దేశ భిన్నత్వాన్ని, బహుళ సంస్కృతిని గుర్తించదు. ప్రజాతంత్ర, లౌకిక భారత రాజ్యాంగాన్ని తుంగలోతొక్కి అగ్రవర్ణ ఆధిపత్యంలో ''హిందూ మతరాజ్య'' స్థాపన దాని అంతిమ లక్ష్యం. దాన్నే హిందూత్వ పేరుతో మసిపూసి మారేడుకాయ ప్రచారం చేస్తోంది. తమ రాజకీయ అంగమైన భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చాక అదంతా తమ సంస్థ ఘనతగా ఆపాదించుకుంటూ ప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నది. జాతీయ రాజకీయ రంగంలో ఏర్పడిన శూన్యం నుంచి నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి అధికారం చేబట్టాక ఆర్‌ఎస్‌ఎస్ పరివారం ఏదోక విచ్ఛిన్న నినాదంతో పేట్రేగిపోతున్నది. ఘర్‌వాపసీ, లవ్ జిహాద్, గో రక్షణ వంటి నినాదాలతో అరాచకాలు, హత్యలు అందులో భాగమే. చరిత్రను వక్రీకరించటం, హేతువాదులను హత్యచేయటం దాని ఫాసిస్టు పోకడలో మరో పార్శ్వం. స్వాతంత్ర్య పోరాటానికి దూరంగా ఉండటమేగాక బ్రిటిష్ వలస పాలకులకు వంతపాడిన ఆర్‌ఎస్‌ఎస్ దేశభక్తిని తమ గుత్తగా ప్రచారం చేసుకుంటూ ఇతరుల జాతీయతత్వాన్ని ప్రశ్నిస్తున్నది.

సరిహద్దుల్లో శత్రువుతో పోరాడటమంటే ఆర్‌ఎస్‌ఎస్ శాఖల్లో లాఠీలు తిప్పటం కాదు గదా! సైనికుల తయారీకి ఆర్మీకి 6–7 మాసాలు పడితే ఆర్‌ఎస్‌ఎస్ మూడు రోజుల్లోనే సైనికులను తయారు చేస్తుందని భగవత్ గొప్పలు చెప్పుకోవటం సైన్యాన్ని అవమానించటమే. స్వయం సేవకులుగా పిలవబడుతున్న నిక్కర్‌వాలాల నిబద్ధత ఎంత? వాజ్‌పేయి ప్రభుత్వం ఓడిపోయిన అనంతర సంవత్సరాల్లో ఆర్‌ఎస్‌ఎస్ శాఖ లకు మనుషులు కరవై వెలవెలబోయాయి. మోడీ ప్రభుత్వం ఏర్పడినాక శాఖల్లో సంఖ్య కుప్పతెప్పలుగా పెరిగింది. అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండే మధ్యతరగతులు ఎక్కువగా ఉండటమే ఇందుకు మూలం. సిద్ధాంతం మింగిన మిలిటెంట్ క్యాడర్ కొంత ఎప్పుడూ ఉంటుంది. వారు తమ ప్రభుత్వాల అండతో విచ్ఛిన్న కార్యకలాపాలకు, దళితులు, మైనారిటీలపై దాడులకు ఉపయోగపడతారుగాని సరిహద్దుల్లో సైనికులు కాజాలరు. సైన్యాన్ని కించపరిచిన మోహన్ భగవత్ ప్రకటనను రక్షణ మంత్రిత్వశాఖ వెంటనే ఖండించాలి. సంఘ్‌పరివార్ ఆగడాల పట్ల చాలా ఆలస్యంగా ప్రతిస్పందించటాన్ని ప్రధానమంత్రే ఒక కళగా అభివృద్ధి చేసుకున్నప్పుడు, ఆర్‌ఎస్‌ఎస్ అధినేతను రక్షణమంత్రి నిర్మలా సీతారామన్ ఖండించటమా,కల్ల. ఆర్‌ఎస్‌ఎస్ ''పరివారిక్ సంస్థ''అని భగవత్ తర్వాత వివరణ ఇచ్చుకున్నప్పటికీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

ఏదైనా ఘటన జరిగినపుడు సైన్యాన్ని నిందించటం సందీప్ దీక్షిత్, సంజయ్ నిరుపమ్ వంటి కాంగ్రెస్ నాయకులకూ అలవాటైంది. కశ్మీర్‌లోని సోఫియాన్ కాల్పులను పురస్కరించుకుని మేజర్ ఆదిత్యపై, 10మంది గర్వాల్ రెజిమెంట్ సైనికులపై జమ్మూ–కశ్మీర్ పోలీసులు ఎఫ్‌ఐఆర్ దాఖలు చేయటాన్ని ముఖ్యమంత్రి మహబూబముఫ్తి అనుమతించగా, 'జాతీయ వాద'బిజెపి ఆమెతో అధికార భాగస్వామిగా ఉంది. సైన్యం నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీసే ఏ ప్రయత్నమైనా, ఎవరు చేసినా అది ఖండనార్హం. భగవత్ మతిమాలిన వ్యాఖ్యలను ప్రధాని మోడీ ఖండిస్తారని దేశ ప్రజలు ఆశిస్తారు!

ప్రతిపక్షాలకు యుపి పరీక్ష


చూపు

ఉమ్మడి ఫ్రంట్‌గా ఏర్పడాలని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాలకు వచ్చే ఏప్రిల్‌లో ఉత్తరప్రదేశ్‌లో పరీక్ష ఎదురుకానుంది. అప్పుడు ఆ రాష్ట్రంలో పది రాజ్యసభ సీట్లకు ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటినుంచి 2 నెలల కాలంలో ఆ సీట్లు ఖాళీ అవుతాయి. అయినప్పటికీ రాజకీయ వర్గాలలో ఈ సరికే ఎన్నికల హడావిడి ఊపందుకుంది. బహుజన సమాజ్‌పార్టీ, సమాజ్‌వాది పార్టీ, కాంగ్రెస్ తమ విభేదాలను మరిచి ఈ ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థులను నిలబెడతాయా అన్నది రాజకీయ వర్గాలలో చర్చనీయాంశంగా ఉంది. రాజ్యసభలో ఉత్తరప్రదేశ్ నుండి గల 31మంది సభ్యులలో 9మంది సభ్యుల పదవీ కాలం ఏప్రిల్ 2న ముగియనుంది. అంతేకాకుండా గత జులైలో బహుజన సమాజ్‌వాది పార్టీ నేత మాయావతి తన రాజ్యసభ సీటుకు రాజీనామా చేశారు.

ఫలితంగా రాష్ట్రంనుంచి ఎగువసభకు పది ఖాళీలకు ఎన్నికలు జరుగుతాయి. రిటైర్ అవుతున్న రాజ్యసభ సభ్యులలో సమాజ్ వాది పార్టీ సభ్యులు నరేష్ అగర్వాల్, జయా బచ్చన్, కిరణ్‌మై నందా, అలోక్ తివారీ, మునోవర్ సలీం, దర్శన్‌సింగ్ యాదవ్ కూడా ఉన్నారు. అలాగే బిజెపి సభ్యుడు వినయ్ కతియార్, బిఎస్‌పికి చెందిన ఎం.అలీ, కాంగ్రెస్‌కు చెందిన ప్రమోద్ తివారీ కూడా రిటైరవుతున్నారు. ఆ రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 312 సీట్లతో బిజెపి ఎనిమిది సీట్లను రాజ్యసభకు సులభంగా గెలిపెంచుకోగలిగే పరిస్థితిలో ఉంది. ఇంతవరకు ఎగువసభలో చెప్పుకోదగ్గ సీట్లుగల సమాజ్‌వాది పార్టీకి అసెంబ్లీలో బలం 47కు తగ్గిపోవడంతో ఒకే ఒక్కరిని రాజ్యసభకు గెలిపించుకోగలదు. పదవ సీటుకు ఉమ్మడి అభ్యర్థికి మిగులు ఓట్లను సమీకరించుకోగలిగితే ప్రతిపక్షం గెలుస్తుంది.

ఎన్నికలకోసం ఐక్యఫ్రంట్ ఏర్పాటు అంశాన్ని అప్పుడే చర్చించలేమని మూడు ప్రధాన ప్రతిపక్షాల నాయకులు అంటున్నారు. తమ అభ్యర్థిని బలపరచటానికి బిఎస్‌పి అంగీకరిస్తే తమ పార్టీ చాలా సంతోషిస్తుందని సమాజ్‌వాది పార్టీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్ అన్నారు. ఈ అంశంలో పార్టీ అధ్యక్షురాలు మాయావతి ఇంకా ఒక నిర్ణయానికి రావలసి ఉందని బిఎస్‌పి నాయకుడు సతీష్ శర్మ తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో తనది స్వల్ప పాత్ర మాత్రమే అని, అందుకే చొరవ తీసుకోవలసినది ఇతర పార్టీలేనని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ఉత్తరప్రదేశ్ రాజ్యసభ ఎన్నికలలో ప్రతిపక్షాలు ఉమ్మడి అభ్యర్థులను నిలబెడితే గోరఖ్‌పూర్, ఫుల్‌పూర్ లోక్‌సభ సీట్లకు జరగనున్న ఉప ఎన్నికలపై ప్రభావం బలంగా ఉండడమే కాక 2019 సార్వత్రిక ఎన్నికలప్పుడు నిర్ణయాత్మక పోరాటానికి బాటపడుతుందని కూడా కీలక ప్రతిపక్ష నేతలు అంటున్నారు. ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్, ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య తమ లోక్‌సభ సీట్లకు రాజీనామా చేసి గత ఏడాది కొత్త పదవులు చేపట్టడంతో ఆ ఎన్నికలు అవసరపడుతున్నాయి. .

యునైటెడ్ ప్రోగ్రెసివ్ ఎలియన్స్ (యుపిఎ) ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ 17 ప్రతిపక్షాల సమావేశానికి గత ఏడాది అధ్యక్షత వహించారు. తరువాత ప్రతిపక్షాల ఐక్యత నినాదం ఇటీవల కాలంలో జోరందుకుంది. పార్లమెంటు లోపల వెలుపల జాతీయ ప్రాధాన్యత గల అంశాలపట్ల ఐక్యవైఖరిని అవలంబించాలని సోనియా ఆ సమావేశంలో నొక్కి చెప్పారు. తరువాత ప్రతిపక్ష ఐక్యత చర్చలు ఊపందుకున్నాయి. ఏది ఏమైనా ఆ సమావేశంలో బిఎస్‌పి గైర్హాజరవడంతో ఈ ఐక్యతా విన్యాసాలకు ఎదురయ్యే సవాళ్లపై ప్రశ్నలు తలెత్తాయి. లోక్‌సభ ఎన్నికలకు ఇంకా ఏడాదే వ్యవధి ఉంది. అందుచేత ప్రతిపక్షాలు ఇప్పటినుంచే పకడ్బందీగా అడుగులు వేయవలసి ఉంది. అప్పుడే బిజెపికి గట్టి పోటీ ఐక్యప్రతిపక్షం ఇవ్వగలుగుతుంది. ఎన్నికల రీత్యా ప్రాధాన్యంగల ఉత్తరప్రదేశ్ చుట్టూ ప్రతిపాదిత ప్రతిపక్షాల ఉమ్మడి ఫ్రంట్ ప్రయత్నాలు కేంద్రీకృతమై ఉంటాయి.



బిజెపి 2014లో ఆ రాష్ట్రంలోని మొత్తం 80 లోక్‌సభ సీట్లలో 72 సొంతం చేసుకుంది. అలాగే గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలలో కూడా తిరుగులేని విజయం సాధించింది. ప్రతిపక్షాలు ఆ రాష్ట్రంలో ఐక్యపోరాటం ఇస్తేనే బిజెపిని ఎదురొడ్డగలవు. మాయావతిని కూడా కలుపుకుపోతేనే సమర్థమైన ఐక్య పోటీని బిజెపికి ప్రతిపక్షాలు ఉత్తరప్రదేశ్‌లో ఇవ్వగలవు. గత లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలలో అధ్వాన్నంగా వచ్చిన బిఎస్‌పి రాజకీయ పండితులు పోటీనుంచి లేనట్లే భావిస్తున్నారు. ఐనప్పటికీ రాష్ట్ర రాజకీయాలలో మాయావతి ఇంకా కీలక పాత్ర పోషించగలరనే భావించాలి. ఎందుకంటే ఓటర్లలో ఆమెకు గల జాతవ్‌ల మద్దతు చెక్కుచెదరకుండా కొనసాగుతోంది. మాయావతి ప్రతిపక్షాల ఐక్యఫ్రంట్‌లో కొనసాగితే దాదాపు 50సీట్లలో ఫ్రంట్‌కు బలం ఉండగలదని సీనియర్ తృణమూల్ కాంగ్రెస్ నాయకుడొకరు వ్యాఖ్య చేశారు.

మాయావతితో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఈ అంశంపై సంప్రదింపులు సాగిస్తున్నారని తృణమూల్ నాయకుడు చెప్పారు. మాయావతి డిమాండ్లపట్ల కాంగ్రెస్ కూడా పట్టువిడుపు ధోరణితో కొనసాగాలని ఆయన సూచించారు. ఉదాహరణకు గుజరాత్‌లో బిఎస్‌పికి జత సీట్లు కాంగ్రెస్ ఇచ్చి వుంటే ప్రతిపక్షాల ఐక్యతా నినాదానికి గట్టి బలం చేకూరేదని ఆయన పేర్కొన్నారు. భాగస్వామ్యాలు కుదుర్చుకోవడంపట్ల తాను చిత్తశుద్ధితో ఉన్నట్లు కాంగ్రెస్ చాటుకోవలసి ఉందని ఆయన సూచించారు. ప్రతిపక్షాల ఐక్యవేదిక భవిష్యత్‌లో ఏర్పడడం, ఏర్పడకపోవడం పూర్తిగా మాయావతి వైఖరిపైనే ఆధారపడి ఉంటుందని తృణమూల్ నేత చెప్పారు.


ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రకటన వెలువడగానే సమాజ్‌వాది పార్టీ అధిపతి అఖిలేశ్ యాదవ్, బిఎస్‌పి నాయకురాలు మాయావతి తమ విభేదాలను పక్కనపెట్టి భవిష్యత్‌లో కలిసికట్టుగా కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని బహిరంగంగా ప్రకటించారు. అయితే అప్పట్లో యాదవ్ తమ పార్టీకి పొత్తులపై నమ్మకం లేదని ప్రకటించారు. దీనిపై మాయావతి మౌనం వహించారు. ఉత్తరప్రదేశ్‌లో గత డిసెంబర్‌లో జరిగిన స్థానిక ఎన్నికలలో తన పార్టీ విజయం సాధించాక మాయావతి పొత్తులపై మనసువిప్పి చెప్పకుండా మౌనం వహిస్తున్నారని బిఎస్‌పి నేతలు కొందరు తెలిపారు. క్షేత్రస్థాయిలో తమ విజయాలను పెంచుకోవడానికి మాయావతి, యాదవ్ ఇరువురూ ముందుగా ప్రయత్నిస్తారు. అలా చేయడంవల్ల వారు బేరసారాల విషయంలో పట్టుబట్టే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా సీట్ల పంపిణీ దశకు ప్రతిపక్ష ఐక్యవేదిక చర్చలు చేరుకున్నప్పుడు క్షేత్రస్థాయి విజయాలు వారికి బాగా అక్కరకు వస్తాయి. తమపై కొన్ని కోర్టు కేసులు ఉన్నందువల్ల ఇప్పటికిప్పుడు తమ ఉద్దేశాలను బయటపెట్టుకోవడం ప్రతిపక్షనాయకులకు ఇష్టంలేదు. ముఖ్యంగా బీహార్‌లో రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు లాలూ ప్రసాద్ యాదవ్‌ను కటకటాల వెనుక నిలబెట్టిన ప్రస్తుత సమయంలో దూకుడుగా వ్యవహరించడానికి ప్రతిపక్ష నాయకులు భయపెడుతున్నారు. ప్రతిపక్ష శిబిరం చీలిపోయి ఉండేలా చూడాలని బిజెపి కోరుకుంటోంది. దానిలోనే ఆ పార్టీకి నిజమైన ఊరట దాగిఉంది.

* అనితా కత్యాల్

ఐఐటి విద్యార్థుల్లో కదలిక !

దేశంలోని ప్రీమియర్ ఇంజనీరింగ్ కళాశాలలైన ఐఐటిలు విద్యార్థి రాజకీయాలకు ఇంతకాలం దూరంగా ఉంటూ వస్తున్నాయి. ఇప్పుడు పరిస్థితి మార్పు చెందుతోంది. గోరక్షణ పేరుతో సాగిన హింసాకాండను నిరసిస్తూ ముంబయి ఐఐటి విద్యార్థులు గత జూన్‌లో నిరసన ప్రదర్శనలు జరిపారు. తమ సంఘాలలో అన్ని నేపథ్యాల నుంచి వచ్చిన విద్యార్థి ప్రతినిధులు కావాలని దేశవ్యాప్తంగా చిన్న చిన్న విద్యార్థి బృందాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆ సంఘాలకు యాజమాన్యాల ప్రమేయంలేని విధంగా స్వేచ్ఛాయుత ఎన్నికలు జరగాలని కూడా విద్యార్థులు కోరుతున్నారు. ఉదాహరణకు మెస్‌లో మంచి ఆహారం ఇవ్వనందుకు ఆందోళన జరిపిన కారణంపై ఈ నెల మొదట్లో తమ సంఘాన్నిమూసివేయడాన్ని ఇండోర్ ఐఐటి విద్యార్థులు నిరసిస్తున్నారు. తమ సమస్యలు తీరాలంటే బలమైన విద్యార్థి సంఘం అవసరమని వాదిస్తున్నారు. జనవరి 11న బొంబాయి ఐఐటిలో స్వర అనే ఒక చిన్న బృందం విద్యార్థి సంఘానికి సంఘాలను జింఖానాలు, కౌన్సిళ్లు లేదా పార్లమెంట్లు అని పిలుస్తారు. వాటికి ఇంతవరకు అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. బెనారస్, ఇండోర్‌లోని ఈ సంస్థల మాజీ సభ్యులు ఉద్యమంలో చురుకుగా పాలుపంచుకుంటున్నారు. ఇంతవరకు తమ సంఘాలు యాజమాన్య కార్యకలాపాల పొడిగింపుకే ఉపయోగపడుతూ వస్తున్నాయని వారు చెప్పారు. ఫీజుల పెంపు, నిరసనలపై నీళ్లు చల్లడం వంటి విరుద్ధ ప్రకటనలకే తమ సంఘాలను యాజమాన్యాలు వినియోగించుకుంటున్నాయని చెప్పారు. ఈ పరిస్థితి మారాలని విద్యార్థులు కోరుకుంటున్నారు.

సైన్స్, టెక్నాలజీ సంస్థల విద్యార్థుల సంఘాలు దేశవ్యాపితంగా ఈ కార్యకలాపాలను సమన్వయంతో సాగిస్తున్నాయి. 2016లో ఏర్పడిన విద్యార్థుల సమన్వయ కేంద్రాలు కూడా ఈ కృషిలో పాలుపంచుకుంటున్నాయి. ప్రతి కాంపస్‌లో ఒక సమన్వయ కర్త లేదా సంస్థ పనిచేస్తోంది. వివిధ విద్యార్థి గ్రూపులమధ్య సమన్వయ కృషికి ఈ సమన్వయ కర్తలు వీలు కల్పిస్తారు.



ఎన్నికల ప్రక్రియ ప్రారంభించా లని కోరుతూ తమ డైరెక్టర్‌కు బహిరంగ లేఖ రాసింది. నిర్ణయాలు తీసుకోవడంలో విద్యార్థుల ప్రమేయాన్ని ప్రోత్సహించడానికి ఆ సంస్కరణ అవసరమని విద్యార్థులు గట్టిగా డిమాండ్ చేశారు. ఐఐటి ఖరగ్‌పూర్ సెనెట్ తమ సభ్యుల ఎంపిక ప్రక్రియలో సంస్కరణలను కోరుతూ గత డిసెంబర్‌లో లిఖిత పూర్వకంగా డిమాండ్ చేసింది. అది ఐఐటి అత్యున్నత పాలక సంస్థ. పరిశోధనా నిపుణులకు ప్రాతినిధ్యం వహించే ఏకైక సంస్థ కూడా. ఇదిలా ఉండగా ఏప్రిల్‌లో ఐఐటి బెనారస్ హిందూ యూనివర్శిటీకి చెందిన– 'మార్పు కోసం విద్యార్థులు' అనే ఒక గ్రూపు తమ విద్యార్థి పార్లమెంటుకు హెచ్చు అధికారాల కోసం ఉద్యమాన్ని చేపట్టనున్నది.

మూడేళ్లుగా ఉద్యమం

విద్యార్థి సంఘం ఎన్నికల ప్రక్రియను అన్ని వర్గాలనూ కలుపుకుపోయేలా సంస్కరించాలని గత మూడేళ్లుగా ఈ గ్రూపు ఆందోళన జరుపుతోంది. అన్ని ఐఐటిల విద్యార్థి

విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్ర భావాలను పెంపొందింపచేయటం, ఐఐటి ఆవరణల్లో ప్రజాస్వామ్యాన్ని నెలకొనేలా చేయటం, పురోగామి దృక్పథంగల రాజకీయాలను ప్రోత్సహించటం ఈ సమన్వయ కర్తలు, సంస్థల విధి. ముంబయి ఐఐటిలో రాజకీయంగా చురుకుగా ఉన్న చాలామంది విద్యార్థులు హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు చెందిన వారు. ఇంతకుముందు వారు చదువుకున్న విద్యాసంస్థల్లో రాజకీయాలలో చురుకుగా పాల్గొన్న అనుభవం కలవారు. ఆయా విద్యాసంస్థల్లో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, కోల్‌కతాలోని సోషల్ సైన్సెస్ అధ్యయనాల కేంద్రం, ముంబయిలోని టాటా సోషల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్ వంటివి ఉన్నాయి. ఖరగ్‌పూర్ ఐఐటిలో విద్యార్థి ఉద్యమకారులంతా ఇంజనీర్లు. ముందుగా వారు ఇతర సంస్థల్లోని విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొంటున్నారు. ఈ విషయంలో ముంబయి ఐఐటి విద్యార్థి సంఘాలను ఆదర్శంగా వారు తీసుకుంటున్నారు.

అయితే ఈ విషయంలో బెనారస్ హిందీ యూనివర్శిటీ, ఐఐటి ధోరణి మాత్రం వేరుగా ఉంది. అక్కడ 'మార్పుకోసం విద్యార్థులు' బృందంలోని చాలామంది ఇంకా ఇంజినీరింగ్ విద్య పూర్తికానివారు. తాము అధ్యాపకుడు, సామాజిక కార్యకర్త సాందీప్ పాండే బోధనలతో స్ఫూర్తి పొందామని వారు చెపుతారు. 2016లో సాందీప్‌ను యాజమాన్యం బర్తరఫ్ చేసింది. మార్పుకోసం అలజడి 2016లోనే బిహెచ్‌యు ఐఐటిల్లో ప్రారంభమైంది. ఆ ఏడాది మెస్ ఛార్జీలు, విద్యార్థి ఫీజులు విపరీతంగా పెంచడంతో విద్యార్థులు తిరగబడ్డారు. ఈ పరిస్థితులు మరింత సంఘటితం కావలసిన అవసరాన్ని విద్యార్థులు గుర్తించేలా చేశాయి. ఐఐటి ఆవరణల్లో విద్యార్థి సంఘాలు మరింత క్రియాశీలకంగా ఉండాలన్న డిమాండ్‌కు ప్రజామద్దతు అంతగా లేదు. ముఖ్యంగా వ్యాపార వర్గాలు భవిష్యత్‌లో తాము ఉద్యోగాలివ్వాల్సిన విద్యార్థులు రాజకీయాల్లో మునిగితేలడాన్ని ప్రోత్సహించదలచుకోలేదు. రాజకీయాల్లో చురుకుగా ఉన్న విద్యార్థులను విచ్ఛిన్నకారులుగా ముద్రవేయడం వ్యాపార కార్పొరేట్ వర్గాలలో మామూలైంది. సహవిద్యార్థులు కూడా రాజకీయాలు పట్టించుకునే విద్యార్థి బృందాలను వెలివేసినట్లు చూస్తాయి. ఐఐటి, ఖరగ్‌పూర్‌లో ఇటువంటి విరుద్ధ ధోరణి మరీ విపరీతంగా ఉంది. ఆ సంస్థ ను జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ, జాదవ్‌పూర్ యూనివర్శిటీలా తయారు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ రెండు యూనివర్శిటీలు విద్యార్థి సంఘాల రాజకీయ క్రియాశీలతకు పేరుబడ్డాయి.

బ్లాక్ బాక్స్ వద్దని డిమాండ్

విద్యార్థి సంస్థలకు ప్రతినిధులను ఎంపిక చేయడంలో 'బ్లాక్ బాక్స్' పద్ధతిని అనుసరిస్తున్నారని స్వర విద్యార్థి బృందం(ముంబయి ఐఐటి) గతనెల అభ్యంతరపెట్టింది. కాబోయే ప్రధాన కార్యదర్శితో యాజమాన్యం రహస్య సమావేశం జరిపి అభ్యర్థుల ఎన్నికల ప్రణాళికలలోని వివిధ అంశాలను రిటర్నింగ్ ఆఫీసర్ సమక్షంలో చర్చిస్తారు. ఈ పద్ధతి వల్ల ఆలోచనాశక్తి, దార్శనికశక్తి, విద్యార్థుల స్వేచ్ఛ హరించుకుపోతాయని స్వర అభ్యంతరపెడుతోంది. ఈ సంస్థలో మరో అపసవ్యం ఏమిటంటే వైదొలగుతున్న సంఘం, రాబోయే కొత్తసంఘం చేయాల్సిన దానిని నిర్దేశిస్తుంది. దీనిని స్వర గట్టిగా వ్యతిరేకిస్తోంది. ఈ అంశంపై మరో విద్యార్థి బృందం 'అంబేద్కర్ పూలే, పెరియార్ స్టడీ సర్కిల్' విడియోని తయారుచేసి విద్యార్థులలో ప్రచారం చేస్తోంది. స్వర ఎన్నికల ప్రణాళిక 30 కాపీలు రూపొందించి విద్యార్థులలో ప్రచారానికి వాడుతోంది. 2015లో ఐఐటిలలో అటెండెన్స్ మార్కింగ్ తప్పనిసరి చేయడంపై విద్యార్థులు నిరసన ప్రదర్శన జరిపినప్పుడు విద్యార్థి పార్లమెంటుకు తమ ప్రతినిధులను విద్యార్థులు ఎన్నుకోవచ్చునని దేశంలోని ఐఐటిల పాలకవర్గాలు ఒక రాయితీని కల్పించాయి. అది నిజరూపం దాలిస్తే 65మంది ఎన్నికైన ప్రతినిధులు విద్యార్థుల పార్లమెంటులో ఉంటారు. ప్రతి ఒక్క బృందం నుంచి నలుగురు, ఐదుగురు చొప్పున ప్రతినిధులు విద్యార్థులకు ఉంటారు. అయితే తుదకు పార్లమెంటు ప్రాతినిధ్యాన్ని నీరు గార్చుస్తూ ఎన్నికల ప్రక్రియను ఖరారు చేయడంతో విద్యార్థి సంఘాలు యాజామాన్యాలకు మొరపెట్టుకునే పద్ధతిని మార్చాలని సంకల్పించాయి.

* శ్రేయారాయ్ చౌదరి

అశేష గిరిజనుల ఆరాధ్య దైవం కురవి వీరన్న



కొలనుపాక కుమార స్వామి,
9963720669

నిత్యపూజలు అందుకుంటు న్న భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి కలియుగ ప్రత్యక్ష దైవం. కోరిన కోర్కెలు తీర్చే భక్తజన బాంధవుడు. కోరుకున్న వారికి కొంగు బంగారం. ఆయురారోగ్యాలు ప్రసాదించే వీరవల్లభుడు. కొంగుచాచి యాచించే భక్తజనులకు సంతాన సాఫల్యాల వరాలు ఇచ్చే కలియుగ కల్పతరువు. అశేష గిరిజనుల ఆరాధ్యదైవం.ఆపదల్లో ఉన్న వారు పిలిస్తే పలికే దైవం. తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన శైవక్షేత్రాలలో ప్రముఖ స్థానం ఆక్రమించిన అత్యంత ప్రాచీన దేవాలయాల్లో మహబూబాబాద్ జిల్లా, కురవి వీరభద్ర స్వామి దేవాలయం ప్రధానమైనది. రమారమి 850 సంవత్సరాల క్రితం చాళుక్యులకు సామంతుడైన భీమరాజు కురవిని రాజధానిగా చేసుకుని పరిపాలించిన కాలంలో ఈ ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరభద్రస్వామి ఆలయం నిర్మించినట్లు చారిత్రక ఆధారాలును బట్టి విశదమవుతుంది. మహోన్నత చరిత్రకలిగిన కురవి వీరభద్రస్వామి దేవాలయం వేంగి చాళుక్యుల అనంతరం కాకతీయ తొలి స్వతంత్ర రాజైన బేతరాజు జోర్ణోద్ధరణ చేయగా, రెండవ బేతరాజు కురవి నగరమున ఆనుకునియున్న పెద్ద తటాకము తవ్వించినట్లు తెలుస్తుంది. రాణి రుద్రమదేవి శ్రీ వీరభద్రస్వామిని దర్శించి ఆశీస్సులు పొందినట్లు మార్కోపోలో రాతలతో తెలుస్తుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండే కాకుండా దక్షిణాది రాష్ట్రాలనుండి భక్తులు ఇప్పటికీ వీరభద్ర స్వామిని దర్శించుకుని వెళుతుంటారు. దక్షిణాదిలో విశిష్ట స్థానం కలిగిన కురవి వీరభద్రస్వామి ఆలయంలో నిత్యపూజలు జరుగుతూనే ఉంటాయి. కురవి వీరన్నను ఇక్కడి గిరిజనులు ప్రీతిపాత్రంగా కొలుస్తారు. గిరిజనులు ఆరాధ్యదైవంగా విలసిల్లుతున్న కురవి వీరన్న అంటే ప్రధానంగా మైదానప్రాంత గిరిజనులకు ఇలవేల్పు.

నాడు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ప్రజానీకం మొక్కని మొక్కులులేవు. చేయని త్యాగాలు లేవు. కొత్తరాష్ట్రం ఏర్పడి, మన పాలన మనం సాగించుకుంటున్న ప్రస్తుత తరుణంలో నాడు తెలంగాణ మొక్కులన్నీ ఒక్కొక్కటిగా తీరుతున్నాయి. ఇందులో భాగంగానే నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు తిరుమలేశునికి, కురవి వీరభద్రస్వామికి శ్రీ భద్రకాళీ దేవి అమ్మవారికి మొక్కులు చెల్లించారు నాడు. ప్రతి ఏడాది మహాశివరాత్రి నాడు కురవి వీరభద్రస్వామి మహాజాతర ప్రారంభమవుతుంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది. కన్నులపండువగా జరిగే కళ్యాణోత్సవానికి లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొంటారు.

2018 ఫిబ్రవరి 13మహాశివరాత్రి పర్వదినం. ఈ దేవాలయంలో భద్రకాళి ఆలయం, మహామండపం, నవగ్రహ మండపము, కళ్యాణకట్ట, పాకశాల, యాగశాల, వాహనశాల, ఈ గ్రామంలో శివాలయం, మహామండపధ్వజం, బలిపీఠం వంటివి ఉన్నాయి.

(నేడు మహాశివరాత్రి సందర్భంగా)

రేడియో ప్రజాదరణ పొందాలి

ఎడిటర్‌కు లేఖ

మన ఇంట్లో అల్మరాలో ఉండే ఓ పెట్టె రేడియో అనుకుంటే పొరపాటు. రేడియో ప్రజలకి అందించిన జ్ఞానాన్ని మరువలేము. 1820వ సం॥నుండి ఎలక్ట్రోమాగ్నెటిక్ తరంగాలపై రకరకాల పరిశోధనలు జరగగా, వాటన్నిటిని ఉపయోగించి 1895వ సం॥లో ఇటలీకి చెందిన 'మార్కొని' రేడియోని కనుగొన్నారు. ఇక ఇండియాలో రేడియో 1923వ సం॥లో 'రేడియో క్లబ్ ఆఫ్ బాంబే' వారి సౌజన్యంతో మొదలై రకరకాల మార్పులతో అభివృద్ధిచెంది సుమారు 245 ఛానల్స్‌కి గాను ఎదిగి ఇంకా పెరిగే స్థాయికి రాబోయే కాలంకి పరుగులు తీస్తున్నది. ప్రస్తుతం మొబైల్ వాడకం కూడా మన దేశంలో ఎక్కువ వున్నది. ఎంటర్‌టైన్‌మెంట్‌కి పెద్దపీట వేసి నడుస్తున్న పలు రేడియో ఛానల్స్ ఇంటర్నెట్‌లో వచ్చే ప్రతి విషయాన్ని ప్రజలకు చెప్పి చైతన్యం తీసుకురావటం శుభసూచకం. ముఖ్యంగా ఇది ఇంటర్నెట్ అందుబాటులో లేనివారికి, పెద్దగా చదువుకోని వారికి బాగా ఉపయోగపడుతుంది. బహుశా ఇలాంటి చర్యల వలనే ఇండియాలో ఎఫ్‌ఎం రేడియో ఇండస్ట్రీ 2019 సం॥కల్లా 656.33 మిలియన్ల అమెరికన్ డాలర్లకి చేరుకోబోతుందని 'ఇండియా ఎఫ్ ఎం రేడియో ఇండస్ట్రీ ఫోర్‌కాస్ట్ ఎండ్ ఆపర్చ్యూనిటీస్– 2019' అనే రిపోర్టు చెపుతుంది. కేవలం సినిమా పాటలు–ముచ్చట్లే కాకుండా విద్యా, వ్యవసాయ, వైద్య అంశాలపై ఇంకా ఎక్కువ దృష్టి సారిస్తే రేడియో అందరి మనస్సుల్లో 'చిరంజీవి'గా ఉంటుంది. రేడియో ప్రజాసమాజానికి ప్రపంచవ్యాప్తంగా చేసిన సహాయానికి ఫిబ్రవరి 13వ తేదీని ప్రపంచ రేడియో దినోత్సవంగా గుర్తించింది. ఆపత్కర పరిస్థితులలో మానవ సమాజాలని అనుసంధానం చేసి అండగా నిలిచిన/నిలుస్తున్న రేడియోకి ఇంకా ప్రజాదరణ ఉంది. అందుకే రేడియో చేస్తున్న సేవలని ఐరాస గుర్తించి ప్రతి సం॥ ఒక్కొక్క నినాదంతో జరుపుకుంటూ వివిధ చైతన్య కార్యక్రమాలని చేస్తుంది. 2018సం॥కి కానూ రేడియో క్రీడలకి ఇచ్చిన ప్రాధాన్యం గుర్తుచేసుకొని క్రీడా ప్రపంచంలో స్త్రీ–పురుష భేదం లేకుండా అందరికి సమాన గౌరవం ఇచ్చి వివిధ సాంప్రదాయ క్రీడలను, వారి వారి సమాజాలకి చైతన్యం ఇచ్చేలా ప్రస్తావించాలని ఐరాస సెక్రటరీ జనరల్–ఆంటోనియా పిలుపునిస్తున్నారు. జనవరిలో భారతదేశంలో ప్రప్రథమ స్పోర్ట్స్ రేడియో 'స్పోర్ట్ ఫ్లాషస్' మొదలవ్వడం క్రీడాభిమానులకి సంతోషకరం! ఇలాగే విద్య, వైద్యం, వ్యవసాయంకి కూడా 24/7రేడియోలు ఉంటే ఆయా రంగాల్లో ఆసక్తిగలవారికి రేడియో ఇండస్ట్రీ సహాయం చేసినట్లవుతుంది.

– డాక్టర్ పోటు భగత్‌కుమార్







ఫిట్‌మీల్స్ మంత్ర

ఉదయం లేచింది మొదలు పడుకునేవరకు ఉరుకులు పరుగులు...అదేంటో తింటానికి కూడా టైం దొరకదు. వంట చేసుకోవడమనేది కూడా చాలా కష్టంగా మారింది. ఇంక బ్యాచిలర్ల బాధ చెప్పనక్కర్లేదు. వెంటనే ఆన్‌లైన్ ఒక్క బటన్ నొక్కి ఫుడ్ ఆర్డర్ ఇచ్చి తెప్పించుకుంటారు. ఇప్పుడు చాలా మంది ఈ మార్గాన్నే అనుసరిస్తున్నారు. దీంతో ఆనక అనారోగ్యం బారిన పడక తప్పడం లేదు. ఎప్పుడో ఒకసారైతే ఫరవా లేదు. అస్తమాటూ బయట ఫుడ్ తినడం వల్ల ఆరోగ్యం పాడవుతుంది...అసలు బయట నుంచి తెప్పించుకునే ఆహారం సరైనదేనా.. శుచీ శుభ్రత కలిగిందా.. పోషక విలువలున్నాయా లేవా..ఇవన్నీ ఆలోచించేదెవరు.. కానీ నగరవాసుల ఆరోగ్యాన్ని గురించి ఆలోచించి, వారి కోసం ఫిట్‌మీల్స్ అనే పేరుతో ఫుడ్‌ను అందిస్తున్నారు జీశాన్ అహ్మద్, అపూర్వరావ్, అమన్‌రాయగురు, భవ్యాంత్‌లు.



హైదరాబాద్ కేంద్రంగా బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌లాంటివి అందిస్తున్నారు. మరి వీరి ఫిట్‌మీల్స్ ప్రత్యేకత ఏంటంటారా.... అంతా సేంద్రియ ఆహారమే. కస్టమర్లకు రుచికరమైన, ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అసలు వీళ్లకు ఇలాంటి ఆలోచన ఎలా వచ్చిందో తెలుసుకుందాం.. వీరంతా చదువు, ఉద్యోగ రీత్యా నగరాల్లో, విదేశాల్లో ఉన్నప్పుడు తిండికి తెగ ఇబ్బంది పడ్డారు. సరిగ్గా వంట రాదు. సమయం ఉండేదికాదు..అందువల్ల బయట నుంచి తెప్పించుకుని తిని అనారోగ్యంపాలయిన సందర్భాలున్నాలున్నట్లు చెబుతున్నారు. సేంద్రియ ఆహారం విలువ తెలుసుకున్నారు. మనమే నగరవాసులకు ఎందుకు అందించకూడదని అనుకొని నలుగురూ కల్సి ఫిట్‌మీల్స్ సంస్థకు శ్రీకారం చుట్టారు.

హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగిన వీరంతా కల్సి రూ. 35లక్షల పెట్టుబడితో 2015లో ఫిట్‌మీల్స్ ఇండియా.కో.ఇన్‌ను ప్రారంభించారు. కూరగాయలు, మాంస ఉత్పత్తులు, ఇతర దినుసుల కోసం స్థానిక వెండర్లు, రైతులతో ఒప్పందం చేసుకున్నారు. దీంతో తక్కువ ధరకు నాణ్యమైన ఉత్పత్తులు లభించేలా ప్రణాళికలు వేసుకున్నారు. వెజ్, నాన్‌వెజ్ రెండూ అందిస్తున్నారు.అంతే కాకుండా ఇండియన్, కాంటినెంటల్, ఇంటర్నేషనల్ వెరైటీలు కూడా ఫిట్‌మీల్స్ ద్వారా అందిస్తున్నారు.

బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌లాంటివి అందిస్తోంది ఈ సంస్థ.


ప్రస్తుతం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సోమాజిగూడ, శ్రీనగర్‌కాలనీ, కొండాపూర్, గచ్చిబౌలి, కృష్ణానగర్‌లలో 8 కిచెన్లను నడుపుతున్నారు. ఇందులో నాలుగు మెయిన్ కిచెన్స్, నాలుగు ఔట్‌లెట్స్ ఉన్నాయి. ఆహారం తయారీ, ప్యాకేజింగ్, డెలివరీ అన్నీ వీళ్లే చూసుకుంటారు. ఐదుగురు షెఫ్‌లున్నారు. రూ. 12 కోట్ల వ్యాపార లక్ష్యంగా పెట్టుకున్నారు. రోజుకు 1500 ఆర్డర్లు వస్తున్నాయని చెబుతున్నారు. ఐటీరంగం, కార్పొరేట్లు, ఎగువ మధ్య తరగతికి చెందినవారు వీరి కస్టమర్లు.





ఈ నేపథ్యంలో సంస్థ కో ఫౌండర్ జీశాన్ అహ్మద్ మాట్లాడుతూ. ..లంచ్ ఆర్డర్లు ఎక్కువగా వస్తుంటాయి. అందులో ఎక్కువ శాతం నాన్‌వెజ్ అడుగుతుంటారు. ప్రస్తుతం మా దగ్గర 64 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. 2016లో రూ. 2.25 కోట్ల టర్నోవర్‌ను సాధించాం. వ్యాపారంలో ఆన్‌లైన్ వాటా 70 శాతం కాగా, ఔట్‌లెట్ల వాటా 30శాతం. బంగళూరు విస్తరణతో రూ. 12 కోట్ల టర్నోవర్‌ను చేరుకుంటామని ధీమాగా చెబుతున్నారు.

ప్రస్తుతం ఫిట్‌మీల్స్‌కి పదివేలమంది కస్టమర్లు ఉన్నారు. ఇందులో వెయ్యి మంది వరకు సబ్‌స్క్రిప్షన్ యూజర్లు. వారం రోజుల సబ్‌స్క్రిప్షన్‌కు రూ. 3,373 చార్జీ వసూలు చేస్తారు. టిఫిన్, లంచ్, డిన్నర్ అన్నీ కస్టమైజ్డ్ రీతిలో ఆర్డరివ్వొచ్చు. త్వరలోనే విశాఖ, రాజమండ్రి, భీమవరంలలో ఫ్రాంచైజీ విధానంలో ఔట్‌లెట్లను ప్రారంభించనున్నారు.





స్టైల్‌కు చిరునామా ...డెనిమ్







డెనిమ్ జాకెట్‌కు ఫ్యాషన్ ప్రపంచంలో ప్రత్యేక స్థానం ఉంది. కాలేజీలకు వెళ్లే అమ్మాయిలు, ఉద్యోగాలు చేసే యువత అంతా డెనిమ్ జాకెట్‌కు ఫిదా అవుతున్నవారే. డెనిమ్ జాకెట్‌ను ఎలా వేసుకుంటే మంచి లుక్ వస్తుందో చెబుతున్నారు ఫ్యాషన్ డిజైనర్లు..

లైట్ కలర్ డెనిమ్ షర్టుపై, డార్క్ కలర్ డెనిమ్ జాకెట్ మంచి స్టైలిష్ లుక్‌నిస్తుంది. దీనిని క్యాజువల్ వేర్‌గా కూడా వేసుకోవచ్చు.

పార్టీలకు వెళ్లేటప్పుడు టైట్ టీషర్టుపై ఆఫ్ డెనిమ్ జాకెట్ అందాన్నిస్తుంది. టీ షర్టు రంగు డెనిమ్ జాకెట్ రంగుకు కాంట్రాస్ట్‌గా ఉండేలా చూసుకోవాలి. వైట్ షర్టుపై స్లీవ్ లెస్ డెనిమ్ జాకెట్ హుందాగా కనిపించేలా చేస్తుంది.

సుఖ నిద్రకు ఆముదం



ఆముదం.. ఇది ఆముదం చెట్టు గింజల నుంచి తీసే తైలం. భారతదేశంలో ఆముదం వినియోగం క్రీ.పూ. 2000 నుంచి ఉంది. వీటిలో తెలుపు, ఎరుపు, పెద్దాముదం అనే మూడు రకాలుంటాయి. ఆరోగ్యాన్ని అందివ్వడంలో మాదెప్పుడూ పైచేయి అన్నట్లుగా ఈ ఆకులు పైకి ఎత్తుకునే ఉంటాయి. వాత రోగాలనూ పోగొట్టడంలో అగ్రస్థానం. గుండె జబ్బులు, విషజ్వరం, కుష్ఠు, దురద, వాపు, నులిపురుగులు, మలమూత్ర సంబంధ సమస్యలను సులువుగా నివారిస్తుంది. శరీరంలో పేరుకుపోయిన విషతుల్యాలను బయటకు పంపడంలో దీని పాత్ర అమోఘం.ఆముదపు ఆకుల రసం పచ్చకామెర్లను నయం చేస్తుంది. చైనీయులు కూడా గాయాలను మాన్పడానికి దీనిని అనేక ఏళ్లుగా ఉపయోగిస్తున్నారు. ఆముదపు ఆకులు రసం తీసి, దానికి అల్లం రసం, నువ్వుల నూనె, అతి మధురం, ఉప్పు కలిపి సన్నని మంటపై మరిగించి వడపోయాలి. ఈ తైలాన్ని చెవిపోటుకు ఉపయోగిస్తే ఫలితం ఉంటుంది. ఆముదపు గింజలు, శొంఠి కలిపి మెత్తగా నూరి, వాటిని చిన్న చిన్న ఉండలుగా తయారుచేసి, రెండు నెలలు పాటు రెండు పూటలా ఒక్కొక్కటి చొప్పున తీసుకుంటే శరీరంపై నల్లటి మచ్చలు తొలగిపోతాయట. ఆముదంలో తాలింపు వేసిన చామదుంపల కూర తింటే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది.

మూత్రపిండాల పనితీరును కూడా ఆముదం మెరుగుపరుస్తుంది. కొద్ది మోతాదులో రాత్రిపూట తీసుకుంటే మూత్ర కోశంలోని రాళ్లు కరిగిపోతాయి. ఆముదం, కొబ్బరి నూనె సమానంగా కలిపి అరికాళ్లకు మర్దన చేస్తే, కాళ్లలో వచ్చే మంటలు త్వరగా తగ్గిపోతాయి. కీళ్ల నొప్పులను నివారణతోపాటు, సుఖనిద్రకు ఆముదం సహాయపడుతుంది.

డ్రెస్‌కు తగ్గట్టు నెయిల్ ఆర్ట్



మేకప్ కిట్‌లో నెయిల్‌పాలిష్‌దే అగ్రస్థానం. ప్రస్తుతం నెయిల్ ఆర్ట్ పేరుతో అమ్మాయిలు గోళ్ల అందాల్ని మరింత మెరుగుపరుచుకుంటున్నారు. ఇందుకు కావాల్సినవి రంగురంగుల నెయిల్ పాలిష్‌లతో పాటు ఒక నెయిల్ రిమూవర్ ఉంటే చాలు. ఎలాంటి ఆర్ట్‌నైనా గోళ్లపై చూసుకోవచ్చు! చూసేవాళ్లు వావ్ అనకమానరు.

మీరు వేసుకున్న డ్రెస్ కలర్‌కు తగ్గట్టుగా గోళ్ల రంగును ఎంచుకుంటే సరిపోతుంది.

ముందుగా నెయిల్స్ శుభ్రం చేసుకుని షేప్ చేసుకోవాలి. తర్వాత నెయిల్స్‌కి వైట్ కలర్ అప్లై చేసుకోవాలి. ఆ తర్వాతనే మీకు నచ్చిన విధంగా డిజైన్ చేసుకోవచ్చు.



రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



మనతెలంగాణ/మంచిర్యాల ప్రతినిధి : రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సిఎం కెసిఆర్ అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటూ 24 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. సోమవారం కన్నెపల్లి మండలంలోని నాయకుని పేట గ్రామంలో 1.60 కోట్ల నిధులు మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్‌కు ఆయన నాయకులతో కలసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రాణహిత చేవెళ్ల కాల్వ కింద ముంపునకు గురవుతున్న కుర్మగూడను అన్ని విధాల ఆదుకొని, ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే గ్రామానికి 20 లక్షలతో రోడ్డు మంజూరు చేయిస్తానన్నారు. అనంతరం వేమనపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామంలో 1.60 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన 33కెవి సబ్‌స్టేషన్ ప్రారంభించారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో డయాలసీస్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సింగాపూర్ పంచాయతీలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మంచిర్యాల ఎంఎల్‌ఎ దివాకర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ వసుంధర, ఎంఎల్‌సి పురాణం సతీష్‌కుమార్, ఎంఎల్‌ఎ దుర్గం చిన్నయ్య, గ్రంథాలయ చైర్మన్ ఆర్. ప్రవీణ్‌లు ఉన్నారు.

క్యాన్సర్ బారిన 15ఏళ్ల లోపు పిల్లలు

మన తెలంగాణ/హైదరాబాద్ : ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ బారిన పడుతున్నవారిలో 15 ఏళ్లలోపు పిల్లలు కూడా ఉంటున్నారని అమెరికన్ అంకాలజీ ఇన్‌స్టిట్యూట్ జోనల్ డైరెక్టర్ నిలేష్ గుప్తా అన్నారు. ఫౌండేషన్ ఆంకాలజీ స్కిల్స్ ఫర్ పీడియాట్రిక్ నర్సెస్ పేరుతో హైదరాబాద్‌లోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్, రెండురోజుల వర్క్‌షాప్ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో క్యాన్సర్ బారిన పడినవారి జీవన రేటు 50 శాతం మాత్రమే ఉండేదని, అందుబాటులోకి వచ్చిన మెరుగైన సదుపాయాలతో పిల్లల్లో ఈ రేటు 80 శాతానికి పెరిగిందన్నారు. హెమటాలజీ, ఆంకాలజీ విభాగాల్లో చికిత్స పొందుతున్న చిన్నారుల సంరక్షణ అవసరాలపై నర్సులకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని ఎలా నిర్వహించాలో ఈ శిక్షణా శిబిరంలో వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరిణత, అమితా టెహ్రాన్ తదిరతులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి టూరిజం బస్సులు


మన తెలంగాణ/హైదరాబాద్: మహాశివరాత్రిని పురస్కరించుకని సోమవారం నుంచి ఈనెల 15 వరకు హైదరాబాద్ నుంచి శ్రీశైలం, వేములవాడ, రామప్ప, కాళేశ్వరంకు తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టిఎస్‌టిడిసి) ప్రత్యేక బస్సు ప్యాకేజిని ప్రకటించింది. హైదరాబాద్– శ్రీశైలంకు ప్యాకేజీలో పెద్దలకు రూ. 1700, పిల్లలకు రూ.1400, హైదరాబాద్– వేములవాడక పెద్దలకు రూ. 700, పిల్లలకు రూ. 600, హైదరాబాద్– రామప్పకు పెద్దకు రూ. వెయ్యి, పిల్లలకు రూ. 8వందలు, హైదరాబాద్ – కాళేశ్వరం పెద్దలకు రూ. వెయ్యి, పిల్లలకు రూ. 800 చెల్లించాలని ఒక ప్రకటనలో తెలిపింది. వివరాలకు సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీసుకు 9848540371/ 040–29801039 సంప్రదించాలని సూచించింది.

19న సామూహిక నిరాహార దీక్షలు



మన తెలంగాణ / హైదరాబాద్ /ముషీరాబాద్ : టిఎస్ ఆర్టీసీలో కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19వ తేదీన అన్ని రీజినల్ కేంద్రాల్లో సామూహిక నిరాహార దీక్షలు జరగనున్నాయని టిఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాబు, రాజిరెడ్డిలు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని యూనియన్ రాష్ట్ర కార్యాలయంAలో నిరాహార దీక్షలకు సంబంధించి వాల్‌పోస్టర్లను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2017 ఏప్రిల్ 1 పే స్కేలును ఇంత వరకు గుర్తింపు సంఘం అమలు చేయించలేకపోయిందని విమర్శించారు. టిఎస్ ఆర్టీసీ కార్మికులకు 62 శాతం ఫిట్‌మెంట్‌తో వేతన సవరణ జరగాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని గత రెండు సంవత్సరాలుగా ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేస్తున్నా, ప్రభుత్వం స్పందించడంలేదని ధ్వజమెత్తారు. జరగబోయే ఎన్నికల్లో ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్‌ను గెలిపిస్తే తప్పకుండా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే కార్యక్రమాన్ని చేపడుతుందని కార్మికులకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లో ఆర్టీసికి 1500 కోట్ల రూపాయిలు ప్రొవిజన్ పెట్టాలన్నారు. ఆర్టీసీకి ప్రభుత్వం గతంలో ప్రకటించిన బడ్జెట్ మొత్తం రూ.1226 కోట్లు వెంటనే విడుదల చేసి ఆర్టీసీని ఆదుకోవాలన్నారు. సకల జనుల సమ్మెకు వేతనంతో కూడిన సెలవును ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెట్రోలు, డీజిల్‌ను జిఎస్‌టి పరిధిలోకి తీసుకురావాలని, అలా చేయడం వల్ల ఆర్టీసీ రూ.600 కోట్లు ఆదాయాన్ని సమకూర్చుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, కార్యదర్శులు గోపాల్, సిహెచ్.నర్సయ్య, కాళిదాస్, సాయిరెడ్డి, సహాయ కార్యదర్శి ఆంజనేయులు, రీజినల్ కార్యదర్శి పాపయ్యగౌడ్‌లున్నారు.

ప్రాజెక్టులను సందర్శించిన వేలాది మంది రైతులు



మన తెలంగాణ/కరీంనగర్ టౌన్ : కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో నిర్మిస్తున్న ప్రాజెక్టులను సందర్శించేందుకు సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గం నుండి 2000 మంది రైతులు, నేతలు తరలి వెళ్లి సందర్శించారు. టిఆర్‌ఎస్ నాయకులు, రైతులు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ నివాసం నుండి మంత్రిని కలిసిన అనంతరం **30** బస్సులు, 250 కార్లలో తరలి వెళ్లి, మేడిగడ్డ, అన్నారం, వన్నెపల్లి, సుందిళ్ళ ప్రాజెక్టులను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాగు, సాగు నీరుకు భవిష్యత్‌లో కొరత ఉండదన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంతో హుస్నాబాద్‌లోని గౌరవెల్లి ప్రాజెక్టుకు కూడా నీరందుతుందని తెలిపారు.దీని ద్వారా హుస్నాబాద్ ప్రాంతం అంతా సశ్యశామలం అవుతుందన్నారు. ప్రాజెక్టు సందర్శనకు ఎంపి వినోద్ కుమార్ ప్రోత్సాహం ఉందని, ఇందుకు మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్, ఎంపి వినోద్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీష్‌కుమార్, కిమ్స్ విద్యా సంస్థల చైర్మన్ పేర్యాల రవీందర్‌రావు నాయకత్వం వహించారు.

20న దక్షిణాది రాష్ట్రాల మంత్రుల భేటీ


మన తెలంగాణ/హైదరాబాద్: దక్షిణాది రాష్ట్రాల నీటిపారుదల శాఖ మంత్రుల సమావేశం ఫిబ్రవరి 20న హైదరాబాద్‌లో జరగనుంది. ఈ సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాల మంత్రులు పాల్గొంటారు. నగరంలోని తాజ్ వివంత హోటల్‌లో ఈ సమావేశం జరుగనున్నట్లు తెలిసింది.

దివ్యాంగ అభ్యర్థులకు వైద్య పరీక్షలు

మన తెలంగాణ / హైదరాబాద్ : వివిధ శాఖల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకునే దివ్యాంగ అభ్యర్థులకు వైద్య పరీక్షలను నిర్వహించడానికి పబ్లిక్ సర్వీస్ కమిషన్ తేదీలను ప్రకటించింది. వినికిడి లోపం ఉన్న అభ్యర్థులకు ఈ నెల 14వ తేదీన కోఠిలోని ప్రభుత్వ ఇన్‌ఎన్‌టి ఆసుపత్రిలో, శారీరక వికలాంగులకు ఈ నెల 15వ తేదీన ఉస్మానియా జనరల్ ఆసుపత్రి (రూ. 507, పాత భవనం)లో, అంధులకు ఈ నెల 16వ తేదీన సరోజినీ దేవి కంటి ఆసుపత్రి (మసాబ్‌టాంక్)లో ఉదయం 9.00 గంటల నుంచి వైద్య పరీక్షలు జరుగుతాయని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఒక ప్రకటనలో పేర్కొనింది.

20 మందికి డిప్యూటీ కలెక్టర్లకు పదోన్నతి

మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న ఇరవై మంది డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. వారి హోదాకు పదోన్నతి లభించినా యధావిధిగా వారు ఇప్పుడు నిర్వర్తిస్తున్న విధుల్లోనే కొనసాగుతారని ఆ ఉత్తర్వుల్లో రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తివారీ స్పష్టం చేశారు. భూ పరిపాలన చీఫ్ కమిషనర్ సిఫారసుల , ప్రభుత్వం ఈ మేరకు 20 మందికి పదోన్నతులు కల్పించాలని నిర్ణయించిందని, వారిపై ఏవైనా కేసులు కోర్టుల్లో విచారణలో ఉన్నట్లయితే వాటిపై వెలువడే తీర్పుకు లోబడి పదోన్నతులు ఉంటాయని తివారీ స్పష్టం చేశారు.





దేశ అంతర్గత భద్రతను కాపాడడంలో పోలీసు జాగిలాల పాత్ర కీలకంగా మారిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషి పేర్కొన్నారు. మొయినాబాద్‌లోని పోలీసు జాగిలాల శిక్షణ కేంద్రంలో 92 మంది హ్యాండ్లర్స్, 72 పోలీసు జాగిలాలు శిక్షణ ముగింపును పురస్కరించుకుని సోమవారం పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్.కె.జోషి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీసు జాగిలాలు కూడా ఉత్తమ శిక్షణ పొందడం గమనార్హమన్నారు. డిజిపి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ నేరాలను నివారణలో, దర్యాప్తులో పోలీసు జాగిలాల పాత్ర కీలకమైందన్నారు. నేరరహిత రాష్ట్రంగా మార్చేందుకు పోలీసు జాగిలాలు కూడా తమ వంతు పాత్రను పోషిస్తున్నాయన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు జాగిలాలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నవీన్‌చంద్, బి.మల్లారెడ్డి, రామకృష్ణ, పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్‌లు పాల్గొన్నారు.

– మన తెలంగాణ/హైదరాబాద్

సమీకృత సమాచార వ్యవస్థకు శ్రీకారం?

• సచివాలయంలోనే పర్యవేక్షణా కేంద్రం! • నేడో రేపో ప్రభుత్వ ఉత్తర్వులు

మన తెలంగాణ / హైదరాబాద్ : ప్రగతి భవన్ నుంచి నేరుగా గ్రామాలను అనుసంధానం చేసే సమీకృత సమాచార వ్యవస్థకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఒకవైపు కంప్యూటర్లు,మరోవైపు మొబైల్ ఫోన్లను నిరంతర సమాచార స్రవంతికి వినియోగించే సమీకృత వ్యవస్థకు అవసరమైన కంట్రోల్ కేంద్రం సచివాలయంలో ఏర్పాటుకానుంది. వివిధ శాఖల అధికారులు (హెచ్‌ఓడి), జిల్లా అధికారులకు ప్రభుత్వం త్వరలో స్మార్ట్‌ఫోన్‌లతో పాటు మొబైల్ నెంబర్లను (7997959 సిరీస్‌తో) అందించనుంది. ప్రైవేటు మొబైల్ ఆపరేటర్‌తో ఇప్పటికే సంప్రదింపులు జరిపిన ప్రధాన కార్యదర్శి ఒకటి రెండు రోజుల్లో ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేయనున్నారు. సమీక్షా సమావేశాల సందర్భంగా జిల్లాల నుంచి, ఆయా విభాగాల నుంచి సమాచారం తెప్పించుకోవడంAలో ఉన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు కంట్రోల్ కేంద్రంలోనే సమాచారాన్ని నిక్షిప్తం చేసే నూతన వ్యవస్థను రూపొందించడం ఈ కొత్త విధానం ప్రత్యేకత. ప్రస్తుతం సాగునీటిపారుదల శాఖలో అమలవుతున్న మొబైల్ వాట్సప్ విధానాన్ని ఇకపైన అన్ని శాఖల్లోనూ అమలుచేయాలని సిఎస్ భావిస్తున్నారు. నిర్దిష్టంగా ఒక పథకం అమలు ఏ తీరులో ఉంది, పనులు ఏ స్థాయిలో ఉన్నాయి తదితరాలను తెలుసుకోవడం ద్వారా వాటిని సకాలంలో లక్ష్యం మేరకు పూర్తి చేయడానికి వెంటవెంటనే చర్యలు తీసుకోడానికి ఈ నూతన వ్యవస్థ ఉపకరిస్తుందని సిఎస్ భావిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనులను, సహకార మార్కెటింగ్ విధానాన్ని ప్రస్తుతం మంత్రి హరీశ్‌రావు మొబైల్ ద్వారానే పర్యవేక్షిస్తున్న తరహాలో అన్ని శాఖల్లోనూ ఇది అమలయ్యేలా ప్రభుత్వం అడుగులేస్తోంది. సచివాలయంలో ఏర్పాటుచేయనున్న కంట్రోల్ కేంద్రంపై ఇప్పటికే సాధారణ పరిపాలన శాఖ అధికారులు పరిశీలించారు. పోలీసు విభాగంలో పనిచేస్తున్న కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. సచివాలయంలో కూర్చునే జిల్లాల్లో పరిపాలనను పరిశీలించి పర్యవేక్షించే వీలు కలుగుతుందని ఉన్నతాధికారి ఒకరు వ్యాఖ్యానించారు. ఏదైనా అంశంపై సిఎం సమీక్ష చేయాలనుకున్నా, వివరాలు తెలుసుకోవాలనుకున్నా అధికారుల్ని పిలవకుండానే ఈ కేంద్రం ద్వారా తాజా సమాచారాన్ని తెలుసుకోవడం, తగిన సలహాలు, సూచనలను సంబంధిత అధికారులకు మొబైల్ ద్వారానే చేరవేయడం వీలవుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని సమాచారం, గణాంకాలు, పథకాల అమలు తదితర వివరాలన్నీ సచివాలయంలోని కేంద్రం నుంచే సిఎం తెప్పించుకుని ప్రగతిభవన్‌లోనే సమీక్షించే వీలు కలుగుతుందన్నారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలై ఫలాలు ప్రజలకు చేరడంపై ప్రభుత్వం దృష్టి సారించడంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించి సమయాన్ని సద్వినియోగం చేసుకోవడంలో భాగంగా ఈ నూతన వ్యవస్థకు శ్రీకారం చుడుతోంది. ఇకపైన ప్రభుత్వ ఉన్నతాధికారులకు అధికారిక సమాచారం కోసం కొత్త మొబైల్ నెంబర్లు ఉనికిలోకి రానున్నాయి.

మంత్రి లక్ష్మారెడ్డిని కలిసిన ఫార్మా డి విద్యార్థులు

మన తెలంగాణ / హైదరాబాద్ : ఫార్మా డి కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు సోమవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డిని సచివాయంలో కలిశారు. కోర్సును పూర్తి చేసిన తమకు సరైన ఉద్యోగవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తమ ఉద్యోగాల కల్పన విషయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి నిర్ధిష్టమైన గడువును విధించి తమకు న్యాయం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఫార్మా డి విద్యార్థుల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారు. దీనికి స్పందించిన మంత్రి కమిటి నివేదికను త్వరలో తెప్పించుకొని న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సిఎం చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

ఎలెక్షన్ వాచ్(ఎన్ఇడబ్ల్యు) విశ్లేషించాయి. ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందు వారు తాజాగా దాఖలు చేసిన అఫిడవిట్లు ఉన్నాయి. 'రాష్ట్ర అసెంబ్లీలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన మొత్తం 31 మంది ముఖ్యమంత్రుల అఫిడవిట్లు విశ్లేషించినప్పుడు వారిలో 11 మంది(35 శాతం) తమపై క్రిమినల్ కేసులున్నాయని స్వయంగా ప్రకటించారు' అని ఎడిఆర్ తన నివేదికలో పేర్కొంది. ఇంకా 26 శాతం మంది సిఎంలు తమపై హత్య, హత్యాయత్నం, మోసం, దగా వంటి తీవ్ర క్రిమినల్ కేసులున్నాయని ప్రకటించారు. ఆసక్తికర విషయమేమిటంటే దాదాపు 25 మంది సిఎంలు(81 శాతం) కోటీశ్వరులు. వారిలో ఇద్దరికి రూ. 100 కోట్లకుపైగా ఆస్తులున్నాయి. ముఖ్యమంత్రుల ఆస్తుల విలువ సగటు రూ. 16.18 కోట్లు.

ముఖ్యమంత్రుల్లో అత్యధిక సంపన్నుడుగా ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడున్నాడని ఆ నివేదిక పేర్కొంది. ఆయన తన ఆస్తులను రూ. 177 కోట్లని ప్రకటించుకున్నారు. తర్వాత స్థానంలో అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పేమ ఖండు(రూ. 129 కోట్లు), పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ (రూ. 48 కోట్లు) ఉన్నారు. కాగా అత్యంత తక్కువ విలువ ఆస్తులను ప్రకటించినవారిలో త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్(రూ. 27 లక్షలు), పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ(రూ. 30 లక్షలు), జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ(రూ. 56 లక్షలు) ఉన్నారు. విద్యాపరంగా చూసినప్పుడు 31 మంది ముఖ్యమంత్రుల్లో 10 శాతం మంది ఇంటర్మీడియట్ పాసైనవారు, 39 శాతం మంది గ్రాడ్యుయేట్లు, 16 శాతం మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు, 3 శాతం మంది డాక్టరేట్లు ఉన్నారు.

టీచర్ పోస్టుల దరఖాస్తుల్లో మార్పుచేర్పులకు మరో అవకాశం

మన తెలంగాణ/హైదరాబాద్: స్కూల్ అసిస్టెంట్లు, సెకెండరీ గ్రేడ్ టీచర్లు, భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తులకు చేస్తున్న అభ్యర్థుల వివరాల్లో మార్పుచేర్పులకు టిఎస్‌పిఎస్‌సి ఒక అవకాశాన్ని ఇచ్చింది. గతంలో ఇచ్చిన వివరాల్లో తప్పులను ఈ నెల 15వ తేదీ లోపు సరిచేసుకోవాలని సూచించింది. ఇప్పటికే రెండు సార్లు ఎడిట్ ఆప్షన్ ఇచ్చామని, ఇంకా కొంత మంది వివరాలు సరిచేసుకోకపోడంతో చివరిసారిగా అవకాశం ఇస్తున్నామని కమిషన్ కార్యదర్శి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గురుకుల విద్యాలయాల్లో పోస్టుల భర్తీ పరీక్షలు వాయిదా...

గురుకుల విద్యాలయాల సంస్థలో పోస్టుల భర్తీA పరీక్షలు వాయిదా పడ్డాయి. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఇచ్చిన జాబితాలో కొన్ని తప్పులు గుర్తించామని, దీంతో మెయిన్స్ సెలక్షన్ లిస్టు (1:15)ను మరోమారు పరిశీలించాల్సి ఉంటుందని టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి పేర్కొన్నారు. జూనియర్, డిగ్రీ లెక్చరర్లు, లైబ్రేరి యన్లు, ప్రిన్సిపాళ్లు, పిజికల్ డైరెక్టర్లు, తదితర పోస్టుల ఎంపిక కోసం ఈ నెల 19 నుంచి 23వరకు పరీక్షలు జరగాల్సి ఉంది. పరీక్షలు నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని కార్యదర్శి తెలిపారు.

ఇంజిన్ల తయారీ కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఏవియేషన్ రంగంలో స్కిల్ అకాడమి, నిపుణులను తయారు చేయాల్సిన అవసరం ఉందని కెటిఆర్ అభిప్రాయపడ్డారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఈ కేంద్రం ద్వారా జిఈ నుండి అత్యాధునిక సాంకేతికతలను జోడించి ఏరో ఇంజిన్ విడి భాగాలను జెట్ , సిఎఫ్ఎం లీప్ ఇంజన్ కోసం తయారు చేయనున్నారు. జిఈ ఏవియేషన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ మధ్య 2017లో జరిగిన ఒప్పందంలో భాగంగా ఈ కేంద్రం ఏర్పాటు కానుంది.

ఎయిర్‌క్రాఫ్ట్ విడి భాగాల తయారీ, అసెంబ్లింగ్, వివిధ విభాగాల పనితీరును నిర్వహించడం వంటికి ఈ కేంద్రం ద్వారా చేయనున్నారు. అనంతరం జిఈ సౌత్ అధ్యక్షుడు విశాల్ వాన్చూ మాట్లాడుతూ ఈ రెండు కంపెనీల మధ్యన భాగస్వామ్యం ద్వారా భారతీయ విమానయాన, రక్షణ రంగ పరిశ్రమ కోసం తమ సహకారం అందించనున్నామన్నారు.

చెల్లించుకోక తప్పదు

(మొదటిపేజీ తరువాయి)

నిరంతర ప్రక్రియ అని మంత్రి తెలిపారు. సంజువాన్ ఉగ్రదాడిలో ఒక పౌరుడు సహా ఆరుగురు మృతి చెందారని, ముగ్గురు ఉగ్రవాదులను ఆర్మీ మట్టుబెట్టిందని చెప్పారు. దాడుల్లో నాలుగో ఉగ్రవాది కూడా ఉన్నట్టు వార్తలు వచ్చాయన్నారు. అయితే అతను ఉగ్రవాదులకు మార్గం చూపించి ఉండవచ్చని, ఆర్మీ క్యాంపులోకి ప్రవేశించ లేదని తెలిపారు.

అధునాతన భవనంలోకి బాలానగర్ మహేశ్ బ్యాంక్ శాఖ

మన తెలంగాణ /హైదరాబాద్ : నవీన సాంకేతిక ఉత్పత్తులతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రాజస్థాన్ రాష్ట్రాలలో 45 శాఖలతో విస్తరించిన మహేశ్ కో– ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ హైదరాబాద్‌లో బాలానగర్ శాఖను అధునాతన భవనంలోకి మార్చింది. ఇందులోనే ఏటిఎం కేంద్రాన్ని కూడా మహేశ్ బ్యాంక్ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా బ్యాంక్ నూతన భవన సముదాయాన్ని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, కూకట్ పల్లి ఎంఎల్‌ఎ ఎం కృష్ణారావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పి. సతీష్ బాబు, బ్యాంక్ ఛైర్మన్ పురుషోత్తమ్ మంథానా తదితరులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఛైర్మన్ పురుషోత్తమ్ మంథానా మాట్లాడుతూ అన్ని వర్గాల ఆర్థిక అవసరాలను తీర్చడంలో మహేశ్ బ్యాంక్ ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఛైర్మన్ ఎమిరేటస్ రమేష్ కుమార్ బంగ్, వైస్ ఛైర్మన్ రామ్‌పాల్ అట్టల్, ఎండి, సిఈవో ఉమేష్ చంద్ ఆసావా, ఇతర డైరెక్టర్లు , ఉన్నతాధికారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

భూగర్భజల అదృశ్యం



(మొదటిపేజీ తరువాయి)

సరఫరాతో ఎక్కువ సమయం మోటార్లను నడిపించాల్సి వస్తోందని, దీనివల్ల అంతంత మాత్రంగా ఉన్న భూగర్భ జలాలు గణనీయంగా తగ్గిపోతున్నాయన్నారు. ప్రతి ఏటా కేవలం మూడు నెలల పాటు కురిసే వర్షంతోనే భూగర్భ జలం పెరగాల్సి ఉందని, మిగిలిన తొమ్మిది నెలలు వాడుకోవాల్సిన ఈ నీటిని నిరంతర విద్యుత్‌తో స్వల్పకాలంలోనే వాడేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇప్పటికే వెయ్యి అడుగుల లోతుకు జలమట్టం పడిపోయిందని వివరించారు. రెండు నెలల నిరంతర విద్యుత్ సరఫరాతోనే పలు ప్రాంతాల్లో భూగర్భజలాలు పడిపోయాయని రైతులు ఆందోళనతో ఉన్నారని గుర్తుచేశారు. విద్యుత్ టవర్ల నిర్మాణం కోసం తీసుకున్న భూమికి రైతులకు సకాలంలో సరైన తీరులో నష్టపరిహారం ఇవ్వడం లేదని, గతంలో ఏ కలెక్టర్ కూడా ఆదేశాలను పకడ్బందీగా అమలుచేయలేదని ఆరోపించారు. సాగునీటిపారుదల శాఖ ప్రతినిధి బల్వంత్ జోషి మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే, మెట్రో రైలు కంటే కూడా డిస్కంలు ఎక్కువ చార్జీలు వసూలుకు ప్రతిపాదించాయని, బంగారు తెలంగాణ సాధనలో ఆయకట్టు పెంపు, తాగు, సాగునీరు, పారిశ్రామిక అవసరాలకు నీరివ్వడానికే ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తున్నదని స్పష్టం చేశారు. రైతు సంఘాల నేతలు దొంతి నర్సింహారెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాణిక్‌రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు మాట్లాడుతూ వ్యవసాయ పంపుసెట్ కనెక్షన్లకు, విద్యుత్ లైన్ల నిర్మాణానికి, సర్వీస్ కనెక్షన్ ఇవ్వడానికి, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, మరమ్మత్తులకు క్షేత్రస్థాయిలో సిబ్బందికి లంచాలు ఇస్తే తప్ప పనులు జరగడంలేదని ఆరోపించారు.

ఇఆర్‌సి చైర్మన్ ఇస్మాయిల్ అలీఖాన్, సభ్యులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన విచారణలో దక్షిణ డిస్కమ్ సిఎండి జి. రఘుమారెడ్డి తమ అవసరాలు, టారిఫ్ ప్రతిపాదనలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించారు. డిస్కంకు రూ.23,519 కోట్ల ఆదాయం కావాలని, ప్రస్తుత టారిఫ్‌తో రూ.18,504 కోట్లు మాత్రమే వస్తుందని, మొత్తంగా రూ.4,222 కోట్లు లోటు ఉందని వివరించారు. సగటున ఒక్కో యూనిట్‌కు రూ.4.37 ఖర్చుతో 42,193 మిలియన్ యూనిట్ల విద్యుత్‌కు రూ.18,433 కోట్లు వెచ్చించాల్సి వస్తోందని పేర్కొన్నారు.

24 గంటల కరెంటు ఇస్తున్నప్పటికీ రైతులు వారికి అవసరమున్నప్పుడే వాడుకోవాలని, అప్పుడే భూగర్భ జలాలను పదికాలాల పాటు నిలుపుకోగలమని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్లు గతంకంటే తగ్గాయని స్పష్టం చేశారు. ఫ్యాప్సీ ప్రతినిధి సుజాత మాట్లాడుతూ చార్జీలు పెంచకుండా డిస్కంల ప్రతిపాదిత రూ.9,000 కోట్ల లోటును ఎలా పూడుస్తారని ప్రశ్నించారు. తప్పుడు లెక్కలతో మాయ చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ కొనుగోలు, సౌర, పవన విద్యుత్, నిర్వహణ వ్యయం, క్రాస్ సబ్సిడీ సర్‌చార్జీల, ఇతరత్రా వివరాలెందుకు ఇవ్వడం లేదని, జెన్‌కో స్టేషన్లు బ్యాక్ డౌన్ చేస్తే, దాని ఖర్చు ఎవరు భరించాలని నిలదీశారు. గత సంవత్సరం రూ.4777 కోట్ల మేర సబ్సిడీ ఇచ్చామని చెప్పారేతప్ప వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఎంతిస్తారో ఇఆర్‌సి అధికారులు ఈ బహిరంగ విచారణలో స్పష్టమైన హామీ ఇవ్వలేదు.

సమగ్ర నేర సర్వే వద్దు

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయం తీసుకోలేదని, త్వరలో నిర్ణయం తీసుకుని తెలియజేస్తామని హైకోర్టుకు వివరించారు. నేరస్థుల డేటా తప్పుదారి పడితే ఎవరైనా తమను ఆశ్రయించవచ్చని హైకోర్టు వెల్లడించింది. కాగా ఇప్పటికే రాష్ట్ర పోలీసులు లక్షకుపైగా నేరస్థుల వివరాలను సమగ్ర సర్వేలో సేకరించారు.

దద్దరిల్లిన ఎఒబి!

(మొదటిపేజీ తరువాయి)

కూడా రప్పించినట్లు తెలిపారు. సరిగ్గా 16 నెలల క్రితం (అక్టోబర్ 24, 2016) ఇదే ఏరియాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 24 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత ఆర్కే తప్పించుకున్నా ఆయన కుమారుడు పృథ్వీ అలియాస్ మున్నా మాత్రం మృతిచెందాడు. పోలీసుల కాల్పుల్లో ఆర్కే తప్పించుకోవడం ఇది మూడోసారి.

మేనేజర్, సూపర్‌వైజర్ల వేధింపులతో యువకుడి ఆత్మహత్య



మన తెలంగాణ/ శామీర్‌పేట(మేడ్చల్ జిల్లా) : ఓ యువకుడిని వేధింపులకు గురిచేసిన మైక్రో బయాలజీ కంపెనీ మేనేజర్, సూపర్‌వైజర్‌లను కఠినంగా శిక్షించాలని మృతుడి బంధువులు సోమవారం కంపెనీ ఎదుట ధర్నాకు దిగారు. సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం, కాశిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కరుణాకర్ (28) పిజీ విద్యను పూర్తి చేశాడు. మండలంలోని బయోటెక్ పార్క్‌లోని బిఈ కంపెనీలో ఎగ్జిక్యూటీవ్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. బిఈ కంపెనీ మేనేజర్ సిహెచ్ చంద్రశేఖర్, సూపర్‌వైజర్లు కుమార్ రాజా, శ్రీకాంత్‌లు వేధింపులకు గురి చేయడంతోనే మృతి చెందినట్లు కరుణాకర్ సూసైడ్ నోట్ వ్రాసి నగరంలో ఉంటున్న తన గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న కాశిరెడ్డిపల్లి గ్రామస్తులు మండల పరిధిలోని బిఈ కంపనీ గేటు వద్ద ధర్నా చేపట్టారు. కరుణాకర్ మృతికి కారణం అయినవారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కంపెనీ యాజమాన్యం రావాలని భీష్మించుక కూర్చోవడంతో శామీర్‌పేట పోలీసులు అక్కడికి చేరుకొని మృతుడి బంధువులను సముదాయించారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మెలుగు జడ్పిటిసి సింగం సత్తయ్యలు కంపెనీ అధికారులతో మాట్లాడగా యాజమాన్యం ఢిల్లీకి వెళ్లడంతో రెండు రోజుల సమయం పడుతుందని, వారు వచ్చాక చర్చించి మృతుడికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



వచ్చే ఎన్నికల్లో ఎంపిగా పోటీ చేస్తా

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం : కోమటిరెడ్డి

మనతెలంగాణ/ వేములపల్లి: 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, తాను నల్లగొండ పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేస్తానని నల్లగొండ శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. పార్టీ భారీ మెజార్టీతో గెలవడంతో పాటు, ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ దొరల పాలన సాగుతుందన్నారు. అధికారంలోకి రాకముందు లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి నేడు నిరుద్యోగులకు నిరాశ మిగిల్చారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకొస్తే ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేకనే బొడ్డుపల్లి శ్రీనివాస్‌ను దారుణంగా హత్య చేయడం జరిగిందని, దానికి పోలీసులు అధికార పార్టీ నాయకులకు బంట్రోతులుగా మారారన్నారు. అనంతరం మండల పరిధిలోని అన్నపురెడ్డిగూడెం, శెట్టిపాలెం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కటికం సత్తయ్యగౌడ్, గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, స్కైలాబ్‌నాయక్ పాల్గొన్నారు.

కత్తులతో యువకుడిపై దాడి

నలుగురిపై కేసునమోదు

మనతెలంగాణ/ నిడమనూరు (నల్లగొండ జిల్లా) : నిడమనూరు మండలం తుమ్మడం గ్రామశివారులో పేర్ల కుమార్(22)అలియాస్ రామలింగంపై నలుగురు వ్యక్తులు కత్తులతో దాడి చేసిన సంఘటన ఆదివారం అర్థరాత్రి తుమ్మడం గ్రామంలో చోటు చేసుకుంది. పేర్ల కుమార్ (ఆలియాస్ రామలింగం)కి అదే గ్రామానికి చెందిన కందుకూరి విఘ్నేశ్, సిద్దపంగు సైదులు, మాతంగి నాగయ్య, మెతరి కోటేష్‌లుతో గత కోద్ది రోజులుగా కొద్దిపాటి తగాద జరుగుతోంది. దీంతో పేర్ల కుమార్‌పై కక్ష్య పెంచుకొని ఆదివారం రాత్రి ఘర్షణకు దిగారు.

‘స్వచ్ఛ సర్వేక్షణ్’ గిన్నిస్ రికార్డు

- రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ
- మూడు నిమిషాల పాటు రోడ్లను ఊడ్చిన 15,320 మంది విద్యార్థులు
- స్వచ్ఛ భారత్ కంటే ముందే స్వచ్ఛ హైదరాబాద్‌కు సిఎం కెసిఆర్ శ్రీకారం : మంత్రి కెటిఆర్





మన తెలంగాణ / ముషీరాబాద్: హైదరాబాద్ నగరంలోని రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛ సర్వే క్షణ్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులోకి ఎక్కింది. ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంనగర్ డివిజన్‌లో సోమవారం ఉదయం వీఎస్టీ చౌరస్తా నుంచి బాగ్‌లింగంపల్లి అంబేద్కర్ కాలేజీ మీదుగా సుందరయ్యపార్కు వరకూ 15 వేల 320 మంది విద్యార్థులతో పాటు కార్మికులు, ఉద్యోగులు, బస్తీవాసులు తరలివచ్చారు. ఈ సందర్భంగా మూడు నిమిషాల పాటు రోడ్లను ఊడ్చి గిన్నిస్ రికార్డును నమోదుతో పాటు హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, యూనివర్శిల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ రెండు సాధించారు. గతేడాది గుజరాత్‌లోని వడోదర మున్సిపాలిటీలో 5,058 మందితో రోడ్లు ఊడ్చి గిన్నిస్ రికార్డు సాధించిన సంగతి తెలిసిందే. రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ గుజరాత్ వడోదర రికార్డును బద్దలు కొట్టింది. రాంనగర్‌లోని 32 విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ఈ భారీ ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, నగర పురపాలక, ఐటి మంత్రి కె.టి.రామారావు, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ కాలేజీ ప్రాంగణంలో భారీ సభ నిర్వహించారు. ఈ సభలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ స్వచ్ఛ త విషయంలో హైదరాబాద్ మహా నగరాన్ని జాతీయ స్థా యిలో అగ్రస్థానంలో ఉంచుదామన్నారు. ప్రజల సహకా రం ఉంటే ఏదైనా సార్థకమవుతుందన్నారు. 2017లో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భారత్ వ్యాప్తంగా మెట్రో నగరాల్లో హైదరాబాద్‌కు అగ్రస్థానం దక్కిందని గుర్తు చేశారు. స్వచ్ఛ భారత్ ప్రారంభం కంటే ముందే సీఎం కేసిఆర్ స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల శక్తి హైదరాబాద్ స్వచ్ఛత కోసం ఉపయోగపడాలని, అందరూ సహకరించాలని కోరారు. జిహెచ్ఎంసి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 22వ తేదీ వరకూ ఢిల్లీ నుంచి వచ్చే బృందం అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వాలన్నారు. 1969 నెంబర్‌కు మిస్ కాల్ చేస్తే, అరగంటలోపు వచ్చే ఫోన్‌లో ఆరు ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇచ్చి, హైదరాబాద్‌ను నెంబర్ వన్‌గా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అరోరా కాలేజీ నుంచి సుమారు 4 వేల మంది విద్యార్థులు హాజరు కాగా, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రతినిధి లక్ష్మి రెడ్డి స్వచ్ఛ సర్వేక్షణ్‌పై వీడియోలు, ఫొటోలను పరిశీలించారు. సినీ నటుడు శ్రీధర్‌రావుతో పాటు టీఆర్ఎస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కౌలు రైతు ఆత్మహత్య

మన తెలంగాణ / నార్నూర్ (అదిలాబాద్ జిల్లా) : నార్నూర్ మండలంలోని మహగావ్ గ్రామానికి చెందిన రాథోడ్ మురారి(50) అదే గ్రామంలో 7 ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి పంట సాగు చేసుకుంటున్నాడు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో పంట పండక పోవడంతో తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలనే దిగులుతో కుటుంబ పోషణ భారంగా మారి, ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై కృష్ణకుమార్ తెలిపారు. కాగా మృతునికి భార్య, ఆరుగురు ఆడ పిల్లలున్నారు. భార్య లలిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పురుగుల మందుతాగి మరోకరు



మన తెలంగాణ/ సంస్థాన్ నారాయణపురం (యాదాద్రి జిల్లా) : పురుగుల మందు తాగి కౌలు రైతు మృతి చెందిన సంఘటన సోమవారం నారాయణపురం మండలం రాజన్నబావి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాజన్నబావి గ్రామానికి చెందిన పచ్చిపాల మహేశ్(35) తన గ్రామ శివారులో తనకు గల 5 ఎకరాలకు బదులు మరొక 15 ఎకరాలు కౌలుకు తీసుకొని అందులో పత్తిపంట వేశాడు. తీరా పంట చేతికొచ్చే సమయాని కి బొంతుపురుగు తగిలి పంటంతా పాడై దిగుబడి తగ్గింది. తాను తెచ్చిన అప్పులు తీర్చలేక తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి చనిపోయాడని పోలీసులు తెలిపారు. మృతునికి భా ర్య, ముగ్గురు కుమారులు. పోలీసులు కేసు నమో దు చేసుకొని పోస్టుమార్టన్ నిమిత్తం మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

భారత్‌కు లక్షల కోట్ల పెట్టుబడులు

- మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు



మనతెలంగాణ/ సిరిసిల్ల: భారతదేశ యువత తమపై తాము నమ్మకాన్ని పెంచుకోవాలని, విశ్వాసం పెరిగితేనే ఉపాధి అవకాశాలు అధికంగా లభిస్తాయని మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు అన్నారు. సోమవారం సిరిసిల్ల మండలం రగుడులోని రంగినేని ట్రస్ట్‌లో నిర్వహించిన రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కార ప్రధానోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రపంచ దేశాలన్నీ లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి సురక్షితమైన దేశంగా భారత్‌ను ఎంచుకుని ముందుకు వస్తున్నాయని వివరించారు. పెట్టుబడులు రావడానికి రాజకీయ నాయకత్వం కారణం కాదని, ఇక్కడి ప్రజలు శ్రమశక్తి కలిగిన వారని, దేశ చరిత్రను గమనించి వస్తున్నారని వివరించారు. 300 సంవత్సరాలకు పూర్వం మనదేశంలోని ఉత్పాదనలు ప్రపంచ దేశాలకు 77 శాతం ఎగుమతయ్యేవని, సగటు అభివృద్ధి రేటు (జిడిపి) అప్పట్లో 27శాతం ఉండేదని వివరించా రు. ప్రస్తుతం దేశంలో జిడిపి 7 శాతం, 8 శాతం అనేదానిపై అధికార, ప్రతిపక్షపార్టీలు వాగ్యుద్దాలు చేసుకుంటున్నాయన్నారు. కాంగ్రెస్ ఎంపి శశీ థరూర్ ఇటీవల ఇం గ్లాండుకు వెళ్లి పుస్తకాలు బాగా చదివి మనదేశానికి బ్రిటి ష్ వారు చేసిన అన్యాయాన్ని దులిపిపారేశారని, ప్రధాని మోడీ కూడా శశీథరూర్‌ను అభినందించారని వేదికపై నుంచి మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు వివరించారు. సెల్ ఫోన్లలో దరిద్రపుగొట్టు కార్యక్రమాలు చూడకుండా శశిధ రూర్‌లాంటి వారు చేసిన మంచి ప్రసంగాలను చూడాలని, వినాలని పిలుపునిచ్చారు. ప్రధానిగా పివి నర్సింహరావు ప్రవేశపెట్టిన ఆర్థిక సరళీకృతవిధానాలవల్లే దేశం అభివృద్ధి చెందుతోందని గుర్తించాలన్నారు. అందుకే యువత తమపై తాము నమ్మకాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధ్యక్షురాలు తుల ఉమ, ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణ్ రావు, కలెక్టర్ కృష్ణభాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, ఎస్‌పి విశ్వజిత్, ట్రస్ట్ అధ్యక్షులు రంగినేని మోహన్‌రావు, పాల్గొన్నారు.

కీసరలో మొదలైన భక్తుల సందడి

- నిరంతరంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కలెక్టర్, 20 మంది జిల్లా స్థాయి అధికారులకు భాధ్యతలు

మన తెలంగాణ/ కీసర(మేడ్చల్ జిల్లా) : కీసరగుట్ట మహాశిరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. టీటీడీ వేద పాఠశాల ఆగమశాస్త్ర పండితులు గణపతిశర్మ పర్యవేక్షణలో యాగశాలలో రుద్రస్వాహాకార హోమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ప్రత్యేక పూజలలో భాగం గా శ్రీరామలింగేశ్వర స్వామి వారికి అర్చకులు బిల్వార్చన నిర్వహించారు. కాగా బ్రహ్మోత్సవాలలో రెండవ రో జు భక్తుల సందడి మొదలైంది. ప్రతి యేడు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఒకరోజు ముందు కు టుంబ సమేతంగా తరలివచ్చి కీసరలో జరిగే పోచమ్మ అంగడిలో పాల్గొనడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో శ్రీరామలింగేశ్వర స్వామి వారి సన్నిధికి పయనమై వచ్చారు.

నేటి పర్వదినానికి భారీ ఏర్పాట్లు

కీసరగుట్ట బ్రహ్మోత్సవాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. మంగళవారం తెల్లవారు జాము నుంచి బుధవారం ఉదయం వరకు సుమారు 2 లక్షల మంది భక్తులు స్వామి వారి దర్శనార్థం విచ్చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల నిర్వహణలో అంతాతానై వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ యంవి రెడ్డి నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. నగరానికి చేరువలో ఉన్న కీసర క్షేత్రానికి స్వామి వారి దర్శనార్థం భారీ సంఖ్యలో భక్తులు, వీఐపీలు విచ్చేసే అవకాశం ఉండటంతో అందుకు తగ్గట్టుగా 2 లక్షల మందికి స్వామి వారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణతో పాటు జాతర జరుగు ప్రాంతాలను 8 సెక్టార్లుగా విభజించి ఒక్కో సెక్టారుకు ఇద్దరు చొప్పున 16 మంది జిల్లా స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించారు. మరో నలుగురు జిల్లా స్థాయి అధికారులను రిజర్వులో ఉంచారు. 25 మంది రెవెన్యూ అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. కీసరగుట్ట యాత్రికులకు పవిత్ర ఆధ్యాత్మిక అనుభూతిని కల్పించేందుకు సుమారు 2 వేల మంది ప్రభుత్వ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు. రాచకొండ పోలీస్ కమీషనర్ మహేష్ భగవత్ ఆధ్వర్యంలో వేయి మంది పోలీసులతో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. సోమవారం భద్రతా ఏర్పాట్లలో పాల్గొంటున్న పోలీసుల రోల్‌కాల్ నిర్వహించిన పోలీసు ఉన్నతాధికారులు సూచనలు చేశారు. శాంతి భద్రతలకు సంబంధించి పోలీసులు మూడు విడతలుగా, ట్రాఫిక్ పోలీసులు రెండు విడతలుగా విధులు నిర్వహిస్తారు. వీరితో పాటు క్రైం, షీ టీం, మొబైల్ పెట్రోలింగ్ పార్టీ, ఎక్సైజ్ సిబ్బంది విధులలో ఉంచారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది జాతర జరిగే ప్రాంతాలలో అణువణువు తనిఖీలు చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మంజూరు చేసిన అత్యాధునిక ఆహార పదార్థాల నాణ్యత తనిఖీ వాహనాన్ని రాష్ట్రంలోనే మొదటిసారిగా బ్రహ్మోత్సవాలలో వినియోగిస్తున్నారు.



ఫుడ్ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా ఆహార భద్రతా శాఖ సిబ్బంది టిఫిన్ సెంటర్లు, తినుబండారాల కేంద్రాలను తనిఖీ చేశారు. ఆహార భద్రత, నాణ్యతపై అవగాహన కల్పించారు. 800 మంది పారిశుద్ధ్య సిబ్బంది 24 గంటలపాటు విధులు నిర్వహిస్తున్నారు. ఈనెల 16వ తేది వరకు కీసరగుట్టపై మద్యం, మాంసాహారాలతో పాటు ధూమపానాన్ని నిషేధించారు.

కెజిబివిలో కొలంబియా యూనివర్శిటీ ప్రముఖులు సందడి

మన తెలంగాణ/ నవాబ్‌పేట్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సోమవారం ఉత్తర అమేరికాకు చెందిన కొలంబియా యూనివర్సిటీ ప్రముఖులు సందర్శించారు. యూనివర్సిటీ ద్వారా వివిధ సబ్జెక్టుల్లో గత కొన్ని రోజులుగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గోన్న ఉపాధ్యాయులు పాఠశాలలో అమ లు చేస్తున్న దిశానిర్దేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్. యానిస్‌బెన్, కొలంబియా గ్లోబల్ సెంటర్ నిర్వాహకులు వీరయ్య, సిబ్బంది బాలక్రిష్ణ,పాఠశాల ప్రత్యేక అధికారిణి రాజ్యలక్ష్మి , బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Sl. No.	Particulars	Quarter ended 31st December 2017	Quarter ended 31st December 2016	Year to date Figures ended 31st December 2017
1.	Total Income from Operations	37	5	39
2.	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	(14,185)	(3,535)	(55,353)
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items#)	(14,185)	(3,535)	(55,353)
4.	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items#)	(14,185)	(3,535)	(55,353)
5.	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(14,185)	(3,535)	(55,353)
6.	Equity Share Capital	3,04,000	3,04,000	3,04,000
7.	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	(68,083)		
8.	Earnings Per Share (of Rs.10/- each) (for continuing and discontinued operations) - 1. Basic: 2. Diluted:	(0.47) (0.47)	(0.12) (0.12)	(1.82) (1.82)

Sl. No.	Particulars	Standalone Quarter Ended 31-12-2017	9 Months Ended 31-12-2017	Quarter Ended 31-12-2016
1.	Total Income from Operations	327.12	837.61	186.17
2.	Net Profit / (Loss) for the period before tax (before Exceptional and Extra-ordinary items)	(270.21)	(799.83)	(927.87)
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional before Extra-ordinary items)	(270.21)	(799.83)	1,347.11
4.	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and Extra-ordinary items)	(260.69)	(772.03)	819.12
5.	Total Comprehensive income for the period [Comprising Profit/ (Loss) for the period (after tax) and other comprehensive income (after tax)]	(260.69)	(772.03)	819.12
6.	Equity share capital (Face value of Rs.10/- each)	1,249.97	1,249.97	1,249.97
7.	Earnings Per Share			
	1. Basic	(2.09)	(6.18)	(6.55)
	2. Diluted	(2.09)	(6.18)	(6.55)

PARTICULARS	Quarter Ended 31.12.2017	30.09.2017	31.12.2016	Nine months 31.12.2017	31.12.2016
	(UNAUDITED)				
Total Income from Operations (net)	-	-	-	-	-
Net Profit/(Loss) for the period (before tax and exceptional items)	(136.57)	(182.41)	(141.31)	(474.22)	(432.20)
Net Profit/(Loss) for the period (before tax after exceptional items)	(136.57)	(182.41)	(141.31)	(474.22)	(432.20)
Net Profit/(Loss) for the period after tax (after exceptional items)	(136.57)	(182.41)	(141.31)	(474.22)	(432.20)
Total comprehensive income for the period	(136.57)	(182.41)	(141.31)	(474.22)	(432.20)
Equity Share Capital	2,644.16	2,644.16	2,644.16	2,644.16	2,644.16
Earnings Per Share (Not Annualised):					
Basic : (Rupees)	(0.05)	(0.07)	(0.05)	(0.18)	(0.16)
Diluted : (Rupees)	(0.05)	(0.07)	(0.05)	(0.18)	(0.16)

STAND-ALONE 3 months ended 31.12.2017 Un-audited	Corresponding 3 months ended in the previous year 31.12.2016 (Un-Audited)	Year to date figures for current period ended (9m) 31.12.2017 (Un-Audited)	S. No.	Particulars	CONSOLIDATED 3 months ended 31.12.2017 Un-audited	Corresponding 3 months ended in the previous year 31.12.2016 (Un-Audited)	Year to date figures for current period ended (9m) 31.12.2017 (Un-Audited)
41.50	64.72	148.76	1	Total Income from Operations	41.50	64.72	148.76
(1.76)	4.41	2.45	2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	(1.76)	4.38	2.37
(1.76)	4.41	2.45	3	Net Profit/(Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	(1.76)	4.38	2.37
(1.39)	3.51	1.94	4	Net Profit/(Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	(1.39)	3.48	1.86
0.00	0.00	0.00	5	Total Comprehensive Income for the period [Comprising Profit/(Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	0.00	0.00	0.00
44.05	35.39	44.05	6	Equity Share Capital	44.05	35.39	44.05
0.00	0.00	0.00	7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	0.00	0.00	0.00
			8a	Earnings Per Share (of Rs.2/- each) (for continuing and discontinued operations			
(0.06)	0.20	0.09		1. Basic:	(0.06)	0.20	0.08
(0.06)	0.20	0.08		2. Diluted:	(0.06)	0.20	0.07

అమెరికాలో 10 మిలియన్ డాలర్లు



అనేక వివాదాలు, అడ్డంకుల్ని దాటుకొని ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'పద్మావత్' బాక్సాఫీస్ వద్ద అదరగొడుతోంది. భారీ కలెక్షన్లతో ఈ చిత్రం దూసుకుపోతోంది. అమెరికాలో ఈ సినిమాకు అద్భుతమైన ఆదరణ లభిస్తోంది. అక్కడ బాలీవుడ్ బిగ్గెస్ట్ హిట్లలో ఒకటిగా ఈ చిత్రం నిలిచింది. అక్కడ 'పద్మావత్' 10 మిలియన్ డాలర్లకు పైగా వసూళ్లను రాబట్టి రికార్డు సృష్టించింది. ఈ చిత్రం విడుదలైన మూడో వారంలో 10 మిలియన్ క్లబ్బులో అడుగుపెట్టింది. అమెరికాలో అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ సినిమాల్లో 'పద్మావత్'కు మూడవ స్థానం దక్కింది. తొలి రెండు స్థానాల్లో నిలిచిన అమీర్‌ఖాన్ సినిమాలు దంగల్12.3 మిలియన్ డాలర్లు, పీకే10.5 మిలియన్ డాలర్లు వసూలు చేశాయి. ప్రస్తుతం 'పద్మావత్'కు లభిస్తున్న ఆదరణ చూస్తే కొద్దిరోజుల్లో ఈ చిత్రం అమీర్‌ఖాన్ చిత్రాల కలెక్షన్లను దాటేసి కొత్త రికార్డును సృష్టించే అవకాశాలున్నాయి. ఇక అమెరికాలో అత్యధిక వసూళ్లు సాధించిన ఇండియన్ సినిమాగా 'బాహుబలిః ది కంక్లూజన్' రికార్డు సృష్టించింది. ఈ చిత్రం 21 మిలియన్ డాలర్ల దాకా వసూలు చేయడం విశేషం. ఇక 'పద్మావత్' మన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా రూ.250 కోట్లను వసూలు చేసింది.



సమంత, రామ్‌చరణ్

ఎంత సక్కగున్నావే

రామ్‌చరణ్ 'రంగస్థలం' చిత్రం మార్చి 30న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దర్శకుడు సుకుమార్ తనదైన స్టైల్‌లో తెరకెక్కించిన ఈ సినిమాలో సమంత హీరోయిన్‌గా నటించింది. అనసూయ ఓ ముఖ్య పాత్రను పోషించింది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించిన ఈ సినిమాను మైత్రీ మూవీమేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. ఇక మార్చి 18న ఈ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్‌ను వైజాగ్‌లో భారీ ఎత్తున చేయాలని ఫిల్మ్‌మేకర్స్ ప్లాన్ చేసినట్టు తెలిసింది. మెగాస్టార్ చిరంజీవి ఈ వేడుకకు హాజరుకానున్నారని సమాచారం. ఇటీవల విడుదల చేసిన ఈ సినిమా టీజర్‌కు మంచి స్పందన లభించింది. దీనికి పది లక్షల వ్యూస్ రావడం విశేషం. మొదటిసారి పల్లెటూరి మాస్ గెటప్‌లో చరణ్ నటిస్తున్న ఈ సినిమాలో ఆది పినిశెట్టి అతని సోదరుడిగా కనిపించబోతున్నట్టు తెలిసింది. ఇక ఈ చిత్రంలోని మొదటి పాటను మంగళవారం సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నారు. 'ఎంత సక్కగున్నావే...' అంటూ మొదలయ్యే ఈ పాటను రామ్‌చరణ్, సమంతలపై అందంగా చిత్రీకరించారు. సమంతను తలచుకుంటూ చరణ్ పాడే ఈ ప్రేమగీతం బీట్‌కు సంబంధించిన టీజర్‌ను మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ ట్విట్టర్‌లో పెట్టేశాడు.

మహేశ్ తర్వాత అంతటి అందగాడు నాగశౌర్య

ఐరా క్రియేషన్స్ బ్యానర్‌లో శంకర్ ప్రసాద్, ఉషా నిర్మాతలుగా నాగశౌర్య, రష్మిక జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఛలో'. ఇటీవల విడుదలైన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ దిశగా దూసుకెళ్తోంది. ఈ సందర్భంగా వైజాగ్‌లో సక్సెస్ సెలబ్రేషన్స్ గ్రాండ్‌గా జరిగాయి. ఈ వేడుకకు ఏపి మంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు వెంకీ మాట్లాడుతూ "నాగశౌర్య నాకు మా అమ్మానాన్న తర్వాత అంత ముఖ్యమైన వ్యక్తి. నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నప్పటి నుంచి ప్రోత్సహించాడు. నన్ను నమ్మి సొంత ప్రొడక్షన్ హౌస్ పెట్టి దర్శకుడిని చేశాడు. ఈ సినిమా కోసం ఐరా క్రియేషన్స్ నిర్మాతలు నాకు ఏం కావాలంటే అది ఇచ్చి ప్రోత్సహించారు" అన్నారు. నాగశౌర్య మాట్లాడుతూ "ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించి ఘన విజయాన్ని అందించిన వెంకీ చాలా మంచి దర్శకుడు అవుతాడు. కొరటాల శివ అంతటి పెద్ద డైరెక్టర్ అవుతాడు. సినిమాలో హీరోయిన్ రష్మిక చాలా బాగా చేసింది. ఆమెను గోల్డెన్ లెగ్ అని అంటున్నారు. బాహుబలి సినిమా చేసిన చంటి ఎడిటింగ్‌తో పాటు వ్యక్తిగతంగా చాలా సహాయం చేశారు. సినిమాటోగ్రాఫర్ సాయి శ్రీరామ్ సినిమాను అందంగా రూపొందించారు"అని చెప్పారు. సీనియర్ నరేష్ మాట్లాడుతూ "బెస్ట్ పేరెంట్స్ అవార్డును ఈ చిత్ర నిర్మాతలు శంకర్, ఉషకు ఇవ్వాలి. కుటుంబం అంతా కలిసి శౌర్యకు మంచి హిట్ ఇచ్చారు. మహేష్ తర్వాత అంతటి అందగాడు నాగశౌర్య. ఈ విషయం మా అమ్మగారు చెప్పారు. వెంకీ కథ చెప్పిన రోజునే సినిమా హిట్ అవుతుందని చెప్పాను"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ ప్రసాద్, ఉషా, రష్మిక మండన్న, భాస్కరభట్లతో పాటు చిత్ర బృందం పాల్గొంది.



నాగశౌర్య, గంటా శ్రీనివాసరావు, సీనియర్ నరేశ్, రష్మిక, ఉషా ముల్పూరి, వెంకీ కుడుముల



రామ్

మార్చి 16 నుండి సెట్స్‌పైకి...

'ఉన్నది ఒక్కటే జిందగీ' చిత్రంతో ఓ మంచి హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు యంగ్ హీరో రామ్. ఈ చిత్రం తర్వాత అతను త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నాడు. కొత్తదనంతో కూడిన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కనుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థలో దిల్‌రాజు ఈ సినిమాను నిర్మించబోతున్నాడు. అందాల తార అనుపమ పరమేశ్వరన్ ఇందులో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మార్చి 16 నుండి మొదలుకానుంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. కెమెరామెన్, మ్యూజిక్ డైరెక్టర్ పేర్లను త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు ఫిల్మ్‌మేకర్స్. త్రినాథ్‌రావు నక్కిన దర్శకత్వంలో వచ్చిన సినిమా చూపిస్త మామా, నేను లోకల్ చిత్రాల తరహాలోనే ఈ సినిమా కూడా పూర్తిస్థాయిలో వినోదభరితంగా ఉంటుందని సమాచారం. ఇక ఈ చిత్రంలో మరో హీరోయిన్ కూడా నటిస్తుందట. ఆమె ఎవరనేది త్వరలోనే తెలియనుంది.

జువ్వ పాటల సందడి



'జువ్వ' ఆడియో వేడుకలో బొత్స ఝాన్సీ, బొత్స సత్యనారాయణ, రంజిత్, వి.వి.వినాయక్, భరత్, ఎం.ఎం.కీరవాణి, పాలక్ లల్వాని, త్రికోటి

సోమి ఫిలిమ్స్ పతాకంపై రంజిత్, పాలక్ లల్వాని జంటగా భరత్ సోమి నిర్మించిన చిత్రం 'జువ్వ'. ఈ చిత్రం ఆడియో విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. బొత్స సత్యనారాయణ, ఆయన సతీమణి బొత్స ఝాన్సీ విశిష్ట అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో బివిఎస్ఎన్ ప్రసాద్, ఎం.ఎం.కీరవాణి, అడివి శేష్, అలీ, సప్తగిరి, చిత్ర దర్శకుడు త్రికోటి, రత్నంతో పాటు చిత్ర బృందం పాల్గొంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన వి.వి.వినాయక్ ఆడియో సీడీని విడుదల చేశారు. ఈ సందర్భంగా వి.వి.వినాయక్ మాట్లాడుతూ "మా కుటుంబానికి ఆప్త మిత్రుడు బొత్స సత్యనారాయణ అల్లుడైన ఈ చిత్ర నిర్మాత భరత్ సోమికి నా శుభాకాంక్షలు. ఈ సినిమా ద్వారా రంజిత్‌కు హీరోగా మంచి గుర్తింపు రావాలని కోరుకుంటున్నాను. అలాగే కీరవాణి ఈ సినిమాకు సంగీతాన్ని అందించడం చాలా గొప్ప విషయం. సినిమా మంచి విజయం సాధించాలి"అని అన్నారు. దర్శకుడు త్రికోటి మాట్లాడుతూ "దర్శకుడిగా ఇది నాకు రెండవ చిత్రం. నాలాంటి కొత్తవాడి సినిమాకు సంగీతాన్ని అందించిన కీరవాణి నిజంగా నాకు దేవుడితో సమానం. ఆయన రుణం తీర్చుకోలేనిది. నా మిత్రుడైన మాటల రచయిత రత్నం ఒక మంచి కథను ఇచ్చాడు. ప్రేక్షకులు మా సినిమాను ఆదరించాలని కోరుకుంటున్నాను"అని చెప్పారు. హీరో రంజిత్ మాట్లాడుతూ "నా మొదటి సినిమాకు లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సంగీతాన్ని అందించడం నిజంగా నా అదృష్టం. సినిమా కథ చాలా బాగుంది. నిజానికి కథే హీరో. ఖచ్చితంగా అందరికీ నచ్చుతుంది"అని చెప్పారు. నిర్మాత భరత్ మాట్లాడుతూ "సినిమా చాలా బాగా వచ్చింది. రత్నం డైలాగ్స్ బాగున్నాయి. హీరో హీరోయిన్లు రంజిత్, పాలక్, విలన్ అర్జునా చాలా బాగా నటించారు. ఫిబ్రవరి 23న సినిమాను విడుదల చేస్తున్నామ"అని పేర్కొన్నారు.

అది అందరికీ ఒక కలలాంటిది



మంజుల

ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, ఇందిరా ప్రొడక్షన్స్ పతాకాలపై సంజయ్ స్వరూప్, పి.కిరణ్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'మనసుకు నచ్చింది'. సందీప్ కిషన్, అమైరా దస్తూర్, త్రిదా చౌదరి హీరోహీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం ద్వారా మంజుల ఘట్టమనేని దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రం ఈనెల 16న విడుదలకానుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకురాలు మంజుల ఘట్టమనేనితో ఇంటర్వ్యూ...

☞ మనసులో ఉన్నది చెప్పాలనే...

దర్శకురాలిగా నేను మనసు పెట్టి చేసిన చిత్రం 'మనసుకు నచ్చింది'. నా మనసులో ఉన్నది చెప్పాలనే ఈ సినిమా తీశాను. నేను నిజాయితీగా చేసిన ప్రయత్నమిది.

☞ వాటిని ఎలా ఆస్వాదించాలి...

ఈ సినిమాలో మంచి ప్రేమ కథ, వినోదం ఉంటాయి. వాటితో పాటే అసలు మనం జీవితంలో చిన్న చిన్న అనుభూతులను ఎలా కోల్పోతున్నాం, వాటిని ఎలా ఆస్వాదించాలి, ప్రకృతితో ఎలా మమేకం కావాలి అనేదే ఈ కథ.

☞ సముద్రంలాంటి సినిమా...

ప్రకృతి ప్రధాన హైలైట్‌గా ఈ చిత్రం రూపుదిద్దుకుంది. అది కూడా ఒక హీరోనే. ఇందులోని స్వచ్ఛమైన ప్రేమ కథ అందరినీ ఆకట్టుకుంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే 'మనసుకు నచ్చింది' ఒక సముద్రం లాంటి సినిమా. ఈ సినిమా యువతకు ఒక పండుగలాంటిది. అందరికీ తప్పకుండా నచ్చుతుంది.

☞ అన్నీ చక్కగా సమకూరాకే...

స్క్రిప్ట్ రాయడానికి నాకు సంవత్సరం పట్టింది. ఆతర్వాత సాయిమాధవ్ బుర్రాతో కూర్చొని డైలాగ్స్ రాయించుకోవడానికి ఆరు నెలలు పట్టింది. అన్నీ చక్కగా సమకూరాకే ఈ సినిమాను తెరకెక్కించాము.

☞ అతనే సరైన హీరో...

మొదట కథ రాసుకున్నాను. ఆతర్వాత కొంతమంది హీరోలను కలిసి కథ చెప్పాను కానీ వర్కవుట్ కాలేదు. అనంతరం సందీప్‌కిషన్ దగ్గరకు వెళ్లి కథ చెప్పాను. అతన్ని కలవగానే నా సినిమాకు అతనే సరైన హీరో అనిపించింది.

☞ తప్పకుండా సక్సెస్ అవుతావన్నారు...

డైరెక్షన్ చేస్తాను అనగానే నా భర్త ఎంతగానో ప్రోత్సహించారు. నాన్న అయితే ఈ విషయం చెప్పగానే ఎంతో ఆశ్చర్యపోయారు. ఇక బయటి నిర్మాతలు సినిమాను ప్రొడ్యూస్ చేస్తారని అనగానే ఇంకా థ్రిల్ అయి తప్పకుండా సక్సెస్ అవుతావని చెప్పారు.

☞ మహేశ్ షాక్ అయ్యాడు...

నేను ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తానని చెప్పగానే మహేష్‌బాబు షాక్ అయ్యాడు. డైరెక్షన్ అంటే అంత సులభం కాదని చెప్పాడు. కానీ నా కథ విని, పట్టుదల చూసి ప్రోత్సహించాడు.

☞ దానికి సమయం రావాలి...

మహేశ్‌తో సినిమా చేయాలనే ఉంది. అతనిలాంటి స్టార్ హీరోతో సినిమా చేయాలనేది అందరికీ ఒక కలలాంటిది. కానీ సమయం రావాలి. మహేష్ పిలిచి సినిమా చేద్దామని అంటే వెంటనే చేస్తాను.

☞ కథ సిద్ధంగా ఉంది...

పవన్‌కళ్యాణ్ కోసం కథ సిద్ధంగా ఉంది. ఒక టాప్ హీరో అన్నింటినీ వదిలేసి జనాలకు సేవ చేద్దామనుకొని రాజకీయాల్లోకి ఎలా వెళ్లాడు అనే అంశం మీదే సినిమా ఉంటుంది. పవన్ ఆ సినిమాకు సరైన హీరో. ఆయన వ్యక్తిత్వానికి తగ్గట్టే సినిమా ఉంటుంది.

భారీ పారితోషికం తీసుకుంటున్న భామలు

ఈ మధ్య టాలీవుడ్‌లో హిట్, ఫ్లాపులకు సంబంధం లేకుండా కొందరు అందాల భామలు సినిమాలు చేసుకుంటూ పోతున్నారు. కొందరు ముద్దుగుమ్మల పారితోషికం ఒక్క హిట్‌తోనే భారీగా పెరిగిపోతోంది. ప్రస్తుతం హాట్‌బ్యూటీ పూజా హెగ్డే ఇదేవిధంగా భారీ పారితోషికం తీసుకుంటూ వరుసగా సినిమాలు చేస్తోంది. తెలుగులో ఆమె హీరోయిన్‌గా చేసిన మొదటి చిత్రం 'ఒక లైలా కోసం' ఫ్లాప్ అయింది. దాంతో పూజ బాలీవుడ్‌కు వెళ్లిపోయింది. అక్కడ స్టార్ హీరో హృతిక్ రోషన్‌కు జోడీగా 'మొహంజోదారో' సినిమా చేసింది. ఆ చిత్రం కూడా ఫెయిల్ కావడంతో తిరిగి ఈ భామ టాలీవుడ్‌కు వచ్చింది. అల్లుఅర్జున్‌కు జంటగా పూజాహెగ్డే 'డీజె... దువ్వాడ జగన్నాథమ్' చిత్రం చేసి సూపర్‌హిట్‌ను అందుకుంది. ఈ సినిమాలో ఆమె గ్లామర్ డాల్ పాత్రలో నటించి మురిపించింది. ఆతర్వాత టాలీవుడ్‌లో ఆమెకు వరుసగా అవకాశాలు వస్తున్నాయి. దీంతో తన రెమ్యునరేషన్‌ను అమాంతంగా పెంచేసింది. ప్రస్తుతం యంగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్‌తో నటిస్తున్న 'సాక్ష్యం' సినిమా కోసం ఆమె కోటిన్నర రూపాయలను పారితోషికంగా తీసుకుందట. ఇక తెలుగులో తన తొలి చిత్రం 'ఫిదా' తో ప్రేక్షకులను మైమరపించిన అందాల తార సాయి పల్లవి. ఆతర్వాత ఆమె నానీకి జోడీగా చేసిన 'ఎంసిఎ' చిత్రం కూడా సక్సెస్‌ను సాధించింది. ప్రస్తుతం ఈ భామ కోటి రూపాయల పారితోషికాన్ని తీసుకుంటోం ది. ఇక సాయిపల్లవి ప్రస్తుతం తెలుగులో కణం చిత్రంలో నాగశౌర్యకు జంటగా ఓ సినిమా చేస్తోంది. విజయ్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. అదేవిధంగా హను రాఘవపూడి దర్శకత్వంలో శర్వానంద్‌తో ఓ సినిమా చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్‌లో ఉంది.



పూజా హెగ్డే



సాయి పల్లవి

కొత్త టాలెంట్ చూపిస్తోంది

గత ఏడాది టాలీవుడ్‌లో సంచలన విజయాన్ని సాధించిన 'అర్జున్‌రెడ్డి' చిత్రాన్ని ప్రేక్షకులు ఎప్పటికీ మరచిపోలేరు. విజయ్‌దేవరకొండ, షాలిని పాండే హీరోహీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచి వారికి భారీ క్రేజ్‌ను తెచ్చిపెట్టింది. ఆతర్వాత వీరిద్దరికీ వరుసగా మంచి అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం షాలిని పాండే తమిళ్‌లో కూడా నటిస్తోంది. అయితే ఈ భామ తనలోని కొత్త టాలెంట్‌ను చూపిస్తోంది. షాలిని పాటలను చాలా బాగా పాడుతుందట. తాజాగా రిలీజ్ చేసిన ఒక ప్రోమోలో ఈ భామ పాట అందరినీ అలరిస్తోంది. ప్రేమికుల రోజు కానుకగా 'నా ప్రాణమే' అనే ప్రైవేట్ సాంగ్‌తో వస్తోంది షాలిని. ఇండియన్ పాప్ రాక్‌బ్యాండ్ కంపోజ్ చేసిన మ్యూజిక్‌కు అనుగుణంగా షాలిని చక్కగా పాడి ఆకట్టుకుంది. ఈనెల 14న ఈ ఫుల్ సాంగ్‌ను రిలీజ్ చేయబోతున్నారు. ప్రస్తుతం షాలిని కోలీవుడ్‌లో '100%కాదల్' అనే సినిమాలో నటిస్తోంది. జివి ప్రకాష్‌కుమార్ ఇందులో హీరోగా నటిస్తున్నాడు.



వినోదంతో పాటు సందేశం

సమాజంలో అనాథలనేవారు లేకుండా చేయాలనే సందేశానికి వినోదాన్ని జోడించి రూపొందించిన చిత్రం 'సత్య గ్యాంగ్'. ఈ చిత్రం టీజర్‌ను అనాథ భాలల సమక్షంలో వారే అథితులుగా విడుదల చేశారు. అంతేకాదు వారికి రూ.10 వేల ఆర్థిక సాయం కూడా అందించారు చిత్ర నిర్మాత మహేష్ ఖన్నా. సాత్విక్ ఈశ్వర్‌ను హీరోగా పరిచయం చేస్తూ సిద్ధయోగి క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నం.1 చిత్రంగా కర్నూలుకు చెందిన వ్యాపారవేత్త మహేష్‌ఖన్నా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్‌తో పాటు పోస్ట్‌ప్రొడక్షన్ పనులన్నీ పూర్తిచేసుకుంది. ఈ చిత్రం టీజర్‌ను హైదరాబాద్ ఫిలిం ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత మహేష్‌ఖన్నా, దర్శకుడు ప్రభాస్, హీరో సాత్విక్ ఈశ్వర్, హీరోయిన్ అక్షిత, నియూష్, హర్షిత, అడుసుమిల్లి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రాన్ని నిర్మించడంతో పాటు ముఖ్య పాత్ర పోషిస్తూ దర్శకత్వ పర్యవేక్షణ చేస్తున్న నిర్మాత మహేష్ ఖన్నా మాట్లాడుతూ "సమాజంలో అనాథలనేవారు ఉండకూడదనే సందేశానికి వినోదాన్ని మేళవించి తీస్తున్న చిత్రం 'సత్య గ్యాంగ్'. అందుకే అనాథ బాలల చేతుల మీదుగా టీజర్‌ను లాంచ్ చేశాం. త్వరలోనే ఆడియోను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. దర్శకుడిగా పరిచయమవుతున్న ప్రభాస్ సినిమాలోని ప్రతి ఫ్రేమ్‌ను అందంగా తీర్చిదిద్దాడు. సినిమా చాలా బాగా వచ్చింది"అని అన్నారు. దర్శకుడు ప్రభాస్ మాట్లాడుతూ "మా తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే... ఒక దర్శకుడిగా నాకు జన్మనిచ్చిన వ్యక్తి మహేష్‌ఖన్నా. అడుసుమిల్లి విజయ్‌కుమార్ ఛాయాగ్రహణం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ"అని తెలిపారు. 'సత్యగ్యాంగ్' వంటి సందేశాత్మక చిత్రంతో పరిచయమవుతుండడం అదృష్టంగా భావిస్తున్నామని సాత్విక్ ఈశ్వర్, ప్రత్యూష్, అక్షిత పేర్కొన్నారు. సుమన్, సుహాసిని, కాలకేయ, ప్రభాకర్, షఫీ, జీవా, వినోద్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి కథః సిద్ధయోగి క్రియేషన్స్, ఎడిటర్ః నందమూరి హరి, ఆర్ట్ః డేవిడ్.



అక్షిత, సాత్విక్ ఈశ్వర్



నకిలీ ఆర్‌బిఐ వెబ్‌సైట్లతో జాగ్రత్త..

న్యూఢిల్లీ : నకిలీ రిజర్వు బ్యాంక్ వెబ్‌సైట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆర్‌బిఐ(భారతీయ రిజర్వు బ్యాంక్) పౌరులను ఉద్దేశించి హెచ్చరిక నోటీసులను జారీ చేసింది. రిజర్వు బ్యాంక్ ఒరిజినల్ వెబ్‌సైట్ లాగే కనిపించే ఈ నకిలీ వెబ్‌సైట్లు ప్రజలను మోసం చేయవచ్చని, వీటిని గుర్తించి అప్రమత్తంగా ఉండాలని సెంట్రల్ బ్యాంక్ హెచ్చరించింది. (www.indiareserveban.org) వంటి నకిలీ సైట్లు కస్టమర్ల బ్యాంకు వివరాలను దొంగిలిస్తాయని పేర్కొంది. కస్టమర్ల బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారం సేకరించే ఇటువంటి వెబ్‌సైట్లనూ చూసి మోసపోవద్దని, వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్‌బిఐ సూచించింది. వ్యక్తులకు సంబంధించిన బ్యాంక్ ఖాతా వివరాలను ఆర్‌బిఐ సేకరించదని, అలాగే ఎలాంటి సమాచారం కోరదని ఆర్‌బిఐ నోటీసులో పేర్కొంది. కస్టమర్ల ఐడి, పిన్, ఇ–మెయిల్ అడ్రస్, ఫోన్ నంబర్, బ్యాంక్ పేరు వంటి ఇతర వివరాలను నకిలీ వెబ్‌సైట్లు కోరుతాయని.. చూసేందుకు ఇవి ఒరిజినల్ రిజర్వు బ్యాంక్ వెబ్‌సైట్ల మాదిరిగానే ఉంటాయని, వీటిని ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దని ఆర్‌బిఐ పేర్కొంది. ఆర్‌బిఐ పేరిట ఉండే ఇతర వెబ్‌సైట్లకు తమ సంస్థతో ఎలాంటి అనుబంధం లేదని కూడా రిజర్వు బ్యాంక్ స్పష్టం చేసింది.


దిగివస్తోన్న ద్రవ్యోల్బణం

- జనవరిలో 5.07 శాతం నమోదు
- డిసెంబర్‌లో పారిశ్రామిక ఉత్పత్తి వేగవంతం
- కేంద్ర గణాంకాల శాఖ వెల్లడి




న్యూఢిల్లీ : ఐఐపి(పారిశ్రామిక ఉత్పత్తి సూచీ) వృద్ధిని కొనసాగిస్తుండగా, మరోవైపు రిటైల్ ద్రవ్యోల్బణం మెల్లగా దిగివస్తోంది. డిసెంబర్‌లో ఐఐపి 7.1 శాతానికి పెరిగింది. తయారీ రంగం, ఉత్పాదక వస్తువుల పనితీరు వేగవంతమవడంతో పారిశ్రామిక ఉత్పత్తి వేగంగా వృద్ధిని సాధిస్తోందని సిఎస్‌ఓ(కేంద్ర గణాంకాల శాఖ) పేర్కొంది. అదే సమయంలో జనవరిలో వినియోగదారుల ధరల సూచీ(సిపిఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం దిగివచ్చింది. డిసెంబర్ నెలలో ఇది 17 నెలల గరిష్ఠ స్థాయిలో 5.21 శాతంగా ఉండగా, జనవరిలో 5.07 శాతానికి తగ్గుముఖం పట్టింది. అయితే ఆర్‌బిఐ(భారతీయ రిజర్వు బ్యాంక్) మధ్యకాలిక లక్ష్యం 4 శాతం కంటే ఎక్కువగానే ఉంది. ప్రధానంగా ఆహార, ఇంధన ధరల పెరుగుదలను ద్రవ్యోల్బణాన్ని ప్రభావితం చేస్తున్నాయి. మంత్రిత్వశాఖ సోమవారం విడుదలైన గణాంకాల ప్రకారం ద్రవ్యోల్బణం కొలమానం జనవరి నెలలో 5.07 శాతానికి స్వల్పంగా తగ్గింది. డిసెంబరులో 5.21 శాతం నుంచి 5.14 శాతానికి తగ్గనుందని రాయిటర్స్ విశ్లేషకులు అంచనా వేశారు. మేకిన్ ఇండియాపై దృష్టి వల్ల వరుసగా ఫలితాలు కనిపిస్తున్నాయని, తయారీ రంగం డిసెంబర్ లో వేగంగా 8.4 శాతం వృద్ధిని సాధించిందని వాణిజ్య శాఖ మంత్రి సురేష్ అన్నారు. ప్రధానంగా తయారీ రం గం 77.63 శాతం పెరగడం వల్ల డిసెంబర్‌లో ఐఐపి వేగవంతమైన వృద్ధిని నమోదు చేసిం ది. 2017 డిసెంబర్‌లో ఉత్పాదక వస్తువుల ద్రవ్యోల్బణం స్వల్పంగా 16.4 శాతానికి చేరగా.. 2016 ఇదే సమయంలో 6.2 శాతానికి క్షీణించింది. ఇంధనం ద్రవ్యోల్బణం డిసెంబరులో 7.90 శాతంతో పోలిస్తే తాజాగా 7.58 శాతానికి తగ్గింది.

ద్రవ్యోల్బణం ముఖ్యాంశాలు



- ☛ వినియోగదారుల ఆహార ధర సూచీ ద్రవ్యోల్బణం 2017 డిసెంబర్‌లో 4.96 శాతంతో పోలిస్తే జనవరిలో 4.7 శాతానికి తగ్గింది.
- ☛ పప్పు ధాన్యాలు ఏడాది–ఏడాది ఆధారంగా చూస్తే 20.2 శాతానికి దిగివచ్చాయి. వరుసగా 14 నెలలుగా ధరలు నెమ్మదిస్తున్నాయి.
- ☛ ఇంధన, విద్యుత్ ద్రవ్యోల్బణం 7.9 శాతం నుంచి 7.73 శాతానికి తగ్గింది.
- ☛ గృహ ద్రవ్యోల్బణం గత నెలలో 8.25 శాతం నుంచి 8.33 శాతానికి పెరిగింది.
- ☛ దుస్తులు, పాదరక్షల ధరలు డిసెంబర్‌లో 4.8 శాతం ఉండగా, జనవరిలో 4.94 శాతానికి చేరాయి.

కోలుకున్న సూచీలు



- అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు
- కొనుగోళ్ల జోష్‌తో 295 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్

న్యూఢిల్లీ : వరుస నష్టాలతో తీవ్ర ఆందోళనకు గురి చేసిన స్టాక్‌మార్కెట్లు ఎట్టకేలకు కోలుకున్నాయి. అమెరికాలో వాల్‌స్ట్రీట్ పుంజుకోవడం, ఆసియా మార్కెట్లు లాభపడంతో సోమవారం దేశీయ సూచీలు సానుకూలంగా ముందుకు సాగాయి. ఇన్వెస్టర్ల కొనుగోళ్ల జోష్‌తో సూచీలు భారీ లాభాలతో ముగిశాయి. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 294.09 పాయింట్లు లాభపడి 34,300 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 84.80 పాయింట్లు పెరిగి 10539.75 పాయింట్ల వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 34,115 నుంచి 34,351 మధ్య శ్రేణిలో కదలాడింది. పియుసి బ్యాంక్, ఐటీ రంగాలకు చెందిన షేర్లు తప్ప, మిగతా అన్ని రంగాలకు చెందిన షేర్లు లాభాల్లోనే ముగిశాయి. కీలకమైన బ్యాంక్ నిఫ్టీ 237 పాయింట్ల లాభపడి 25,701 పాయింట్ల వద్ద స్థిరపడింది. గత వారంలో నష్టాలు భయపెట్టినా వారాంతాన అమెరికా మార్కెట్ల లాభాల ముగిశాయి. ఈవారం కూడా అదేరీతిలో లాభాలు కొనసాగడం, మరోవైపు ఆసియా మార్కెట్లు సానుకూల ప్రారంభంతో సెంటిమెంట్‌ను బలపడింది. ఉదయం నుంచే సెన్సెక్స్ 212 పాయింట్ల లాభంతో 34,203.34 వద్ద ట్రేడింగ్ ఆరంభించి ఆఖరికి 295 పాయింట్లు పెరిగింది. భారీ లాభాలతోనే సూచీలు ట్రేడింగ్‌ను ప్రారంభించడం ఇన్వెస్టర్లకు, ట్రేడర్లుకు మరింత ఉత్సాహానిచ్చింది. దీనికి తోడు అంతర్జాతీయంగా ప్రతికూల ప్రభావం చూపించిన అంశాలు ఏవీ లేవడంతో సూచీలు రోజంతా స్థిరమైన లాభాల ర్యాలీని చేశాయి. ఓ దశలో సెన్సెక్స్ ఓ దశలో 330 పాయింట్లు లాభపడింది. ప్రధానంగా ఇండస్‌ఇండ్ బ్యాంక్, యస్ బ్యాంక్, యుపిఎల్, అరబిందో ఫార్మా, టాటాస్టీల్ 3 నుంచి 4 శాతం లాభపడ్డాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఎస్‌బిఐ, భారత్ పెట్రోలియం, భారత ఇన్ఫ్రాటెల్, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి.

4 శాతం పెరిగిన టాటా స్టీల్ షేరు



కంపెనీ మార్కెట్ విలువ రూ.7,062.62 కోట్లకు పెరగడంతో టాటా స్టీల్ షేర్లు 4 శాతం లాభపడ్డాయి. అదే సమయంలో క్యూ3లో మెరుగైన ఆర్థిక ఫలితాలను వెల్లడించడంకంపెనీకి సానుకూలంగా మారింది. గత శుక్ర వారం ఈ ఆర్థిక సంవత్సరం క్యూ3లో రూ.1,136 కోట్ల నికరలాభాన్ని సాధించినట్లు కంపెనీ ప్రకటించింది. గతేడాది ఇదే క్యూ3లో సాధించిన రూ.232 కోట్లు నికరలాభంతో పోలిస్తే ఇది ఐదు రెట్లు పెరిగింది. మొత్తం ఆదాయం రూ.29,255 కోట్ల నుంచి 21 శాతం వృద్ధితో రూ.33,672 కోట్లకు చేరింది.

మాల్యాకు మరో ఎదురుదెబ్బ

బిఒసి ఏవియేషన్‌కు 90 మిలియన్ డాలర్లు చెల్లించాలని బ్రిటన్ హైకోర్టు ఆదేశం



లండన్/ సింగపూర్: వేల కోట్ల రుణాలను ఎగవేసి విదేశాలకు పారిపోయిన పారిశ్రామికవేత్త విజయ్ మాల్యాకు బ్రిటన్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సింగపూర్‌కు చెందిన బిఒసి ఏవియేషన్‌కు 90 మిలియన్ డాలర్లు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. విమానాలను అద్దెకు తీసుకున్నందుకు గాను బిఒసి ఏవియేషన్‌కు కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ 90 మిలియన్ డాలర్లు చెల్లించాలని బ్రిటన్ హైకోర్టు తేల్చిచెప్పింది. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్, సింగపూర్‌కు చెందిన బిఒసి ఏవియేషన్ మూడు విమానాలను సరఫరా లీజింగ్ ఒప్పందం ఉంది. ఈ ఒప్పందంలో బిఒసి పరిహారం చెల్లించాలని కోర్టుకెక్కింది. లండన్ కోర్టు వెలువరించిన తీర్పును బిఒసి ఏవియేషన్ స్వాగతించింది. మరోవైపు రుణ ఎగవేత కేసులో నిందితుడైన విజయ్ మాల్యాను భారత్‌కు అప్పగించే కేసుపై లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ కోర్టులో విచారణ కొనసాగుతోంది.

11 శాతం లాభపడిన ఐడిబిఐ బ్యాంకు

న్యూఢిల్లీ : ప్రభుత్వరంగ ఐడిబిఐ బ్యాంక్ షేరు11శాతం లాభపడింది. ఇటీవల కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ ఐడిబిఐ బ్యాంకును ప్రైవేటీకరిస్తున్నట్లు మరోసారి ప్రకటించడంతో ఐడిబిఐ కౌంటర్లో కొనుగోళ్లు వెల్లువెత్తాయి. బిఎస్‌ఇలో రూ.62.25ల వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించిన షేరు.. ఓ దశలో 11 శాతం వరకు ర్యాలీ చేసి రూ.69.90కి చేరింది. ట్రేడింగ్ ముగిసిన తర్వాత ఐడిబిఐ షేరు విలువ 7.73 శాతం పెరిగి 67.60 శాతం నమోదైంది. షేరు ఏడాది కనిష్ట, గరిష్ట ధరలు వరుసగా రూ.50.25లు, రూ.85.20లుగా నమోదయ్యాయి.

ప్యాసింజర్ వాహనాల సేల్స్ 7.5 శాతం వృద్ధి

జనవరిలో 2,85,477 యూనిట్ల విక్రయాలు: సియామ్ వెల్లడి



న్యూఢిల్లీ: స్థూల ఆర్థిక గణాంకాల వృద్ధి నేపథ్యంలో జనవరిలో ప్యాసింజర్ వాహనాల విక్రయాలు 7.57శాతం వృద్ధి నమోదు చేశాయి. గతేడాది ఇదే నెలలో 2,65,389 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలను విక్రయించగా.. ఈసారి ఆ సంఖ్య 2,85,477 యూనిట్లకు పెరిగింది. ఈ మేరకు సియామ్(సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరర్స్) ప్రకటించింది. అయితే గత నెలలో కార్ల అమ్మకాలు కాస్త తగ్గుముఖం పట్టాయి. అయితే విటా బ్రెజ్జా, నెక్సాన్, క్రెటా వంటి యుటిలిటీ వాహనాలకు కస్టమర్ల నుంచి డిమాండ్ పెరిగింది. గతేడాది జనవరిలో 1,86,596 యూనిట్ల కార్లను విక్రయించగా,ఈసారి ఆ సంఖ్య 1,84, 264 యూనిట్లకు తగ్గినట్లు సియామ్ వెల్లడించింది. వాణిజ్య వాహనాల అమ్మకాలు కూడా 39.73శాతం పెరిగాయి. ఈ ఏడాది జనవరిలో 85,660 యూనిట్ల కమర్షియల్ వాహనాలను విక్రయించారు. ఇక మోటార్ సైకిల్ అమ్మకాలు 28.64 శాతం పెరిగి 10,54,062 యూనిట్లు సేల్ అయ్యాయి. మెరుగైన రుతుపవనాలు, ఇతర సానుకూల అంశాలతో వరుసగా రెండో సంవత్సరం గ్రామీణ ఆర్థికాభివృద్ధి వంటివి ద్విచక్ర వాహన అమ్మకాలకు డిమాండ్‌ను పెంచాయి. మొత్తం ద్విచక్ర వాహనాల సేల్స్ 33.4 శాతం పెరిగి 1,684,066 యూనిట్లు నమోదయ్యాయి.

టాప్ గెయినర్స్ (+)

కంపెనీ పేరు	గరిష్టం	కనిష్టం	ముగింపు ధర	క్రితం ముగింపు	మార్పు	లాభం %
టాటా స్టీల్	716.90	697.40	713.10	685.30	27.80	4.06
ఎస్ బ్యాంకు	337.20	326.60	335.40	325.55	9.85	3.03
అరబిందో ఫార్మా	610.40	593.00	607.30	589.50	17.80	3.02
పవర్‌గ్రిడ్ కార్ప్	199.05	193.30	198.50	193.20	5.30	2.74
యుపిఎల్	729.90	710.50	726.50	708.35	18.15	2.56
ఇండస్‌ఇండ్	1,700.00	1,645.20	1,687.80	1,649.85	37.95	2.30
లుపిన్	847.00	825.50	840.45	822.15	18.30	2.23
ఇండియాబుల్స్	1,320.00	1,286.35	1,314.85	1,288.40	26.45	2.05
మారుతి సుజుకి	9,150.00	8,960.00	9,117.85	8,936.10	181.75	2.03
టాటాపవర్	87.35	85.50	86.75	85.05	1.70	2.00

టాప్ లూజర్స్ (-)

కంపెనీ పేరు	గరిష్టం	కనిష్టం	ముగింపు ధర	క్రితం ముగింపు	మార్పు	నష్టం %
హెచ్‌సిఎల్ టెక్	972.75	937.35	939.15	964.00	24.85	2.58
ఎస్‌బిఐ	292.40	285.15	288.75	296.40	7.65	2.58
బిపిసిఎల్	481.80	462.50	467.55	475.40	7.85	1.65
హెచ్‌పిసిఎల్	398.70	389.30	391.45	395.70	4.25	1.07
భారతి ఎయిర్‌టెల్	346.15	336.25	338.25	341.50	3.25	0.95
టెక్ మహీంద్ర	604.90	586.15	590.35	595.25	4.90	0.82
అంబుజా సిమెంట్స్	263.10	255.65	256.90	258.90	2.00	0.77
ఇన్ఫోసిస్	1,120.60	1,097.80	1,102.80	1,109.15	6.35	0.57
ఐటిసి	273.85	269.30	269.85	271.35	1.50	0.55
ఎంఅండ్ఎం	770.00	743.00	746.00	750.05	4.05	0.54

ఇంటెక్స్ నుంచి ఆక్వా లయన్స్ టి1 లైట్



న్యూఢిల్లీ: మొబైల్స్ తయారీదారు ఇంటెక్స్ సరికొత్త స్మార్ట్‌ఫోన్ 'ఆక్వా లయన్స్ టి1 లైట్'ను మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ధర రూ.4,449గా నిర్ణయించింది. ఇంటెక్స్ ఆక్వా లయన్స్ టి1 లైట్ ఫీచర్లు చూస్తే.. 5 ఇంచ్ హెచ్‌డి డిస్‌ప్లే, 720 x 1280 పిక్సల్స్ స్క్రీన్ రిజల్యూషన్, 1.3 గిగాహెడ్జ్ క్వాడ్‌కోర్ ప్రాసెసర్, 1జిబి ర్యామ్, 8 జిబి స్టోరేజ్, 64 జిబి ఎక్స్‌పాండబుల్ స్టోరేజ్, డ్యూయల్ సిమ్, ఆండ్రాయిడ్ 7.0 నౌగట్, 5 మెగాపిక్సల్ బ్యాక్ కెమెరా, 2 మెగా పిక్సల్ సెల్ఫీ కెమెరా, 4జి వోల్ట్, 2200 ఎంఎహెచ్ బ్యాటరీ సామర్థ్యం ఉన్నాయి. షియోమీకి చెం దిన రెడ్‌మీ 5ఎ స్మార్ట్‌ఫోన్‌కు పోటీగా ఇంటెక్స్ ఈ ఫోన్‌ను తీసుకొచ్చింది.

3జిబి ర్యామ్‌తో ఒప్పొ ఎ71



న్యూఢిల్లీ: చైనా మొబైల్ తయారీ సంస్థ ఒప్పొ తాజాగా ఎ71ను మార్కెట్లోకి విడుదల చేసింది. ఎఐ ఆధారిత ఫోన్ ధర రూ.9,990గా సంస్థ నిర్ణయించింది. ఈ ఫోన్ వినియోగదారులకు ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ ఇండియా, స్నాప్‌డీల్ సైట్లలో అందుబాటులో ఉంది. ఈ ఫోన్‌లో మెమొరీ కార్డు కోసం డెడికేటెడ్ స్లాట్ ఇచ్చారు. దీంతో ఒకేసారి రెండు సిమ్‌లు, ఒక మెమొరీ కార్డును ఈ ఫోన్‌లో వేసుకోవచ్చు. ఈ ఫోన్‌ను పూర్తిగా యూనిబాడీ మెటల్ డిజైన్‌లో తయారు చేశారు. ఈ ఫోన్‌లో ఫింగర్‌ప్రింట్ సెన్సార్ లేదు. ఒప్పో ఎ71 (2018) ఫీచర్లు చూస్తే.. 5.2 ఇంచ్ హెచ్‌డి ఐపిఎస్ తెర, 1280 x 720 పిక్సల్స్ స్క్రీన్ రిజల్యూషన్, 1.8 జిహెచ్ ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 450 ప్రాసెసర్, 2 జిబి ర్యామ్, 16 జిబి స్టోరేజ్, 256 జిబి ఎక్స్‌పాండబుల్ స్టోరేజ్, ఆండ్రాయిడ్ 7.1 నూగట్, డ్యుయల్ సిమ్, 13 మెగాపిక్సల్ బ్యాక్ కెమెరా, 5 మెగాపిక్సల్ సెల్ఫీ కెమెరా, 4జి వోల్ట్, బ్లూటూత్ 4.2, బ్యాటరీ సామర్థ్యం 3000 ఎంఎహెచ్‌గా ఉంది.

స్టాక్ మార్కెట్

ఈరోజు మార్కెట్	ముగింపు	మార్పు	%
సెన్సెక్స్	34300.47	294.71	0.87%
నిఫ్టీ	10539.75	84.80	0.81%

కరెన్సీ మారక రేట్లు

అమెరికన్ డాలర్	63.28
యూరో	76.12
బ్రిటిష్ పౌండ్	85.87
ఆస్ట్రేలియన్ డాలర్	49.75
కెనెడియన్ డాలర్	50.98
ఎమిరైట్ దిర్హామ్	17.23
స్విస్ ఫ్రాంక్	64.89
చైనీస్ యువాన్	9.75
మలేషియన్ రింగిట్	15.83
న్యూజిలాండ్ డాలర్	45.36
హాంగ్‌కాంగ్ డాలర్	8.09
జపనీస్ యెన్	0.56
కువైట్ దినార్	209.96
సౌతాఫ్రికన్ రాండ్	5.14

బులియన్





బంగారం ధర

నగరం	ధర (రూ / 10 గ్రాములు)		
	22 క్యారట్	24 క్యారట్	మార్పు(%)
చెన్నై	28770	30770.05	–0.07%
ముంబై	29400	31443.85	–0.64%
ఢిల్లీ	29100	31122.99	0%
కోల్‌కతా	29570.99	31626.73	–0.34%
కేరళ	27950	29893.05	0.54%
బెంగళూరు	28200	30160.43	0%
హైదరాబాద్	28810	30812.83	0.07%
గల్ఫ్	1393.85	1490.75	–0.45%

వెండి ధర (రూ./ కిలో)

నగరం	బుధవారం	మంగళవారం	మార్పు (%)
చెన్నై	40600.00	40900.00	–0.73
ముంబై	40600.00	40900.00	–0.73
ఢిల్లీ	40600.00	40900.00	–0.73
కోల్‌కతా	40600.00	40900.00	–0.73
హైదరాబాద్	40600.00	40900.00	–0.73



కోడిగుడ్లు (100కు) నెక్ రేటు

హైదరాబాద్	371	విశాఖపట్నం	360
వరంగల్	363	చిత్తూరు	378
విజయవాడ	353	చెన్నై	385
గోదావరి	353	బెంగళూరు	377

బస్సులో సిసిటివిలు మహిళలకు భద్రతనివ్వలేవు : మేనక గాంధీ



న్యూఢిల్లీ: బస్సులో సిసిటివిలు ఏర్పాటు చేయడం వల్ల మహిళలపై అత్యాచారాలను నిరోధించడం లేక వారి భద్రతకు ఎలాంటి ప్రయోజనం ఉండబోదని కేంద్ర మంత్రి మేనక గాంధీ సోమవారం అన్నారు. మహిళల భద్రతకు నిర్భయ నిధిని వినియోగించడంపై మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్య చేశారు. ఈ నిధిని 2012 డిసెంబర్‌న వైద్య విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారం కేసు తర్వాత ఏర్పాటు చేశారు. 'సిసిటివి అనేది ఫిక్స్ చేసే వస్తువు. ఎవరైనా దాని ముందుకొచ్చి మరీ మహిళపై అత్యాచారం చేయరు. పైగా అది మూడు రోజులకు మించి ఉండదు. జనం కిక్కిరిసి ఉండే బస్సులో కాక వేరే విధంగా అత్యాచారం జరుగుతుంది' అని ఆమె వివరించారు. 'ఇదివరలో రాజస్థాన్ రాష్ట్ర రవాణా బస్సులో సిసిటివిలు ఉపయోగించారని, కానీ అది విఫలమైంది' అని మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి మేనక గాంధీ అన్నారు. మహిళల భద్రతకు కొత్త ఆలోచనలు చేయాలని అన్నారు. నిర్భయ నిధిని 2013లో ఏర్పాటు చేశారు. 2013 నుంచి 2017 మధ్య కాలంలో దానికోసం రూ. 3,100 కోట్లు కేటాయించారు. తదుపరి ఆర్థిక సంవత్సరంలో దానికి మరో రూ. 500 కోట్లు చేర్చారు.

కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడిగా కంబర్

న్యూఢిల్లీ : రచయిత, ప్రముఖ కన్నడ కవి చంద్రశేఖర కంబర్ కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత అయిన కంబర్.. సాహిత్య అకాడమీ అధ్యక్ష ఎన్నికల్లో మరాఠీ రచయిత బాల్‌చంద్ర వి నెమాడే, ఒడిశా రచయిత ప్రతిభా రాయ్‌లతో పోటీ పడ్డారు. కంబర్ ప్రస్తుతం అకాడమీ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. సోమవారం జరిగిన ఈ ఎన్నికల్లో కంబర్ విజయం సాధించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడిగా కంబర్ ఎన్నికై ఈ పదవి చేపట్టిన మూడో కన్నడ వ్యక్తిగా నిలిచారు. గతంలో కర్ణాటకకుచెందిన వినాయక కృష్ణ గోకక్ (1983), యూఆర్ అనంతమూర్తి (1993) అకాడమీ అధ్యక్షులుగా వ్యవహరించారు. 1937 జనవరి 2న జన్మించిన కంబర్ పలు కన్నడ సినిమాలకు దర్శకత్వం కూడా వహించారు. హంపీలోని కన్నడ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక ఉప కులపతిగా కూడా ఉన్నారు. 1991లో సాహిత్య అకాడమీ అవార్డు, 2011లో జ్ఞానపీఠ్ అవార్డు అందుకున్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది.

అనాథ హిందూ యువకుడికి పెళ్లి చేసిన ముస్లిం దంపతులు

డెహ్రాడూన్ : కుల,మతాల పేరిట అరాచకాలు సాగుతున్న నేటి తరుణంలో డెహ్రాడూన్ నగరానికి చెందిన ఓ ముస్లిమ్ కుటుంబం ఓ హిందూ అనాథ బాలుడిని దత్తత తీసుకొని అతనికి అతని సంప్రదాయం ప్రకారం హిందూ యువతితో వివాహం జరిపించి మానవత్వాన్ని చాటుకుంది. డెహ్రాడూన్ నగరానికి చెందిన మొయినుద్దీన్, కౌసర్ దంపతులు రాకేష్ రస్తోగి అనే 12 ఏళ్ల అనాథ హిందూ బాలుడిని దత్తత తీసుకున్నారు. దత్తత తీసుకున్న హిందూ అనాథ బాలుడికి పెళ్లీడు వచ్చాక సోనీ అనే హిందూ యువతితో హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసి తమ పెద్ద మనసును చాటుకున్నారు.

జార్ఖండ్‌లో నదిలో పడ్డ వాహనం

దుమ్కా : జార్ఖండ్‌లో ఘోర ప్రమాదం సంభవించింది. దుమ్కా జిల్లాలో సోమవారం ఓ వాహనం అదుపుతప్పి వంతెన రేలింగ్‌ను ఢీకొని నదిలో పడిపోయింది. ఈ ఘటనలో ఎనిమిది మంది దుర్మరణం పాలయ్యారు. మరో ఇద్దరు గాయపడినట్లు ఓ అధికారి పేర్కొన్నారు. డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడం వల్లే జామ పోలీస్‌స్టేషన్ పరిధి లాగ్లా గ్రామ సమీపంలోని జోరియా నదిపై ఉన్న వంతెన రేలింగ్‌ను ఢీకొట్టినట్లుగా తెలుస్తోందన్నారు.

అవమానం భరించలేక ఆత్మహత్య

ముంబయి : మహారాష్ట్ర రాజధాని ముంబయిలో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 35 ఏళ్ల యువకుడిపై నలుగురు వ్యక్తులు దాడి చేయడమే కాకుండా నిందితుల్లో ఒకడు తన బూటుపై ఉమ్మి దానిని నాకమని ఒత్తిడి చేయడంతో అవమానం భరించలేని ఆ యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు సోమవారం పోలీసులు పేర్కొన్నారు. కాశిం షేక్‌పై నలుగురు వ్యక్తులు వ్యక్తంగా శత్రుత్వం పెంచుకున్నారని, ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి దక్షిణ ముంబయి కుఫీ పరేడ్ ప్రాంతంలో ఉన్న మార్కెట్ సమీపంలో జనసమూహం మధ్యే కాశింపై ఆ నలుగురు దాడి చేశారన్నారు. అయితే దాడి నుంచి కాశిం తప్పించుకునప్పటికీ ఆ అవమానాన్ని భరించలేక శనివారం ఉదయం కుఫీ పరేడ్‌లో ఉన్న తన నివాసంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు అధికారులు వెల్లడించారు. సూసైడ్ నోట్‌లో తనపై దాడి చేసిన నలుగురు వ్యక్తుల పేర్లను రాశాడని, వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరాడన్నారు. ఈ సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు ఇస్మాయిల్ షేక్ (47), అక్బర్ షేక్ (35), కరియా పవ్సే (35), అఫ్జల్ ఖురేషీ (44)లను శనివారం సాయంత్రం అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. వారిపై ఐపిసి 306 సెక్షన్ కింద కేసు నమోదు చేశామని, దర్యాప్తు కొనసాగుతున్నట్లు వారు వివరించారు.

కశ్మీర్ ఐజిపిగా స్వయం ప్రకాశ్

శ్రీనగర్ : ఇండియన్ పోలీస్ సర్వీస్ 2000 సంవత్సర బ్యాచ్‌కు చెందిన అధికారి స్వయం ప్రకాశ్ పణి కశ్మీర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజిపి)గా సోమవారం బాధ్యతలు చేపట్టారు. పణి (41) జమ్మూకశ్మీర్ కేడర్‌కు చెందిన ఐపిఎస్ అధికారి. గత వారం ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కశ్మీర్ ఐజిపి పోస్టుకు పణి పేరు పరిశీలనకు వచ్చినట్లు ఓ పోలీస్ అధికారి చెప్పారు. ఇంతకు ముందు కశ్మీర్ ఐజిపిగా ఉన్న మునీర్ అహ్మద్ ఖాన్ సెక్యూరిటీ, హోంగార్డ్స్ అదనపు డిజిపిగా నియామకం కావడంతో ఈ స్థానంలో స్వయం ప్రకాశ్ పణిని నియమించినట్లు అధికారులు వెల్లడించారు. పణి దక్షిణ కశ్మీర్ రేంజ్ డిఐజిగా, గుల్గామ్, కతువా సీనియర్ ఎస్‌పి వంటి అనేక కీలక పదవులను చేపట్టారు. అదే విధంగా ఎన్ఐఎ, ఐబిలోనూ పణి సేవలందించారు.


పోలీసులపై నిందితుడి బంధువుల దాడి

దేవాస్ : మధ్యప్రదేశ్‌లో పోలీసులపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. పోలీసు కస్టడీ నుంచి తప్పించుకున్న ఓ నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లిన పది మంది పోలీసులపై అతని బంధువులు దాడి చేసినట్లు ఓ అధికారి తెలిపారు. ఈ దాడిలో పోలీసులందరికీ గాయాలయ్యాయన్నారు. దొంగతనం కేసుతో సంబంధమున్న సీతారామ్ గుర్జార్ (23) పోలీసు కస్టడీలో ఉన్నాడు. అయితే చేతికి బేడీలు ఉన్నప్పటికీ ఆదివారం దేవాస్ జిల్లాలోని టోంక్ ఖుర్ద్ పోలీస్ స్టేషన్ నుంచి తప్పించుకున్నాడు. గుర్జార్ తన సొంత గ్రామమైన చందగఢ్‌లో ఉన్నట్లు సమాచారం తెలియడంతో పోలీసు బృందం అతన్ని పట్టుకునేందుకు అక్కడికి వెళ్లింది. ఈ నేపథ్యంలో నిందితుడి బంధువులు కొంతమంది పోలీసులపై కాల్పులు జరపగా, మరికొంత మంది రాళ్లు రువ్వారు. ఈ దాడిలో పది మంది పోలీసులకు గాయాలైనట్లు టోంక్ ఖుర్ద్ స్టేషన్ ఇన్‌చార్జ్ జెజి చౌక్సే పేర్కొన్నారు.

రైల్వే మరుగుదొడ్లు ఇకపై చౌక

న్యూఢిల్లీ: రైల్వే మరుగుదొడ్లను ఉపయోగించడం ఇకపై చౌక కానుంది. చిన్న రైల్వే స్టేషన్లలోనైతే ఇది ఉచితం కానుంది. ఈ మేరకు రైల్వే బోర్డు కొత్త ప్రతిపాదన చేసింది. ప్రస్తుతం 'చెల్లించి, ఉపయోగించు కునే' విధానం కింద రైల్వే స్టేషన్లలో మరుగుదొడ్లను నిర్మించడం, వాటి నిర్వ హణ బాధ్యతలు చేపట్టడానికి కాంట్రాక్టర్లకు అనుమతించారు. వారు మార్కెట్ ధరను ఉపయోగించినందుకు వసూలు చేస్తున్నారు. అయితే కొత్త విధానం ప్రకారం రైల్వే మరుగుదొడ్లను ప్రజలు ఉచితంగా ఉపయోగించవచ్చా లేక చెల్లించాలా అన్నది నిర్ణయించే అధికారం డివిజినల్ రైల్వే మేనజర్ల(డిఎంఆర్‌లు)కు ఇచ్చారు. ఇకపై ఆర్జించే కాంట్రాక్టా లేక సేవా కాంట్రాక్టా అనేది ఫిబ్రవరి 2న జరిగే రైల్వే బోర్డు మీటింగ్ తర్వాత తేలనుంది. ఆ విధానం గురించి ఫిబ్రవరి 7న అన్ని జోనల్ రైల్వేలకు బోర్డు పంపిన లేఖలో పేర్కొంది. సేవా కాంట్రాక్టు కింద మరుగుదొడ్లు ఉచితం లేక స్వల్ప చెల్లింపుకే ఉపయోగించుకునే వీలుంటుంది. అనేక చిన్న రైల్వే స్టేషన్లలో ప్రజలు చెల్లించి ఉపయోగించుకునే మరుగుదొడ్లు ఉపయోగించుకోకుండా బహిర్భూమిలోనే విసర్జిస్తున్నారు. అయితే ఇకపై మరుగుదొడ్లు ఉచితమా, లేక చెల్లించాలా అన్నది ఆయా డిఆర్‌ఎంలు నిర్ణయించనున్నారు.

సరిహద్దు ఉద్రిక్తం!



శ్రీనగర్‌లో కాల్పులు.. జవాను మృతి

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని సుంజ్వాన్‌లో ఆర్మీ శిబిరంపై ఉగ్రదాడి ఘటన మరవకముందే శ్రీనగర్‌లోని సిఆర్‌పిఎఫ్ శిబిరంపై ముష్కరులు దాడికి యత్నించారు. సోమవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనలో ఉగ్రవాదుల ప్రయత్నాన్ని భద్రతా సిబ్బంది తిప్పికొట్టారు. శిబిరం వైపు దూసుకువస్తున్న ముష్కరులపై అక్కడి సిబ్బంది కాల్పులు జరపడంతో వారు పరారయ్యారు. అయితే పరారైన ఉగ్రవాదులు కరన్ నగర్‌లోని ఓ ఇంట్లో దాక్కొన్నారు. సమాచారమందుకున్న సిఆర్‌పిఎఫ్ బలగాలు ఆ ఇంటిని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో భద్రతా సిబ్బందిపైకి ముష్కరులు కాల్పులు జరిపారు. దీంతో సిబ్బంది కూడా ఎదురు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో సిఆర్‌పిఎఫ్ జవాను తీవ్రంగా గాయపడి, అనంతరం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతున్నట్లు చెప్పారు. సోమవారం తెల్లవారుజామున 4.30గంటల ప్రాంతంలో ఆయుధాలు ధరించిన ఇద్దరు వ్యక్తులు సిఆర్‌పిఎఫ్ శిబిరం వైపు రావడాన్ని అక్కడున్న సెంట్రీ గుర్తించాడు. వెంటనే అప్రమత్తమై వారిపై కాల్పులు జరిపాడు. దీంతో ఉగ్రవాదులు అక్కడి నుంచి పారిపోయి వచ్చి ఓ పాడుపడిన ఇంట్లో దాక్కొన్నారు.

ఉగ్రదాడుల ప్రాంతంలో రక్షణ మంత్రి ఏరియల్ సర్వే

రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం జమ్మూలోని సంజువాన్ ఆర్మీ శిబిరాన్ని సందర్శించారు. మూడురోజుల క్రితం సంజువాన్ ఆర్మీ శిబిరంపై జైషే ఉగ్రవాదులు దాడి చేయడంతో ఇప్పటికీ గాలింపు చర్యలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జమ్మూలో సోమవారం పర్యటించిన రక్షణ మంత్రి సీతారామన్ దాడి జరిగిన ప్రాంతాన్ని ఏరియల్ సర్వే ద్వారా వీక్షించారు. అనంతరం దాడిలో గాయపడి సత్వారి ఆర్మీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జవాన్లను పరామర్శించారు. దాడి అనంతర పరిస్థితిని ఆర్మీ ఉన్నతాధికారులతో సమీక్షించారు. గతంలో డోక్లాం ప్రతిష్ఠంభణ సమయంలోనూ డోక్లాంనాథూలా స్టైచ్ వెంబడి సీతారామన్ ఏరియల్ సర్వే జరిపారు.

నిందలు వేస్తే దాడులు తప్పవు

జమ్ముకశ్మీర్‌లోని సుంజ్వాన్ ప్రాంతంలో సైనిక శిబిరంపై దాడికి పాల్పడింది పాకిస్థాన్‌కు చెందిన జైషే ఉగ్రవాదులని భారత అధికారులు అనుమానిస్తున్నారు. అయితే దీనిపై పాక్ స్పందిస్తూ..తమపై నిందలు వేస్తే కశ్మీర్ సరిహద్దు మీదుగా దాడులు చేస్తామని పాక్ హెచ్చరించింది. పూర్తిగా విచారణ జరపకుండానే భారత్ తమపై నిందలు వేస్తోందని ఇది సహించబోమని పాక్ విదేశాంగ శాఖ ఆరోపించింది. కశ్మీర్‌లోని ఉరి సెక్టార్‌లో పాక్ ఉగ్రవాదులు భారత సైనిక శిబిరాలపై దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో 18 మంది సైనికులు అమరులయ్యారు. దీనికి ప్రతీకారచర్యగా 2016 లో పాకిస్థాన్‌పై భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేసింది. ఆదివారం జైషే ఉగ్రవాదులు చేసిన దాడుల్లో చనిపోయిన ఆరుగురిలో ఐదుగురు జవాన్లు ఉన్నారు. ఉగ్రదాడితో ఆ ప్రాంతమంతా హైఅలర్ట్ ప్రకటించారు. ముందస్తు చర్యల్లో భాగంగా అగ్నిమాపక దళాలు అక్కడికి చేరుకున్నాయి

తప్పించుకున్న ఉగ్రవాదిపై ఎన్ఐఎ దర్యాప్తు

ఇక్కడి శ్రీ మహారాజా హరిసింగ్ ఆసుపత్రి నుంచి తప్పించుకున్న లష్కరే తయిబా ఉగ్రవాది మహ్మద్ నవీద్ ఝాట్ కేసు దర్యాప్తును నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఎ) సోమవారం చేపట్టింది. ఈ విషయాన్ని ఎన్ఐఎ ప్రతినిధి తెలిపారు. ఫిబ్రవరి 6న చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకొచ్చిన ఝాట్ తప్పించుకున్న ఘటనపై ఎన్ఐఎ కేసు నమోదు చేసింది. శ్రీనగర్ జిల్లాలోని కరణ్ నగర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసినట్లు ఎన్ఐఎ తెలిపింది. నాడు ఉగ్రవాది తప్పించుకున్న కేసులో ముస్తాఖ్ అహ్మద్, బాబర్ అహ్మద్ అనే ఇద్దరు పోలీసులు చనిపోయిన సంగతి తెలిసిందే. పిస్తోలుతో ఇద్దరు పోలీసులను కాల్చి చంపి ఆ ఉగ్రవాది తప్పించుకున్నాడు. పాకిస్థాన్‌కు చెందిన 22 ఏళ్ల లష్కరే తయిబా ఉగ్రవాది నవీద్ ఝాట్ 2014లో దక్షిణ కశ్మీర్‌కు చెందిన కుల్గావ్‌లో పట్టుబడ్డాడు.

మందుగుండు పేలుడులో సైనిక జవాను మృతి

రాజస్థాన్‌లోని పోఖ్రాన్ ఫైరింగ్ రేంజిలో సోమవారం కొన్ని మందుగుండు సామాగ్రి పేలి సైనిక జవాను మృతి చెందాడని, మరో జవానుకు గాయాలయ్యాయని సైనిక వర్గా లు తెలిపాయి. కొన్ని రాకెట్ లాంఛర్లతో మందుగుండు సామాగ్రిని ధ్వంసం చేయడానికి జవానులు ప్రయత్నించగా అవి పేలలేదు.
కానీ సాయంత్రం 4 గంటలకు జరిగిన దుర్ఘటనలో ఓ జవాను మృతి చెందగా, మరొక రు గాయపడ్డారని ఆ వర్గాలు తెలిపాయి. మందుగుండు సామాగ్రి సరిగ్గా పనిచేయకపోవడం వల్లే ఈ పేలుడు ఘ టన జరిగి ఉంటుందని భావిస్తున్నారు. ఈ ఘటన దర్యా ప్తుకు ఆదేశించారు. చనపోయిన సైనిక జవాను 14 ఇంజినీరింగ్ రెజిమెంటుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు.

జై షా అవినీతిపై మాట్లాడండి

ప్రధాని మోడీకి రాహుల్ సూచన



రాయ్‌చూర్(కర్నాటక): ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సోమవారం సైతం తన మాటల దాడిని కొనసాగించారు. బిజెపి అధ్యక్షుడు అమిత్ షా కుమారుడు జై షా అవినీతిపై వచ్చిన ఆరోపణలపై మాట్లాడాలన్నారు. ఆయన రాయ్‌చూర్ జిల్లాలో రోడ్డు పక్కన సమావేశాల్లో ప్రసంగించారు. ఎన్నికలు జరుగనున్న కర్నాటకలో రాహుల్ గాంధీ 'జనాశీర్వాద్ యాత్ర' కింద మూడో రోజు పర్యటన చేస్తున్నారు. అవినీతి అన్ని వైపులా ప్రధాని చూడాలన్నారు. 'ఒకవేళ అవినీతిపై మాట్లాడాలనుకుంటే జై షా అవినీతిపై కూడా కొంత మాట్లాడండి. మూడు నెలల్లో రూ. 50,000తో అతడు రూ. 80 కోట్లు ఎలా సంపాదించాడో వివరించాలి. ఇదంతా మీరు దేశ ప్రజలకు వివరించాలి' అని రాహుల్ అన్నారు. కర్నాటకలోని బిజెపి నాయకులను ఆయన విమర్శించారు. 'మోడీజీ మీరు అవినీతిపై మాట్లాడాలనుకుంటే మీ కుడి ఎడమల ఎంత అవినీతి ఉందో చూడండి. ఒకపక్క యెడియురప్ప కొన్నాళ్లు జైలులో గడిపారు. దాదాపు నలుగురు మాజీ మంత్రులు జైలుకు వెళ్ళారు. అంతేకాక 11 మంది నాయకులు అవినీతి ఆరోపణలపై రాజీనామా చేశారు' అని రాహుల్ గాంధీ అన్నారు. ఉద్యోగాలు సృష్టించడం, రైతుల కష్టాలు తీర్చడంలో మోడీ విఫలమయ్యారని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగంలోని 371(జె) ఆర్టికల్, హైదరాబాద్‌కర్నాటక ప్రాంతానికి ప్రత్యేక హోదా ఇవ్వడం, యువతకు ఉద్యోగాలు వంటివి ఇచ్చిందన్నారు. ఒకవేళ ఓటేసి మళ్లీ కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే మరింత బాగా పనిచేయగలదని చెప్పారు. హైదరాబాద్‌కర్నాటక ప్రాంతంలో బీదర్, యాద్గిర్, రాయ్‌చూర్, కోపల్, బళ్లారి, కలబురగి జిల్లాలు ఉన్నాయి. ఈ ప్రాంతం 1948 వరకు నిజామ్ పాలిత ప్రాంతంగా ఉండేది.

ఐటి దాడుల్లో రూ.195 కోట్లు

బెంగళూరు: కర్నాటక కోస్తా ప్రాంతంలో చేపల ప్రాసెసింగ్ వ్యాపారానికి సంబంధించిన సంస్థలపై దాడుల్లో రూ. 195 కోట్ల లెక్క చూపని ఆదాయాన్ని పట్టుకొన్నట్లు ఆదాయం పన్ను శాఖ తెలిపింది. రూ. 195 కోట్ల మేర ఆ సంస్థలు పన్నులు ఎగ్గొట్టి, అక్రమ సంపదను దాచాయని అధికార్లు చెప్పారు. ఇటీవల జరిగిన ఈ దాడుల వివరాలను తాజాగా బయటపెట్టారు. ఒక చైనా కంపెనీ మధ్యవర్తులకు దేశం వెలుపల అక్రమంగా ముట్టజెపుతున్న వ్యవహారాన్ని అధికార్లు బయటపెట్టారు. హవాలా మార్గంలో ఆ చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. గత వారం ఐదు రాష్ట్రాల్లోని 43 ఆవరణలో సర్వేలు, సోదాలు జరిపి కొన్ని విదేశీ అకౌంట్ హోల్డింగ్స్‌ను కనుగొన్నట్లు కూడా ఆదాయం పన్ను శాఖ తెలిపింది.

కర్నాటకలో దున్నల పందెంపై స్టేకు నిరాకరణ

సుప్రీంకోర్టులో వచ్చే నెల 12న తుది విచారణ



న్యూఢిల్లీ: కర్నాటకలో కంబాలా దున్నపోతుల పందెంపై తాత్కాలిక స్టే మంజూరు చేయడానికి సుప్రీంకోర్టు సోమవారం నాడు నిరాకరించింది. న్యాయమూర్తులు ఎఎం ఖన్విల్కర్, డివై చంద్రచూడ్‌తో కూడిన బెంచ్ ఈ అపీల్‌పై తుది విచారణను వచ్చే నెల (మార్చి) 12కు వాయిదా వేసింది. జంతు హక్కుల సంస్థ పేటా (పీపుల్ ఫర్ ఎతికల్ ట్రీట్మెంట్ ఆఫ్ యానిమల్స్) తరఫున సీనియర్ అడ్వొకేట్ సిద్ధార్థ లూథ్రా హాజరయ్యారు. కంబాలాను అనుమతించే రాష్ట్ర ప్రభుత్వ ఆర్డినెన్స్ తీరిపోయింది కనుక ఈ పందేనికి న్యాయపరమైన అనుమతి లేదని ఆయన వాదించారు. ఈ పందెగకు వీలు కల్పించడం కోసం రాష్ట్ర మంత్రివర్గం జనవరి 28న జంతువులపట్ల క్రూరత్వం నిరోధక చట్టాన్ని సవరించింది. 1960 చట్టంలోని సెక్షన్ 59ని సవరించింది. ఆ సెక్షన్ జంతువులపట్ల అనవసరపు హింస ప్రేరేపణను నిషేధిస్తోంది. కర్నాటకలో కొన్ని చోట్ల ఎడ్లబండ్ల పోటీలు జరుగుతాయి. ముఖ్యంగా కోస్తా జిల్లాలయిన ఉడుపి, దక్షిణ కన్నడలలో ఈ పోటీలు జరుగుతాయి. బురదతో నిండిన సమాంతర చేలలో ఆ ఎడ్లబళ్లను పరుగెత్తించి వేగంగా వచ్చిన దానిని విజేతగా ప్రకటిస్తారు. ప్రస్తుత కంబాలా పందెంలో కాడికి జోడు దున్నపోతులను కట్టి పరుగెత్తిస్తారు. నవంబర్ నుంచి మార్చిలోగా పండుగల ఈ కంబాలా వేడుక జరుగుతుంది. జోడు దున్నపోతులు కాడెతో పరుగుపెట్టడాన్ని ఒక వ్యక్తి పర్యవేక్షిస్తాడు. పంట దిగుబడి బాగుండాలని దీవించేలా దేవతలను సంతోష పెట్టడానికి కంబాలా జరుపుతారు. రానున్న కంబాలా ఉత్సవాన్ని పేటా వ్యతిరేకిస్తోంది. దానిని నిషేధించాలని డిమాండ్ చేస్తోంది. ఇంతకు ముందు జంతు హక్కుల మరో సంస్థ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ యానిమల్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఎపిఒ) కర్నాటకలో సాంప్రదాయక దున్నల పందేలాను చట్టబద్ధమైనవిగా ప్రకటించాలని సుప్రీంకోర్టును కోరింది.

శిక్షపడిన వ్యక్తి ఎలా పార్టీ అధినేతగా కొనసాగుతాడు?

న్యూఢిల్లీ: నేర చరిత్ర కలిగిన అవినీతికర వ్యక్తిని ఒక రాజకీయ పార్టీ అధిపతిగా ఎలా కొనసాగిస్తారని భారత ప్రధాని న్యాయమూర్తి దీపక్ మిశ్రా సోమవారం నాడు ప్రశ్నించారు. అటువంటి తీవ్ర లోపం పెట్టుకొని ఎన్నికలలో పవిత్రత ఎలా ఆశించగలమని ఆయన అడిగారు. అయితే ఆ పార్టీ ఏమిటో, ఆ వ్యక్తి ఎవరో ఆయన చెప్పలేదు. ఒక రాజకీయ పార్టీకి అధిపతిగా అటువంటి నేరస్థుడు ఉంటే ప్రజాస్వామ్యం మరింతగా దెబ్బతినిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేరస్థుడైన వ్యక్తి రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను స్వయంగా ఎంపిక చేయడం పెద్ద అపసవ్యమని జస్టిస్ దీపక్ మిశ్రా వ్యాఖ్యానించారు. ముగ్గురు జడ్జీల బెంచ్ సారథిగా ఒక కేసులో ఆయన ఇలా అన్నారు. అనేక తీర్పులకు కూడా ఈ పరిస్థితి వ్యతిరేకమని చెప్పారు. ఒక వ్యక్తి వ్యక్తిగత స్థాయిలో ఎన్నికల్లో పోటీ చేయకుండా రాజకీయ పార్టీ అనే గ్రూపును కడతాడని ఆయన వివరించారు. ఒక మంచి పని చేయడానికి గ్రూపు కట్టడం యోగ్యతేనని, పాలనా వ్యవహారాలకు వచ్చే సరికి పరిస్థితి వేరని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విషయంలో స్పందన దాఖలు చేయడానికి ప్రభుత్వానికి కొంత వ్యవధి అవసరమని అదపు సొలిసిటర్ జనరల్ పింకి ఆనంద్ బదులిచ్చారు. నేరస్థులుగా ధ్రువపడినవారు రాజకీయ పార్టీల కార్యనిర్వాహక పదవులు అలంకరించకుండా నిషేధించడానికి ఎన్నికల సంస్కరణ అవసరమని కోర్టు సూచించింది. ఈ కేసును వచ్చే రెండు వారాల తర్వాత తదుపరి విచారణకు వాయిదా వేసింది.

ఆర్మీ మేజర్‌పై కేసు... ఎఫ్ఐఆర్‌పై సుప్రీం స్టే

న్యూఢిల్లీ: ఆర్మీ అధికారులపై ఇటీవల షోపియాన్‌లో దాఖలైన ఎఫ్ఐఆర్‌పై సుప్రీంకోర్టు స్టే విధించింది. కేసు ఎందుకు నమోదు చేశారో రెండు వారాల్లోగా సమాధానం చెప్పాలంటూ కేంద్రంతో పాటు జమ్మూకశ్మీర్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఆర్మీ మేజర్ ఆదిత్య కుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని సవాలు చేస్తూ ఆయన తండ్రి లెఫ్టినెంట్ కల్నల్ కరమ్వీర్ సింగ్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. షోపియాన్‌లో ఇటీవల ఆర్మీ వాహనంపై రాళ్లు రువ్విన ఆందోళనకారులపై సైనికులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ కాల్పుల్లో ఇద్దరు యువకులు మరణించడంతో జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. దీంతో అక్కడి పోలీసులు కాల్పులకు మేజర్ ఆదిత్యనాథ్‌ను బాధ్యుడిని చేస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. విధి నిర్వహణలో ఉన్న తమ కుమారుడిపై అక్రమంగా కేసు నమోదు చేశారని, దీన్ని కొట్టివేయాలంటూ ఆదిత్యనాథ్ తండ్రి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సైనిక సిబ్బందిని, ఆర్మీ ఆస్తులను కాపాడుకునే క్రమంలోనే కాల్పులు జరిగాయని నివేదించారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఆ ఎఫ్ఐఆర్‌పై స్టే విధించింది. ఎఫ్ఐఆర్ ఆధారంగా ఆదిత్యపై బలవంతంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.

సిబిఐ సిట్ దర్యాప్తు ఘోరం

న్యూఢిల్లీ: మణిపూర్‌లో సైన్యం, అసోం రైఫిల్స్, పోలీసులు సాగిస్తున్న నకిలీ ఎన్‌కౌంటర్ హత్యలపై సిబిఐ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తులో పురోగతి లేనందుకు సుప్రీంకోర్టు సోమవారం నాడు అసంతృప్తి వ్యక్తం చేసింది. అటువంటి హత్యలకు సంబంధించిన 42 కేసులు నమోదయినట్లు సుప్రీంకోర్టుకు సిబిఐ సిట్ తెలిపింది. న్యాయమూర్తులు ఎంబి లోకూర్, యుయు లలిత్‌లతో కూడిన బెంచ్ ముగ్గురు వ్యక్తులను సిట్‌తో కలిసి దర్యాప్తునకు పంపి సహకరించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) ని ఆదేశించింది. ప్రత్యేక దర్యాప్తు బృందం ఈ కేసులలో సాగించిన దర్యాప్తుపట్ల అసంతృప్తిని బెంచ్ వ్యక్తం చేసింది. ప్రస్తుతానికి 17 కేసులను ఎన్‌హెచ్‌ఆర్‌సి పర్యవేక్షణకు బెంచ్ అప్పగించింది. సిట్ సమర్పించిన దర్యాప్తు స్థాయీ నివేదికపట్ల కూడా బెంచ్ అసంతృప్తి వ్యక్తం చేసింది. తదుపరి విచారణను మార్చి 12కు వాయిదా వేసింది.

మూసివేసిన సబ్ జైళ్లలో 'సంరక్షణ గృహాలు'

హైదరాబాద్: మూసివేసిన 14 సబ్ జైళ్లలో 'షెల్టర్ హోమ్స్' ప్రారంభించాలని తెలంగాణ జైళ్ల శాఖ నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా గల ఈ 14 సబ్ జైళ్లను తగినంత మంది ఖైదీలు కొరవడడంతో మూసివేసినట్లు ఉన్నతాధికారి ఒకరు సోమవారం నాడు చెప్పారు. ఈ ఏడాది అంతానికి మరి నాలుగైదు సబ్ జైళ్లను కూడా అదే కారణంపై మూసివేయాలని అనుకొంటున్నట్లు అధికార్లు చెప్పారు. చూపు సరిగా ఆనని వారు, మానసికంగా వైకల్యంగల వారి కోసం సంరక్షణ గృహాలుగా వాటిని మార్చనున్నట్లు ఆ అధికార్లు చెప్పారు. ప్రపంచంలోకే ఏ జైళ్ల శాఖ ఇంత నవీన దృష్టిగల సంస్కరణను అమలు పర్చలేదని జైళ్ల డిజి వికె సింగ్ తెలిపారు. 'ఆనంద్ ఆశ్రమ' తరహాలో ఈ గృహాలను నిర్వహించనున్నట్లు చెప్పారు.

కార్తీ చిదంబరానికి మళ్లీ ఇడి సమన్లు

న్యూఢిల్లీ : అక్రమ నగదు చెలామణీ కేసులో కార్తి చిదంబరానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) తాజాగా సోమవారంనాడు సమన్లు జారీచేసింది. ఈనెల 15న విచారణకు హాజరు కావాలని వీటిలో సూచించింది. ఈ నెల 2న విచారణకు హాజరుకావాలని ఇదివరకు ఇడి సమన్లు జారీచేసింది. ఈ కేసుకు సంబంధించి దరఖాస్తు సుప్రీంలో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు హాజరుకాలేనని ఆయన తెలియజేశారు. సమన్లపై స్పందించేందుకు ఆయన అందుబాటులోకి రాలేదు.

'జయ' ఫొటోపై అసెంబ్లీలో ఆందోళన

చిత్రపటాన్ని తొలగించాలని హైకోర్టును ఆశ్రయించిన డిఎంకె



చెన్నై: తమిళనాడు మాజీ సిఎం జె.జయలలిత నిలువెత్తు చిత్రపటాన్ని అసెంబ్లీలో మంగళవారం ఆవిష్కరించారు. ఏడడుగుల ఈ చిత్రపటాన్ని స్పీకర్ పి.ధన్‌పాల్ ఉదయం 9.30 గంటల ప్రాంతంలో ఆవిష్కరించగా, ముఖ్యమంత్రి ఎడప్పాడి కె.పళనిస్వామి, ఉప ముఖ్యమంత్రి ఓ పన్నీర్ సెల్వం తదితరులు హాజరయ్యారు. అయితే జయ చిత్రపటం ఆవిష్కరించిన గంటకే డిఎంకె ఈ వ్యవహారాన్ని రచ్చకీడ్చింది. అవినీతి ఆరోపణలపై సుప్రీంకోర్టు దోషిగా నిర్ధారించిన జయలలిత ఫొటోను తక్షణం తొలగించాలని ఆదేశించాలంటూ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. చీఫ్ జస్టిస్ ఇందిరా బెనర్జీ, జస్టిస్ అబ్దుల్ ఖుద్దోస్‌తో కూడిన ఫస్ట్ బెంచ్ కోర్టు కార్యక్రమాలను ప్రారంభించగానే డిఎంకె సీనియర్ కౌన్సిల్ పి.విల్సన్ ఈ విషయాన్ని కోర్టు దృష్టికి తెచ్చారు. జయలలిత ఫొటోను అసెంబ్లీ నుంచి తొలగించాల్సిందిగా డిఎంకె వేసిన పిటిషన్‌ను తక్షణ విచారణకు చేపట్టాల్సిందిగా కోర్టును ఆయన కోరారు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సిబిఐ జారీ చేసిన లుక్ ఔట్ నోటీసును సవాలు చేస్తూ కార్తి చిందబరం వేసిన పిటిషన్‌పై బెంచ్ విచారణ జరపాల్సి ఉన్నందున ఈ పిటిషన్‌పై విచారణను మంగళవారం చేపడతామని కోర్టు తెలిపింది.

త్రిపురలో వచ్చే ప్రభుత్వం మాదే

అగర్తలా: త్రిపురలో బిజెపి తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదని, అది 20వ కాషాయ పాలిత రాష్ట్రం కాగలదని బిజెపి అధ్యక్షుడు అమిత్ షా అన్నారు. పార్టీ ఆదివారం విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో చేసిన వాగ్దానాలన్నీ అమలుచేయగలదని ఆయన ఓటర్లకు చెప్పారు. ఇక్కడ సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. 'వివిధ నియోజక వర్గాల్లో వాతావరణం, ప్రచారం చూశాక త్రిపురలో తదుపరి బిజెపి ప్రభుత్వమే రాగలదు, అది 20వ కాషాయ ప్రభుత్వం కాగలదు' అని ఆయన అన్నారు. 'మణిపూర్, అసోంల్లో బిజెపికి పట్టుకానీ, ఎంఎల్‌ఎలు ఉండేవారు అంతగా ఉండేవారు కాదని, కానీ ప్రధాని నరేంద్ర మోడీ జనాదరణ, బిజెపి కార్యక్రమాల వల్ల ఆ రెండు ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వచ్చింది' అని వివరించారు. అదే విధంగా త్రిపుర కూడా బిజెపి ప్రభుత్వం రాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. త్రిపురలో 25 ఏళ్లపాటు వామపక్షం పాలించినప్పటికీ ఆ రాష్ట్రం వెనుకబడి ఉందని అన్నారు. ఇళ్లకు మంచి నీరు, ఆరోగ్య సేవలు, విద్యుత్ సరఫరా, మౌలికవసతులు, పెట్టుబడులను రాబట్టడంలో వెనుకబడిందన్నారు. త్రిపురలో 1993 నుంచి సిపిఐ(ఎం) అధికారంలో ఉందని, 1978 నుంచి 1988 వరకు కూడా వామపక్షం అక్కడ అధికారంలో ఉందని ఆయన అన్నారు. వామపక్షం 25 ఏళ్లు పాలించినా ఆ రాష్ట్రం వెనుకబడిందని అన్నారు. తదుపరి అక్కడ కాషాయ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి కొనసాగగలదని ఆయన అభిప్రాయపడ్డారు.



కొరియాల మధ్య మైత్రికి కిమ్ సోదరి కృషి

సియోల్: దక్షిణ కొరియాలో మూడు రోజుల ముమ్మర పర్యటన తర్వాత ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ యున్ సోదరి కిమ్ యో జోంగ్ స్వదేశానికి సోమవారం నాడు వెళ్లిపోయారు. దక్షిణ కొరియాలో గ్యాంగ్‌నుంగ్ వద్ద శీతాకాల ఒలింపిక్స్‌లో ప్రపంచ నేతల పక్కన ఆమె గడిపారు. మూడు దశాబ్దాల శత్రుత్వాలను అంతం చేయడానికి దక్షిణ కొరియాతో చర్చలకు దౌత్యపరమైన ప్రతిపాదన చేశారు. తన సోదరుడి ప్రైవేట్ జెట్‌లో ఆమె తిరిగి వెళ్లారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్ జె ఇన్ తో శిఖరాగ్ర సభపట్ల ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. వంద మంది సభ్యుల కళాకారుల బృందాన్ని పంపాలన్న ఉత్తర కొరియా విజ్ఞప్తికి దక్షిణ కొరియా సమ్మతి తెలిపింది. ఆదివారం నాడు ఉభయ కొరియాల ప్రధానుల మధ్య ఇక్కడ విందు చర్చలు జరిగాయి. ఉత్తర కొరియా ప్రభుత్వంలో 30 ఏళ్ల కిమ్ యో జోంగ్ ప్రాముఖ్యత రానురానూ పెరుగుతోంది. ఉత్తర కొరియాను పాలించే కుటుంబం నుంచి తొలి వ్యక్తిగా ఆమె దక్షిణ కొరియాలో పర్యటన జరిపారు.

భారతీఘోష్‌పై అరెస్టు వారెంటు

ఖరగ్‌పూర్ : మాజీ ఐపిఎస్ అధికారిణి భారతీఘోష్‌పై అరెస్టు వారెంటు జారీ అయింది. ఆమె ఇంట్లో పలుమార్లు సోదాలు నిర్వహించిన సిఐడి అధికారులు ఆమెను తమ ప్రధాన కార్యాలయం భవానీ భవన్‌లో హాజరవ్వాలని కోరారు. అయితే ఆమె రాలేదు. దీంతోపాటు పశువుల వ్యాపారి యూనిష్ ఆలీ మండల్ నుంచి భారతీఘోష్,మరో ముగ్గురు కలిసి రూ.45 లక్షలు మోసగించి తీసుకున్నారనే ఆరోపణపై ఘటాల్ సబ్‌డివిజన్ కోర్టులో కేసు దాఖలైంది. ఈ కేసులో పోలీసు ఉద్యోగులు శుభాంకర్ దే, చిత్తపాల్‌లను అరెస్టు చేసి ఘటాల్ కోర్టు ముందు శనివారం హాజరుపర్చి రిమాండుకు తీసుకున్నారు.మరోవైపు భారతీఘోష్,సెక్యూరిటీ గార్డు సుజిత్ మండల్‌ల అరెస్టుకు సీఐడీ పెట్టిన అభ్యర్థనను ఘటాల్ కోర్టు స్వీకరించింది

శానిటరీ ఇరకాటం!



న్యూఢిల్లీ : భారతదేశం లోని 43 శాతం మంది మహిళలు రుతు స్రావం సమయంలో శానిటరీ ప్యాడ్స్ వినియోగించడం లేదనే వాస్తవం ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా సర్వేలో తేలింది. దేశంలో 36 శాతం మంది మహిళలు దు కాణానికి వెళ్లి వాటిని అడగడానికి ఇబ్బం దులకు గురవుతున్నారు. గత సంవత్సరం అక్టోబరు నెలలో దేశంలోని బెంగళూరు, చెన్నై, కటక్, ఢిల్లీ, ఇండోర్, జైపూర్, కాన్పూర్, కోల్‌కతా,ముంబై, రాంచీ, శ్రీనగర్, సూర త్, తిరువనంతపురం తదితర 35 నగరాల్లోని మహిళలను సర్వే చేయగా 43 శాతం మంది మహిళలు రుతుస్రావం సమయంలో ప్యాడ్స్ వాడటం లేదని తేలింది. కాగా మన దేశంలో2015–16లో చేపట్టిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకా రం 62శాతం మహిళలు పిరియడ్స్ సమ యంలో ప్యాడ్స్ స్థానంలో గుడ్డ ముక్కలు వాడుతున్నారని వెల్లడైంది.

అన్నిటికీ ఆధార్ తప్పనిసరి కాదు

న్యూఢిల్లీ : ఆధార్ కార్డు లేనివారికి అత్యవసర సేవలను నిరాకరిస్తున్న ఘటనలపై భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ) స్పందించింది.ఆధార్ లేదనే సాకుతో ప్రభుత్వం అందించే ఏ లబ్ధినీ నిరాకరించడానికి వీల్లేదని స్పష్టం చేసింది.ఈ మేరకు ప్రభుత్వశాఖలు, పరిపాలనా విభాగాలకు లేఖలు రాసింది. అత్యవసర వైద్యం, పాఠశాలల్లో ప్రవేశం, రేషన్ పంపిణీకి కార్డు లేకపోయినా తిరస్కరించవద్దని,లబ్ధి దారుల గుర్తింపునకు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని పేర్కొంది.

పాక్‌లో టెర్రరిజం కట్టడికి ఆర్డినెన్స్

ఇస్లామాబాద్: లష్కర్, అల్‌ఖైదా, తాలిబన్ వంటి టెర్రరిస్టు సంస్థలు, ఉగ్రవాదుల కట్టడికి ఉద్దేశించిన ఆర్డినెన్స్‌ను పాకిస్థాన్ అధ్యక్షుడు మామూన్ హుస్సేన్ జారీ చేశారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి నిషేధించిన సంస్థలు, వ్యక్తులను ఉద్దేశించి ఇది జారీ అయినట్లు మీడియా వార్తలు సోమవారం వెలువడ్డాయి. టెర్రరిజం నిరోధక చట్టం (ఎటిఎ)లోని ఒక సెక్షన్‌ను సవరించడం ద్వారా ఈ ఆర్డినెన్స్ జారీ చేశారు. ఆయా సంస్థలు, వ్యక్తుల పని ప్రదేశాలపై దాడులు జరిపి అరె స్టులు, మూసివేతలు సాగించడానికి సంబంధించిన నిబంధనలు కొత్తగా తెచ్చినట్లు ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ పత్రిక రాసింది. ఈ తాజా చర్యను జాతీయ టెర్రరిజం నిరోధక సంస్థ (ఎన్‌ఎసిటిఎ) వర్గాలు ధ్రువీకరించాయి. ఆంతరంగిక, ఆర్థిక, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలు ఎన్‌ఎసిటిఎతో కలిసి టెర్రరిస్టులకు నిధులు అందకుండా చేస్తాయని పత్రిక రాసింది. ఈ ఆర్డినెన్స్ వార్తను అధ్యక్ష కార్యాలయం ధ్రువీకరించింది. కానీ వివరాలు చెప్పడానికి నిరాకరించింది.

లండన్ విమానాశ్రయం మూసివేత

లండన్ : బాంబు భయంతో లండన్ విమానాశ్రయం మూతపడింది. విమానాశ్రయానికి సమీపంలో రెండో ప్రపంచయుద్ధం కాలం నాటి ఓ బాంబును గుర్తించారు. దీంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎయిర్‌పోర్టును అధికారులు మూసివేశారు. విమానాశ్రయానికి సమీపంలోని థేమ్స్ నది వద్ద ఈ బాంబును గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఎయిర్‌పోర్ట్‌లోని రన్‌వేకి సమీపంలో ఉండే కింగ్ జార్జ్ వి డక్ వద్ద అక్కడ పనులు నిర్వహిస్తున్న కార్మికులు ఈ పేలుడు పదార్థాలను గుర్తించి ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు.

మరో విమానానికి తప్పిన ప్రమాదం

రాంచి : ఎయిరిండియా, విస్తారా విమానాలు ఎదురెదురుగా వచ్చిన ఘటనను మరువక ముందే ఇప్పుడు మరో విమానానికి పెను ప్రమాదం తప్పింది. జార్ఖండ్ రాజధాని రాంచిలోని బిర్సాముండా విమానాశ్రయంలో ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం టేకాఫ్‌కు సిద్ధమైంది. ఈ విమానం రాంచి నుంచి ఢిల్లీకు వెళ్లాల్సి ఉంది. విమానం బయలుదేరే ముందు పైలట్ గ్రౌండ్ రన్ నిర్వహించాడు. అప్పుడే విమానంలో సాంకేతిక సమస్యను గుర్తించాడు. దాంతో వెంటనే విమానం నుంచి దిగి టెక్నీషియన్లను పిలిపించాడు. ఆ సమయంలో విమానంలో 180 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానానికి మరమ్మతులు చేయడానికి దాదాపు రెండున్నర గంటల సమయం పట్టింది.

కేంద్ర సాహిత్య అవార్డును అందుకున్న దేవిప్రియ



మన తెలంగాణ/న్యూఢిల్లీ: దేశరాజధాని ఢిల్లీలోని కామని ఆడిటోరియంలో కేంద్ర సాహిత్య అకాడమీ 2017 అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ తెలుగు కవి, రచయిత దేవిప్రియ రచించిన 'గాలి రంగు' కవిత్వానికి కేంద్ర సాహిత్య అకాడ మీ అవార్డు ప్రదానం చేశారు. కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు చంద్రశేఖర్ కాంబాల్ చేతులమీదుగా ఈ అవార్డును దేవిప్రియ అందుకున్నారు. ఈ పురస్కారం కింద ఆయనకు తామ్రపత్రం, లక్ష నగదును కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు అందజేసారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న ప్రముఖ తెలుగు కవి, రచయిత దేవిప్రియ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైనకేంద్ర సాహిత్య అకాడమీ 2017 అవార్డు రావడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ రావడం తన జీవితంలో ఒక మైలురాయి గా అభివర్ణించారు.ఈ అవార్డు రావడంలో సహకరించిన నామిత్రులకు, అభిమానులకు పేరు పేరునా ధన్యవాదాలు చెబుతున్నానని దేవిప్రియ తెలిపారు.

ఒమన్‌తో 8 ఒప్పందాలు




మస్కట్ : భారత ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం నాడు ఒమన్‌తో ఎనిమిది ఒప్పందాలు చేసుకున్నారు. ఈ మేరకు ఒమన్ రాజు ఖబూస్, మోడీ ఒప్పందాలపై సంతకాలు చేసుకున్నారు. మోడీ మూడు పశ్చిమాసియా దేశాల పర్యటనలో భాగంగా చివరగా ఒమన్ వెళ్లారు. రాజు ఖబూస్‌తో విస్తృత చర్చల్లో పాల్గొన్న అనంతరం పలు ఒప్పందాలకు అంగీకారం తెలిపారు. దుబాయ్ నుంచి ఆదివారం ఒమన్‌కు చేరుకున్న మోడీ ఉన్నత స్థాయి అధికారులు, రాజుతో చర్చలు జరిపారు. ఇరువురు నేతలు వ్యాపారం, పెట్టుబడులు, ఇంధన వనరులు, రక్షణ, భద్రత, ఆహార భద్రతతో పాటు పలు స్థానిక అంశాలపై చర్చించినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ ట్వీట్ చేశారు. ఒమన్ అభివృద్ధికి దోహదపడుతున్న నిజాయతీపరులైన, కష్టించి పనిచేస్తున్న భారతీయుల కృషిని సుల్తాన్ ఖబూస్ అభినందించారు. ఇరు వర్గాల మధ్య చర్చల అనంతరం 8 ఒప్పందాలపై సంతకాలు చేశారు. అలాగే ప్రజా, వాణిజ్య సంబంధ విష యాల్లో న్యాయ, చట్టపరమైన అంశాల్లో పరస్పర సహకారానికి ఎంఓయులను కుదుర్చుకున్నారు. దౌత్యాధికారులు, ప్రముఖుల పాస్‌పోర్టుల విషయంలో వీసా మినహాయింపులకు సంబంధించిన అంశంపైనా అంగీకారానికి వచ్చారు. ఆరోగ్యం, పర్యాటక రంగాల్లో సహకారంపై ఎంఓయుపై సంతకం చేశారు. మస్కట్‌లోని సుల్తాన్ ఖబూస్ స్పోర్టర్స్ కాంప్లెక్స్‌లో మోడీ ప్రవాసులతో సమావేశమై ప్రసంగించారు. ఇరు దేశాల రాజకీయాల్లో మార్పులు చేర్పులు జరుగుతున్నా భారత్, ఒమన్‌ల మధ్య బలమైన సంబంధాలు కొనసాగుతూనే ఉన్నాయని మోడీ వెల్లడించారు.ఈ సంబంధాలను పటిష్టం చేయడంలో ప్రవాసులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. గల్ఫ్‌లో దాదాపు 9 మిలియన్లకు పైగా భారతీయులు ఉన్నట్లు పేర్కొన్నారు.ప్రధాని మోడీ ఒమన్ ఉప ప్రధాని సయ్యిద్ అసద్ బిన్ తారిఖ్‌తో కూడా సమావేశమై ఇరు దేశాల మధ్య అంతర్గత సంబంధాలు, పరస్పర సహకారంపై ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం మోడీ ఒమన్‌కు చెందిన సిఇఓలతో ఏర్పాటు చేసిన భారత్ ఒమన్ బిజినెస్ సమావేశానికి హాజరయ్యారు.

మస్కట్ పురాతన శివాలయంలో మోడీ పూజలు

ప్రధాని మోడీ మస్కట్‌లోని మత్రాహ్ ఏరియాలో ఉన్న 125 ఏళ్ల పురాతన శివాలయాన్ని సందర్శించారు. ఆలయంలో పూజలు చేసిన అనతరం వెలుపలే వేచియున్న భారతీయ సంతతికి చెందిన వారితో ఆయన ముచ్చటించారు. గల్ఫ్ ప్రాంతంలో ఉన్న అతి పురాతన ఆలయాల్లో ఈ శివాలయం ఒకటి. ఒమన్ సుల్తాన్ ప్యాలెస్‌కు సమీపంలో ఉన్న ఈ ఆలయాన్ని గుజరాత్‌కు చెందిన వ్యాపార వర్గాలు 125 ఏళ్ల క్రితం నిర్మించారు. ఆలయ దర్శనానంతరం సుల్తాన్ ఖబూస్ గ్రాండ్ మసీదును సందర్శించేందుకు మోడీ వెళ్లారు.

ఆర్మీ వర్సెస్ ఆర్‌ఎస్‌ఎస్

మా వాళ్లకైతే మూడు రోజులు చాలు : మోహన్ భగవత్




పాట్నా : దేశం కోసం పోరాటానికి సమాయత్తమయ్యేందుకు సైనికు లకు ఆరేడు నెలల సమయం పడితే, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) కార్య కర్తలు కేవలం మూడు రోజుల్లోనే సిద్ధమవుతారని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహా న్ భగవత్ వ్యాఖ్యానించారు. ఇది తమ ఆర్‌ఎస్‌ఎస్ సంస్థ సామర్థ్యమని ప్రశంసించుకున్నారు.ముజఫ్ఫర్ నగర్‌లోని జిల్లా పాఠశాల మైదానంలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. దేశం తర పున పోరాడాల్సి వస్తే రాజ్యాంగానికి లోబడి తమ ఆర్‌ఎస్‌ఎస్ కార్య కర్తలు ముందుకు వస్తారని ప్రకటించారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త లు సైనికులు కాకున్నా వారిలా క్రమశిక్షణ తో దేశం కోసం త్యాగం చేయ డానికి సంతోషంగా ముందుకు వస్తారని మోహన్ భగవత్ ప్రకటిం చారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు సత్ప్రవర్తనతో వ్యక్తిగత, కుటుం బ, సామాజిక జీవితం గడుపుతున్నారని వివరించారు.

ఆర్మీని అగౌరవపర్చడం తగదు : రాహుల్



న్యూఢిల్లీ : భారత ఆర్మీనుద్దేశించి ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భారత ఆర్మీని అగౌరవపర్చడం తగదంటూ హితవు పలికారు. సోమవారం ట్విటర్ వేదికగా రాహుల్ స్పందిస్తూ 'ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ ప్రసంగం ప్రతి భారతీయుడికి అవమానకరం. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వాళ్లనే అగౌరవపర్చే విధంగా ఆయన మాట్లాడారు. ప్రతి సైనికుడు వందనం చేసే జాతీయ పతాకాన్ని సైతం ఆయన అవమానించినట్టే. సైన్యాన్ని, అమరవీరులను అగౌరవపర్చిన మీ గురించి సిగ్గుపడుతున్నాం' అని ఘాటుగా వ్యాఖ్యానించారు.'యుద్ధం కోసం సిద్ధపడాలంటే ఆర్మీకి ఆరు నుంచి ఏడు నెలల సమయం పడుతుంది. అదే ఆరెస్సెస్ కార్యకర్తలకు అయితే కేవలం మూడురోజుల సమయం చాలు' అని భగవత్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

భగవత్ వ్యాఖ్యల్లో ఉద్దేశం అది కాదు : ఆర్‌ఎస్‌ఎస్



న్యూఢిల్లీ: మోహన్ భగవత్ భారత సైన్యాన్ని తక్కువ చేసి మాట్లాడారంటూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో ఆర్‌ఎస్‌ఎస్ స్పందించింది. భగవత్ ప్రసంగాన్ని అపార్థం చేసుకున్నారంటూ వివాదాన్ని చల్లబర్చే ప్రయత్నం చేసింది. ఈ వ్యవహారంపై అఖిల భారతీయ ప్రచార్ ప్రముఖ్ మన్మోహన్ విద్య సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఒక వేళ దేశం కోసం పోరాడాల్సిన పరిస్థితి వస్తే.. సమాజాన్ని సిద్ధం చేయడానికి ఆర్మీకి ఆరు నెలలు సమయం పడుతుందని.. అదే సంఘ్‌లోని స్వయం సేవక్‌లు తర్ఫీదు తీసుకోవడానికి మూడు రోజులు సరిపోతుందని మాత్రమే భగవత్ చెప్పారు. ఎందుకంటే స్వయం సేవక్‌లు ప్రతిరోజూ క్రమ శిక్షణతో సాధన చేస్తారు' అని వివరించారు. భగవత్ చేసిన వ్యాఖ్యలు భారత ఆర్మీకీ, సంఘ్ స్వయంసేవక్‌లకు మధ్య పోల్చేందుకు కాదని, ఆర్మీ చేత తర్ఫీదు పొందడంలో సాధారణ ప్రజానీకానికి, స్వయం సేవక్‌లకు మధ్య తేడాని మాత్రమే వివరించారని మన్మోహన్ విద్య పేర్కొన్నారు.

కంది రైతుల కన్నెర్ర

- జాతీయ రహదారిపై రాస్తారోకో
- ఆగ్రహించిన కర్షకులు
- కొనుగోళ్లు చేయాలని డిమాండ్
- పట్టించుకోని అధికారులు



మన తెలంగాణ/ పిట్లం (కామారెడ్డి జిల్లా): రైతుల ప్రభుత్వంగా చెప్పుకుంటున్న టిఆర్‌ఎస్ ప్రభుత్వ రైతుల పాలిట శాపంగా మారుతోందని రైతులు ఆరోపిస్తున్నారు.జుక్కల్ నియోజక వర్గంలో కంది రైతులు ఆందోళన బాట పడుతున్నారు. నిన్నగాక మొన్న మద్నూర్‌లో జాతీయ రహదారిపై బైఠాయించిన రైతులు నేడు పిట్లం జాతీయ రహదారిపై తిష్ట వేసి కందుల కొనుగోళ్లు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం పిట్లం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రైతుల రోడ్డెక్కి ఆందోళన బాటను ఎంచుకున్నారు. గంట పాటు రాస్తారోకో నిర్వహించి తమ ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వారు డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టించి పండించిన కంది దిగుబడులను కొనుగోలు చేసేందుకు అధికారులు నిరాసక్తతను వ్యక్తం చేయడంపై రైతులు ఆగ్రహిస్తున్నారు. తమ డిమాండ్‌ను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయేందుకు ఏకంగా రోడ్డెక్కి ఆందోళన బాట పట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. కంది పంటను సాగు చేయడమే తమ పాపమా... ఎందుకీ మాకీ విషమ పరీక్షా అంటూ దిగాలు చెందుతున్నారు. కాయ కష్టం చేసి పండించిన పంటను కొనుగోలు చేయమంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని వారు ఆవేదనను వెల్లబుచ్చుతున్నారు. జుక్కల్ నియోజక వర్గంలో కంది సాగుకు రైతులు అధిక ప్రాధాన్యతనిస్తారు. ఆశించిన స్థాయిలో దిగుబడులు రాక రైతులు ఆందోళన చెందుతుంటే వచ్చిన పంటను కొనుగోలు చేసేందుకుమార్కెట్ కమిటీలు తమకేమి పట్టనట్టుగా వ్యవహరించడంపై కంది రైతుల కన్నెర్ర చేస్తున్నారు. మద్దతు ధరను అందించడంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులు విమర్శించారు. రైతుల ఆందోళనను విరమింపజేసేందుకు పోలీసులు రంగం లోకి దిగి ఎస్‌ఐ అంతిరెడ్డి రైతులను సముదాయించి రాస్తారోకో నుండి విరమింప జేశారు.


కంది రైతులను ఆదుకోవాలి



మన తెలంగాణ/న్యూఢిల్లీ: కంది రైతులను ఆదుకోవాలని కేంద్ర పౌర సరఫరాలు, ఆహార శాఖ మంత్రి రాం విలాస్ పాశ్వాన్‌ను కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బి. వినోద్ కుమార్ కోరారు. సోమవారం ఢిల్లీలోని కృషి భవన్‌లో కేంద్ర పౌర సరఫరాలు, ఆహార శాఖ మంత్రి రాంవిలాస్ పాశ్వాన్‌ను కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బి. వినోద్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కందులు అధిక దిగుబడి అయిన నేపథ్యంలో, కంది రైతులను ఆదుకునేలా కొనుగోలు చేయాలని కేంద్ర మంత్రిని వినోద్ కోరారు. సమావేశం అనంతరం ఎంపి వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ పిఎస్‌ఎఫ్ (ప్రైజ్ స్టెబిలైజేషన్ ఫండ్) కింద కందులను కొనుగోలు చేయాలని కేంద్ర మంత్రి పాశ్వాన్‌ను కోరామని తెలిపారు. తమ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కందులు కొనుగోలు చేసేలా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాస్తామని హామీ ఇచ్చారని ఎంపి వినోద్ వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈసారి దాదాపు 2 లక్షల 84 వేల మెట్రిక్ టన్నుల కందిపంట సాగైందని ఆయన తెలిపారు. అధిక దిగుబడి నేపథ్యంలో రైతులకు ఎంఎస్‌పి దక్కేలా కందులు కొనుగోలు చేయాలని రాష్ట్ర మంత్రి హరీష్ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని రెండుసార్లు కలిశారని ఎంపి వివరించారు. రాష్ట్ర మంత్రి, ఎంపిల విజ్ఞప్తులతో కేంద్ర ప్రభుత్వం దాదాపు లక్షా 67 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసిందని, మిగిలిన లక్ష మెట్రిక్ టన్ను ల పరిస్థి తి ఏమిటో కేంద్రమే చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అన్ని పంటలకు ఎంఎస్‌పి ఇస్తామని ప్రధాని మోడీ చెబుతున్నారని, అయితే ఇందుకు భిన్నంగా పరిస్థితి ఉందని ఎంపి అన్నారు. సాగైన పంటలో 30శాతమే కేంద్ర కొంటామంటోందని, మరి 70 శాతం పంటను ఎవరు కొనాలని ఎంపి వినోద్ అన్నారు. కేంద్ర మంత్రి రాంవిలాస్ పాశ్వాన్‌తో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బి. వినోద్ కుమార్, తెలంగాణ భవన్ ప్రిన్సిపల్ రెసిడెంట్ కమిషనర్ అశోక్ కుమార్‌లు సమావేశమయ్యారు.

పాలనా సంస్కరణలతో ముందుకు

టౌన్ ప్లానింగ్ అధికారుల సమావేశంలో మంత్రి కెటిఆర్



మన తెలంగాణ/సిటీబ్యూరో : రాష్ట్రంలో సరికొత్త సంస్కరణలతో ముందుకు సాగుతున్నామని మున్సిపల్, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టౌన్ ప్లానింగ్ సిబ్బందితో మంత్రి సోమవారం ఖైరతాబాద్‌లోని ఇంజనీర్స్ కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ప్రజలకు మేలైన పాలన అందించాలని లక్ష్యంతో స్టేట్ యూనిఫైడ్ రూల్స్ తీసుకు వచ్చామన్నారు. సాధారణ పౌరునికి అత్యంత పారదర్శకంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని అనుమతులు వచ్చే విధంగా డిపియంఎస్‌ను విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చామని దీని ద్వారా నెల రోజుల గడువును కుదించి 21 రోజుల్లో అన్ని అనుమతులు వచ్చేలా చేశామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లో దరఖాస్తులో ఉన్న లోపాల సమాచారాన్ని దరఖాస్తు దారునికి తెలియచేయాలన్నారు. అనుమతులు ప్రక్రియలో ఉన్న అనవసర జాప్యాన్ని తగ్గించేందుకు ఈ విధానం తీసుకు వచ్చామన్నారు. డిపిఎం విధానం పట్ల టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి అవగాహన పెంచుకోవాలని, సంపూర్ణ పరిజ్ఞానంతో పని చేయాలని ఆయన అధికారులను కోరారు. ప్రజల్లో అధికార వ్యవస్థకు మంచి పేరు తీసుకువచ్చేలా ప్రతి అధికారి పని చేయాలన్నారు. ప్రభుత్వం తెచ్చిన ఆన్‌లైన్ విధానం పట్ల మంత్రి అధికారుల ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 21 రోజుల గడువు లోపల అనుమతులు ఇవ్వకుండా ఆలస్యం చేసే అధికారులపై టిఎస్‌ఐ పాస్ మాదిరిగా ఫెనాల్టీలు వేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామన్నా రు. అంతే కాకుండా టౌన్ ప్లానింగ్ అధికారులతో ప్రతి మూడు నెలలకు ఒక సారి సమావేశం అవుతామన్నారు. క్రమబద్ధమైన పురపాలనలో టౌన్ , కంట్రీ ప్లానింగ్ అధికారుల పాత్ర కీలకమైందన్న మంత్రి కెటిఆర్ అధికారులకు ప్రభుత్వ ప్రాధాన్యతలను ఈ సందర్భంగా వివరించారు.ముఖ్యంగా నూతనంగా ఏర్పాటైన జిల్లా కేంద్రాల్లో రోడ్ల విస్తరణ, అక్రమకట్టడాలను అరికట్టడం, వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దీంతో పాటు అన్ని పురపాలికల్లో లే అవుట్లలోని ఖాళీ ప్రదేశాలు (ఓపెన్ ప్లాట్లు)ను కాపాడటంలో మున్సిపల్ కమిషనర్లతో కలిసి పని చేయాలన్నారు. అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు స్థానికంగా టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు రాష్ట్ర స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై వివ రాలను అందించాలని సిడిఎంఎ శ్రీదేవిని, డిటిసిపి డైరెక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం నడుస్తున్న ఎల్‌ఆర్‌యస్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని మంత్రి అధికారులను కోరారు. టౌన్ ప్లానింగ్ అధికారులు తమ విధుల్లో టెక్నాజీ సహకారంతో విధులు నిర్వర్తించేందుకు అవసరమైన సూచనలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిహెచ్‌ఎంసి కమిషనర్ జనార్దన్ రెడ్డి,హెచ్‌ఎండిఎ కమిషనర్ చిరంజీవులు పాల్గొన్నారు.

రాయ్‌చూర్‌లో రాహుల్ పకోడా బ్రేక్

రాయ్‌చూర్ : కర్నాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 'జన ఆశీర్వాద యాత్ర'లో ఉన్న కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సోమవారం రోడ్డు పక్కన ఓ చిన్న హోటల్ దగ్గర ఆగారు. స్థానిక నేతలతో కలిసి మిర్చిపకోడా తిని, టీ తాగా రు.దీంతో సోమవారం రాయ్‌చూర్‌లోని కల్మల గ్రా మంలో సందడి వాతావరణం నెలకొంది. రాహుల్ గాంధీ, ఆయనతో పా టు ఉన్న కాంగ్రెస్ నేతలకు హోటల్ యజమాని మారమ్మ మిర్చి బజ్జీలు, మరమరాలువడ్డించారు. కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మల్లి ఖార్జున ఖర్గే, కర్నాటక కాంగ్రెస్ ఇన్‌చార్జి కెసి వేణుగోపాల్, మంత్రి డికె శివకుమార్ తదితరులు రాహుల్ గాంధీతోపాటు ఉన్నారు. పకోడీలు అమ్మడం కూడా ఉద్యోగమే నంటూ ఇటీవల ప్రధాని మోడీ వ్యాఖ్యానిం చిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ రోడ్డు పక్కన ఆగి మరీ మిర్చి పకోడాలు తినడంపై ఆసక్తికర చర్చ సాగింది.

17న తెలంగాణ క్రీడాకారులకు సత్కారం



మన తెలంగాణ/ హైదరాబాద్: జాతీయ స్థాయి క్రీడల్లో సత్తా చాటిన తెలంగాణ క్రీడాకారులను ఈ నెల 17న సత్కరిస్తున్నట్లు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవ వేడుకను పురస్కరించుకొని 17న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. సోమవారం శాట్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుందన్నారు. శాట్స్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఎప్పటి కప్పుడు ప్రోత్సాహకలు అందించడం జరుగుతుందన్నారు. కాగా, జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభను కనబరిచిన క్రీడాకారులకు తమవంతు ప్రోత్సాహకంగా ఈ నెల 17న సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. హైదరాబాద్‌లోని ఎల్‌బి.స్టేడియంలో ఈ కార్యక్రమంలో జరుగుతుందన్నారు. దీని కోసం శాట్స్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నట్టు వివరించారు. ఇటీవల కాలంలో తెలంగాణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో అద్భుతంగా రాణిస్తూ రాష్ట్ర ఖ్యాతిని నలుమూలలా చాటుతున్నారని చైర్మన్ ప్రశంసించారు.

దక్షిణ కొరియాకు స్వర్ణం



● వింటర్ ఒలింపిక్స్

ప్యాంగ్‌చాంగ్: వింటర్ ఒలింపిక్స్‌లో ఆతిథ్య దక్షిణ కొరియాకు స్వర్ణం లభించింది. షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్‌లో భాగంగా జరిగిన పురుషుల 1500 మీటర్ల విభాగంలో కొరియా ఆటగాడు లిమ్ హ్యో జు పసిడి పతకం దక్కించుకున్నాడు. మరోవైపు నెదర్లాండ్స్‌కు చెందిన సిజిన్‌కికు రజతం లభించింది. రష్యా ఆటగాడు సిమెన్ కాంస్య పతకాన్ని సాధించాడు. మరోవైపు మహిళల ఫ్రీస్టియిల్ స్కీయింగ్‌లో భాగంగా జరిగిన మొగల్స్ విభాగంలో ఫ్రాన్స్ క్రీడాకారిణి పెరైన్ లఫాంట్ స్వర్ణం గెలుచుకుంది. కెనడాకు చెందిన జస్టిన్ డుఫోర్‌కు రజతం, కజాకిస్థాన్ క్రీడాకారిణి యులియాకు కాంస్యం లభించాయి. పురుషుల లూజ్ విభాగం సింగిల్స్‌లో ఆస్ట్రియా ఆటగాడు డేవిడ్ పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. అమెరికా ఆటగాడు క్రిస్ మజ్జర్‌కు రజతం, జోహన్నెస్ (జర్మనీ)కు కాంస్య పతకాలు దక్కాయి. స్కి జంపింగ్‌లో జర్మనీ క్రీడాకారుడు అంద్రిస్ వెలింగర్ పసిడి పతకాన్ని సాధించాడు. నార్మల్ హిల్ విభాగం పోటీల్లో అద్భుత ఆటను కనబరిచిన అంద్రిస్ ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నాడు. నార్వేకు చెందిన జోహన్‌కు రజతం,







అదే దేశానికి చెందిన రోబర్‌కు కాంస్య పతకాలు లభించాయి. మరోవైపు బయథ్లాన్‌లో భాగంగా జరిగిన పురుషుల 10 కి.మీ. విభాగంలో జర్మనీ అథ్లెట్ అర్న్‌డ్ ఫిఫర్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. చెక్ ఆటగాడు మైఖల్‌కు రజతం, ఇటలీ క్రీడాకారుడు డొమినిక్‌కు కాంస్యం లభించాయి. మహిళల 7.5 కిలో మీటర్ల స్ప్రింట్ విభాగంలో జర్మనీ అథ్లెట్ లౌరా డాల్మియర్ పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. నార్వే అథ్లెట్ మార్టెకు రజతం, వెరొనికా (చెక్)కు కాంస్య పతకాలు దక్కాయి. 15 కి.మీ. స్కియాథ్లాన్‌లో స్వీడన్‌కు స్వర్ణం, నార్వేకు రజతం లభించాయి. ఫిన్‌లాండ్‌కు ఈ విభాగంలో కాంస్యం లభించింది. కాగా, ఐస్ డాన్సింగ్ టీమ్ చాంపియన్‌షిప్‌లో రష్యా జట్టు స్వర్ణం గెలుచుకుంది. కెనడాకు రజతం, అమెరికాకు ఈ విభాగంలో కాంస్య పతకాలు దక్కాయి.

జోరుమీదున్నారు...



మరోవైపు పింక్ మ్యాచ్‌లో అద్భుత విజయాన్ని సాధించిన సఫారీలు సమరోత్సాహంతో పోరుకు సిద్ధమయ్యారు. వికెట్ కీపర్ హెన్రిక్ క్లాసెన్ రూపంలో వారికి కొత్త అస్త్రం లభించింది. కిందటి మ్యాచ్‌లో భారీ షాట్లతో చెలరేగిన క్లాసెస్ ఈసారి కూడా అదే జోరును కొనసాగించేందుకు తహతహలాడుతున్నాడు. ఇక, ప్రమాదకర ఆటగాడు డివిలియర్స్‌తో కూడా భారత్‌కు పెను ప్రమాదం పొంచి ఉంది. వాండరర్స్‌లో ఆడింది కొద్ది సేపే అయినా డివిలియర్స్ భారత బౌలర్లకు ముచ్చెమటలు పట్టించిన విషయం తెలిసిందే. డేవిడ్ మిల్లర్ కూడా మరోసారి విధ్వంసక ఇన్నింగ్స్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. కెప్టెన్ మార్‌క్రామ్ కూడా భారీ ఇన్నింగ్స్‌పై కన్నేశాడు. వరుస వైఫల్యాలు చవిచూస్తున్న సీనియర్ ఆటగాడు డుమినీ కూడా సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఫెలుక్‌వాయో, మోరిస్‌ల రూపంలో అగ్రశ్రేణి ఆల్‌రౌండర్లు ఉండనే ఉన్నారు. దీంతో ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా భారీ ఆశలతో బరిలోకి దిగుతోంది.

జట్లు

భారత్: విరాట్ కోహ్లీ (సారథి), శిఖర్ ధావన్, రోహిత్ శర్మ, అజింక్య రహానె, శ్రేయస్ అయ్యర్, మనీశ్ పాండే, దినేశ్ కార్తీక్, కేదార్ జాదవ్, ఎంఎస్ ధోనీ, హార్దిక్ పాండ్య, యజువేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్, భువనేశ్వర్ కుమార్; జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమి, శార్దూల్ ఠాకూర్

దక్షిణాఫ్రికా: మార్‌క్రామ్ (సారథి), హషీమ్ ఆమ్లా, డుమిని, డివిలియర్స్ ఇమ్రాన్ తాహిర్, డేవిడ్ మిల్లర్, మోర్నీ మోర్కెల్, క్రిస్ మోరిస్, లుంగి ఎంగిడి, ఫెహ్లుక్‌వాయో, రబాడ, షంషి, జోండొ, బెహార్డిన్, హెన్రిచ్ (వికెట్ కీపర్)



జింబాబ్వే ప్రతీకార విజయం



షార్జా: అఫ్గానిస్థాన్ చేతిలో ఎదురైన పరాజయానికి జింబాబ్వే బదులు తీర్చుకుంది. రెండో వన్డేలో జింబాబ్వే 154 పరుగుల తేడాతో అఫ్గాన్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో సిరీస్‌ను 1–1తో సమం చేసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన జింబాబ్వే 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 333 పరుగులు చేసింది. స్టార్ ఆటగాడు బ్రెండన్ టైలర్ అద్భుత సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. కీలక ఇన్నింగ్స్ ఆడిన టైలర్ 121 బంతుల్లో ఐదు ఫోర్లు, 8సిక్సర్లతో 125 పరుగులు చేశాడు. సికందర్ రజా 74 బంతుల్లో 9ఫోర్లు, 4 సిక్సర్లతో 92 పరుగులు చేయడంతో జింబాబ్వే భారీ స్కోరు సాధించింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన అఫ్గానిస్థాన్ 30.1 ఓవర్లలో 179 పరుగులకు ఆలౌటైంది. గ్రేమ్ క్రిమర్ నాలుగు, చతరా మూడు వికెట్లు తీయడంతో అఫ్గాన్ తక్కువ స్కోరుకే కుప్పకూలింది. అహ్మద్ షా (43), దౌలత్ జర్దాన్ (47 నాటౌట్) తప్ప మిగతావారు విఫలమయ్యారు. దీంతో అఫ్గాన్‌కు ఘోర పరాజయం తప్పలేదు. ఇదిలావుండగా తొలి మ్యాచ్‌లో జింబాబ్వే కూడా 154 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఆ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ 333 పరుగులు చేసింది. తర్వాత బరిలోకి దిగిన జింబాబ్వే 179 పరుగులకే కుప్పకూలింది. ఇలా రెండు వరుస మ్యాచుల్లో ఇరు జట్లు ఒకే స్కోరు చేయడం, రెండో ఇన్నింగ్స్‌లో ఒక్క స్కోరుకే ఆలౌట్ కావడం వన్డే చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం.

గెలుపెవరిదో..

- సమరోత్సాహంతో సఫారీ
- సిరీస్ కోసం భారత్
- నేడు ఐదో వన్డే

పోర్ట్ ఎలిజబెత్: నాలుగో వన్డేలో సౌతాఫ్రికా అద్భుతంగా పుంజుకొని విజయం సాధించడంతో మంగళవారం జరిగే ఐదో వన్డేపై ఆసక్తి నెలకొంది. వరుస విజయాలతో జోరుమీదున్న టీమిండియాను కంగుతినిపించిన సౌతాఫ్రికా ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను సమం చేసే అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలని తహతహలాడుతోంది. మరోవైపు కిందటి మ్యాచ్‌లో ఎదురైన పరాజయానికి బదులు తీర్చుకొని మరో మ్యాచ్ మిగిలివుండగానే సిరీస్‌ను సొంతం చేసుకోవాలనే పట్టుదలతో భారత్ పోరుకు సిద్ధమైంది. రెండు జట్లు కూడా విజయమే లక్ష్యంగా పెట్టుకోవడం పోరు నువ్వానేనా అన్నట్టు సాగడం ఖాయం.

ప్రతీకారం కోసం..

వరుస విజయాలతో జోరుమీదున్న తమను నాలుగో వన్డేలో ఓడించిన సౌతాఫ్రికాపై ఎలాగైన ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ సిద్ధమైంది. కిందటి మ్యాచ్‌లో జరిగిన పొరపాట్లకు ఈసారి తావివ్వకూడదనే ఆలోచనతో కోహ్లి సేన పోరుకు సిద్ధమైంది. ఒక మ్యాచ్‌లో విఫలమైనంత మాత్రాన స్పిన్ ద్వయం కుల్దీప్ యాదవ్, చాహల్‌లను చిన్నచూపు చూడచూడ కూడదని, ఈసారి కూడా వారినే కీలక అస్త్రాలుగా వాడుకోవాలని కోహ్లి భావిస్తున్నాడు. ఇక, నాలుగు మ్యాచుల్లోనూ విఫలమైన రోహిత్ శర్మ ఈసారైనా తన బ్యాట్‌కు పని చెప్పాలని భావిస్తున్నాడు. ఇందులో రాణించడం ద్వారా తనపై వస్తున్న విమర్శలకు గట్టి సమాధానం చెప్పాలనే లక్ష్యంతో ఉన్నాడు. మరోవైపు కిందటి మ్యాచ్‌లో రికార్డు శతకం సాధించిన ఓపెనర్ శిఖర్ ధావన్ మరో సారి చెలరేగేందుకు సిద్ధమయ్యాడు. అద్భుత ఫాంలో ఉన్న ధావన్ ఈ మ్యాచ్‌లో కూడా జట్టుకు కీలకంగా మారాడు. అతను చెలరేగితే భారీ స్కోరును సాధించడం భారత్‌కు కష్టం కాక పోవచ్చు. కాగా, కెప్టెన్ విరాట్ కోహ్లి సిరీస్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగి పోతున్నాడు. భారీ ఇన్నింగ్స్‌లతో జట్టుకు అండగా నిలుస్తున్నాడు. ఈ మ్యాచ్‌లో కూడా భారీ ఇన్నింగ్స్‌పై కన్నేశాడు. ఒంటి చేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేయగలిగే సత్తా కలిగిన కోహ్లి విజృంభిస్తే సఫారీ బౌలర్లకు కష్టాలు తప్పక పోవచ్చు. మరోవైపు అజింక్య రహానెకు కూడా మ్యాచ్ కీలకంంగా మారింది. ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్‌లోనే రహానె బ్యాట్‌ను ఝులిపించాడు. రెండు వన్డేల్లో తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరాడు. కీలకమైన ఈ మ్యాచ్‌లో జట్టుకు అండగా నిలువాలనే పట్టుదలతో ఉన్నాడు. ధోని కూడా ఫాంలోకి రావడం భారత్‌కు ఊరటనిచ్చే అంశమే. అయితే హార్దిక్ పాండ్య వైఫల్యం జట్టుకు ప్రతికూలంగా మారింది. బ్యాట్‌తో, బంతితో అతను ఆశించిన స్థాయిలో రాణించలేక పోతున్నాడు. కనీసం ఈ మ్యాచ్‌లోనైన స్థాయికి తగ్గ ఆటను కనబరిచేందుకు సిద్ధమయ్యాడు. యువ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ కూడా సత్తా చాటాలనే పట్టుదలతో ఉన్నాడు. మరోవైపు బౌలర్లు చాహల్, కుల్దీప్‌లకు మ్యాచ్ సవాలుగా మారింది. కిందటి మ్యాచ్‌లో ఇద్దరు సౌతాఫ్రికా బౌలర్ల చేతిలో దారుణంగా దెబ్బతిన్నారు. అయితే ఈ మ్యాచ్‌లో సఫారీ బ్యాట్స్‌మెన్‌ను దెబ్బ కొట్టేందుకు తహతహలాడుతున్నారు. ఇద్దరు చెలరేగితే జరిగే సఫారీ బ్యాట్స్‌మెన్‌కు కష్టాలు ఖాయం.

రోహిత్ రాయుడు సెంచరీ



- జమ్ముపై హైదరాబాద్ ఘన విజయం

మన తెలంగాణ/ హైదరాబాద్: విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా సోమవారం ఉప్పల్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 149 పరుగుల భారీ తేడాతో జమ్మూకశ్మీర్‌ను చిత్తు చేసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 312 పరుగుల భారీ స్కోరును రోహిత్ రాయుడు (130) అద్భుత సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన జమ్మూ 163 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఓపెనర్లు అహ్మద్, శుభం ఖజూరియా ప్రారంభంలో బాగానే ఆడారు. ఇద్దరూ హైదరాబాద్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ముందుకు సాగారు. కానీ ఐదు ఫోర్లతో 26 పరుగులు చేసిన అహ్మద్‌ను మెహదీ హసన్ పెవిలియన్ పంపించాడు. తర్వాత జమ్మూ మళ్లీ కోలుకోలేక పోయింది. హైదరాబాద్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ముందుకు సాగారు. జమ్మూ జట్టులో ఓపెనర్ శుభం (35) పరుగులు చేశాడు. చివర్లో పునీత్ 3సిక్సర్లు, మరో నాలుగు బౌండరీలతో 34 బంతుల్లోనే 43 పరుగులు చేసినా ఫలితం లేకుండా పోయింది. హైదరాబాద్ బౌలర్లలో ఆకాశ్ భండారి మూడు, మహ్మద్ సిరాజ్, రవికిరణ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. దీంతో జమ్మూ ఇన్నింగ్స్ 34.1 ఓవర్లలో 163 పరుగులకే పరిమితమైంది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్‌ను ఓపెనర్ రోహిత్ రాయుడు అద్భుత సెంచరీతో ఆదుకున్నాడు. అక్షత్ రెడ్డి (18), రవి తేజ (2), మెహదీ హసన్ (2)లు తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. దీంతో ఒక దశలో హైదరాబాద్ 41 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి ఇబ్బందుల్లో పడింది.

ఆదుకున్న రోహిత్, సందీప్

ఈ దశలో సందీప్‌తో కలిసి రోహిత్ ఇన్నింగ్స్‌ను కుదుట పరిచాడు. ఇద్దరు జమ్మూ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ముందుకు సాగారు. ఒకవైపు వికెట్‌ను కాపాడుకుంటూనే చెత్త బంతులను బౌండరీలుగా మలిచారు. ఇద్దరు కుదురుగా ఆడడంతో హైదరాబాద్ కోలుకుంది. కీలక ఇన్నింగ్స్ ఆడిన సందీప్ ఐదు ఫోర్లతో వేగంగా 72 పరుగులు చేశాడు. ఈ క్రమంలో నాలుగో వికెట్‌కు 171 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నమోదు చేశాడు. తర్వాత వచ్చిన బ్యాట్స్‌మెన్ ఎక్కువ సేపు క్రీజులో నిలువలేక పోయారు. ఒకవైపు వికెట్లు పడుతున్నా రోహిత్ పోరాటాన్ని కొనసాగించాడు. చివరికి 130 బంతుల్లో 11 ఫోర్లు, మూడు సిక్సర్లతో 130 పరుగులు చేసి వెనుదిరిగాడు. దీంతో హైదరాబాద్ స్కోరు 312కి చేరింది.

జార్ఖండ్ ఓటమి

జింఖానా మైదానంలో జరిగిన మరో మ్యాచ్‌లో చత్తీస్‌గఢ్ ఏడు వికెట్ల తేడాతో జార్ఖండ్‌పై ఘన విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన జార్ఖండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. స్టార్ ఆటగాడు సౌరభ్ తివారీ అద్భుత సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. కీలక ఇన్నింగ్స్ ఆడిన తివారీ 8ఫోర్లు, మరో మూడు సిక్స్‌లతో 105 బంతుల్లోనే 107 పరుగులు చేశాడు. కుమార్ (51) తనవంతు సహకారం అందించాడు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన చత్తీస్‌గఢ్ మరో రెండు ఓవర్లు మిగిలివుండగానే కేవలం మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. టాప్ ఆర్డర్ రాణించడంతో చత్తీస్‌గఢ్ సునాయాసంగా విజయం సాధించింది. ఓపెనర్లు సానిధ్య హుర్కట్ (39), సుశాంక్ చంద్రకర్ (61) తొలి వికెట్‌కు 115 పరుగులు జోడించి శుభారంభం అందించారు. మరోవైపు కెప్టెన్ అమన్‌దీప్ రెండు సిక్స్‌లు, 8ఫోర్లతో 76 పరుగులు చేసి తన వంతు సహకారం అందించారు. కాగా, వికెట్ కీపర్ మనోజ్ సింగ్ 54 (నాటౌట్), విశాల్ (40 నాటౌట్; 17 బంతుల్లో 6X4, 2X6) చెలరేగడంతో చత్తీస్‌గఢ్ ఘన విజయం సాధించింది.

సౌరాష్ట్ర జయకేతనం

సర్వీసెస్‌తో ఎఓసి గ్రౌండ్‌లో జరిగిన మూడో మ్యాచ్‌లో సౌరాష్ట్ర 8వికెట్ల తేడాతో జయకేతనం ఎగుర వేసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన సర్వీసెస్ 176 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ సౌమిక్ ఛటర్జీ (52), రాజీవ్ సేథి (33) తప్ప మిగతావారు ఘోరంగా విఫలమయ్యారు. ప్రత్యర్థి జట్టులో జడేజా నాలుగు, జైదేవ్ ఉనద్కట్, శౌర్య సాండిల్యా రెండేసి వికెట్లు పడగొట్టారు. దీంతో సర్వీసెస్ కనీసం 200 పరుగుల స్కోరును కూడా అందుకోలేక పోయింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన సౌరాష్ట్ర 21.4 ఓవర్లలోనే కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన ఓపెనర్ సమర్థ్ వ్యాస్ 66 బంతుల్లోనే 8 భారీ సిక్సర్లు, మరో 12 ఫోర్లతో 114 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కెప్టెన్ చటేశ్వర్ పుజారా కూడా మూడు ఫోర్లు, మరో 3సిక్స్‌లతో 45 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దీంతో సౌరాష్ట్ర ఘన విజయాన్ని అందుకుంది.

ఆంధ్రా జయభేరి...



చెన్నైలో జరిగిన మరో మ్యాచ్‌లో తెలుగు జట్టు ఆంధ్రా 9వికెట్ల తేడాతో గుజరాత్‌ను చిత్తు చేసింది. ముందుగా బ్యా టింగ్ చేసిన గుజరాత్ 250 పరుగులు చేసింది. రుజుల్ భట్ (74), పియూష్ చావలా (56), కెప్టెన్ పార్థివ్ పటేల్ (39) జట్టును ఆదుకున్నారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రా 45.2 ఓవర్లలోనే కేవలం ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. ఓపెనర్ శ్రీకర్ భరత్ 4ఫోర్లు, మరో నాలు గు సిక్సర్లతో అజేయంగా 106 పరుగు లు చేసి జట్టును ఆదుకున్నాడు. మరో ఓపెనర్ అశ్విన్ హెబ్బర్ రెండు సిక్స్‌లు, 11 ఫోర్లతో 99 పరుగులు చేసి ఒక పరుగు తేడాతో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. కెప్టెన్ హను మ విహారి 3సిక్స్‌లు, మరో మూడు ఫోర్లతో అజేయంగా 39 పరుగులను చేయడంతో ఆంధ్రా ఘన విజయం సా ధించింది. ఈ విజయంతో ఆంధ్రా గ్రూ ప్–సి నుంచి నాకౌట్‌కు అర్హత సాధించింది. మరో మ్యాచ్‌లో ముంబయి 4వికెట్ల తేడాతో గోవాను ఓడించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన గోవా నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 266 పరుగులు సాధించింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ముంబయి 46.3 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. సూర్యకుమార్ యాదవ్ (71), పృథ్వీ షా (53), కెప్టెన్ ఆదిత్య తారే 59(నాటౌట్) రాణించడంతో ముంబయి జయభేరి మోగించింది. ఈ గెలుపుతో ముంబయి కూడా నాకౌట్‌కు చేరుకుంది.

Printed and published by K Sreenivas Reddy, Printed at M/s. JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, D-75 & C-52, Industrial Estate (APIE), Balanagar-500037, R.R.Dist., TELANGANA and Published from H.No.12-1-493/VA, Giriprasad Bhavan,Opp:Rajiv Swagruha Offices Complex, Bandlaguda Main Road, Nagole, R.R. Dist. and owned by M/s. Moveon Media Private Limited, **Editor: K. Sreenivas Reddy,** RNI Regn. No.TELTEL/2012/42234, Phone No/Fax:040-27655666, e-mail : editor@manatelangana.org.